# సులభశైలిలో దివ్యఖుర్ఆన్

# పద్దెనిమిదవ కాండము

[ తెలుగు ]

## ترجمة معاني القرآن الكريم - الجزء 18

[اللغة التلغو ]

రబువ జాలియాత్

الجاليات بالربوة

అనువాదం : - ఇఖ్బాల్ అహ్మద్

ترجمة: ـ إقبال أحمد

పునర్విమర్శ : మౌలానా అబ్దుస్సలామ్ ఉమ్రీ

مراجعة: مولانا عبد السلام أمري


రబువ జాలియాత్ - రియాద్

المكتب التعاوني للدعوة وتوعية الجاليات بالربوة بمدينة الرياض

2009 –1430



islamhouse.com

18

بسم الله الرحمن الرحیم

قَالَ رَسُوْلُ اللّٰهِ ﷺ: خَيْرُكُمْ مَنْ تَعَلَّمَ الْقُرْآنَ وَعَلَّمَهُ (بخاری)

ఖాల రసూలుల్లాహ్ : ఖైరుకుమ్ మన తఅల్లమల్ ఖుర్ఆన వ అల్లమాహూ

దైవప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వ సల్లం సెలవిచ్చారు:

"ఖుర్ఆన్‌ను అభ్యసించి ఇతరులకు నేర్పినవాడే మీలో అందరికన్నా ఉత్తముడు." (బుఖారీ)

Reg. No. 2164

# సులభశైలిలో ఖుర్ఆన్ వ్యాఖ్యానం

# పద్దెనిమిదవ భాగం - ఖద్అఫ్లహ

ఇందులో ఖుర్ఆన్‌తోపాటు దాని అనువాదం, వ్యాఖ్యానం కూడా ఉన్నాయి. దీని శైలి సరళతరం. ఈ వ్యాఖ్యానం వివిధ ప్రఖ్యాత వ్యాఖ్యానాలను ముందుంచుకుని వ్రాయబడింది. ఇందులో ప్రత్యేకించి తఫ్సీర్ ఇబ్నె కసీర్, తఫ్సీర్ సనాయి, మౌలానా సనావుల్లా అమృత్‌సరీ తర్జుమానుల్ ఖుర్ఆన్ మౌలానా అబుల్ కలామ్ ఆజాద్, తైసీరుల్ ఖుర్ఆన్ హాఫిజ్ అతీఖుర్రహ్మాన్ కీలానీ, తఫ్సీర్ అహ్సనుల్ బయాన్ హాఫిజ్ సలాహుద్దీన్ యూసుఫ్ మరియు మౌలానా సఫీఉర్రహ్మాన్ ముబారక్‌పూరీ, తఫ్సీరుల్ ఖుర్ఆన్ కరీమ్ మౌలానా జూనాగడీ మక్కా ముకర్రమహ్ సౌదీ అరబియా చేర్చబడి ఉన్నాయి.


సంకలనం : మౌలానా అబ్దుస్సలామ్ ఉమ్రి

అనువాదం: మౌలానా ముహమ్మద్ జాకిర్ ఉమ్రి
Ph : 9866752878



ప్రకాశకులు:

## ఇదార ఫిక్రె ఆఖిరత్

అధ్యక్షులు : ముహమ్మద్ హారూన్ అన్సారీగారు



Contact Address:
MOULANA ABDUL SALAM UMRI
*General Secretary*
Masjid-e-Farooqiyah, Hakeempet, Toli Chowki, Hyderabad - 500 008, A.P.
Phone : 94407 24403

# ★ సూరహ్ అల్ మోమినూన్ పరిచయం ★

అల్లాహ్ (త) ఈ సూరాలో విశ్వాసుల సాఫల్య శుభ వార్తను గురించి పేర్కొన్నాడు. అల్లాహ్ (త) విశ్వాసులకు సాఫల్య మార్గాన్ని ప్రసాదించాడు. ఒకవేళ విశ్వాసులు ఈ మార్గాన్ని అనుసరిస్తే ఇన్షా అల్లాహ్ తప్పకుండా సాఫల్యం పొందగలరు. అదేమిటంటే ప్రవక్త (స) సాక్ష్యం ఇచ్చినట్లు వీరు కూడా సాక్ష్యం ఇవ్వాలి. అంటే తౌహీద్ (ఏకదైవారాధన) సందేశ ప్రచారం చేయాలి. ఈనాడు ప్రపంచంలో ప్రతిచోట ముస్లిములు పరాభవం పాలౌతున్నారు. దీనికంతటికీ ప్రధాన కారణం ఏమిటంటే ముస్లిములు సత్కార్యాలకు దూరంగా ఉన్నారు. తమ ఆచరణల ద్వారా, తమ జీవితం ద్వారా సత్యానికి సాక్ష్యం ఇవ్వటం లేదు.

ఖుర్ఆన్‌లో సాఫల్యం పొందే విశ్వాసుల ప్రత్యేకతలు, గుణాలు పేర్కొనబడ్డాయి. ముస్లిములు ఈ సుగుణాలను అవలంభించాలి. తమ ప్రవర్తనను మార్చుకోవాలి. తమ్ముతాము సరిదిద్దుకోవాలి. ఉదాహరణకు సాఫల్యం పొందే ముస్లిములు నమాజును స్థాపిస్తారు, అనవసరమైన బాతాకానీలతో కాలాన్ని వ్యర్థం చేయరు, పరోక్ష నిందలకు, అపనిందలకు, చాడీలకు, నృత్యసంగీతాలకు దూరంగా ఉంటారు. తమ ధనం నుండి జకాత్‌ను చెల్లిస్తారు. వ్యభిచారానికి దూరంగా ఉంటారు, సాఫల్య భాగ్యం గల ముస్లిములు సత్యసంధత కలిగి ఉంటారు. చేసిన వాగ్దానాలను నెరవేరుస్తారు. తమ నమాజులను పరిరక్షించుకుంటారు. ముస్లిములు ఇటువంటి సద్గుణాల్ని అవలంభించాలి.

సంక్షిప్తంగా ఈ సూరాలో ఉన్న హితబోధ ఏమిటంటే ముస్లిములు తమ విశ్వాసం ద్వారా సత్కార్యాల ద్వారా, ఆచరణల ద్వారా సాక్ష్యం ఇవ్వాలి. విశ్వాసులు మరింత సద్గుణసంపన్నులుగా మారితే అల్లాహ్ (త) వాగ్దానం ప్రకారం ఉభయలోకాల్లోనూ వారికి గౌరవం, ధనం, అధికారం, శాంతిభద్రతలు సమస్తమూ, తీర్పు దినం నాడు గొప్ప సాఫల్యం కూడా లభిస్తుంది.

---

**1-22 వాక్యాల అనువాదం :**

అనంత కృపాళుడు అపారకరుణామయుడు అయిన అల్లాహ్ పేరుతో

1. నిస్సందేహంగా విశ్వాసులు సాఫల్యం పొందుతారు. 2. వీరు తమ నమాజులను వినమ్రతతో పాటిస్తారు. 3. అనవసర విషయాల జోలికి పోరు. 4. జకాత్‌ను చెల్లిస్తారు. 5. తమ మర్మాంగాలను పరిరక్షించుకుంటారు. 6. తమ భార్యల, తమ అధీనంలో ఉన్న స్త్రీల విషయంలో తప్ప. వీరి విషయంలో వారు నిందార్హులు కారు. 7. ఎవరయితే దీనికి మించి కోరు కుంటే వారే అత్యాచారం చేసేవారు. 8. వీరు తమ అమానతులకు, తమ వాగ్దానాలకు కట్టుబడి ఉంటారు. 9. వీరు తమ నమాజులను శ్రద్ధగా కాపాడుకుంటారు. 10. వీరే వారసత్వం పొందేవారు. 11. వీరు స్వర్గాన్ని వారసత్వంగా పొందేవారు. ఇందులో వారు శాశ్వతంగా ఉంటారు. 12. మేము మానవుణ్ణి సారవంతమైన మట్టితో



مَّكِيْنٍ ﴿١٣﴾ ثُمَّ خَلَقْنَا النُّطْفَةَ عَلَقَةً فَخَلَقْنَا
الْعَلَقَةَ مُضْغَةً فَخَلَقْنَا الْمُضْغَةَ عِظٰمًا فَكَسَوْنَا الْعِظٰمَ
لَحْمًا ۗ ثُمَّ اَنْشَاْنٰهُ خَلْقًا اٰخَرَ ۗ فَتَبٰرَكَ اللّٰهُ اَحْسَنُ
الْخٰلِقِيْنَ ﴿١٤﴾ ثُمَّ اِنَّكُمْ بَعْدَ ذٰلِكَ لَمَيِّتُوْنَ ﴿١٥﴾ ثُمَّ اِنَّكُمْ
يَوْمَ الْقِيٰمَةِ تُبْعَثُوْنَ ﴿١٦﴾ وَلَقَدْ خَلَقْنَا فَوْقَكُمْ سَبْعَ طَرَآئِقَ ۖ
وَمَا كُنَّا عَنِ الْخَلْقِ غٰفِلِيْنَ ﴿١٧﴾ وَاَنْزَلْنَا مِنَ السَّمَآءِ مَآءً
بِقَدَرٍ فَاَسْكَنّٰهُ فِى الْاَرْضِ ۖ وَاِنَّا عَلٰى ذَهَابٍ ۢ بِهٖ
لَقٰدِرُوْنَ ﴿١٨﴾ فَاَنْشَاْنَا لَكُمْ بِهٖ جَنّٰتٍ مِّنْ نَّخِيْلٍ وَّ
اَعْنَابٍ ۘ لَكُمْ فِيْهَا فَوَاكِهُ كَثِيْرَةٌ وَّمِنْهَا تَاْكُلُوْنَ ﴿١٩﴾ وَ
شَجَرَةً تَخْرُجُ مِنْ طُوْرِ سَيْنَآءَ تَنْۢبُتُ بِالدُّهْنِ وَصِبْغٍ
لِّلْاٰكِلِيْنَ ﴿٢٠﴾ وَاِنَّ لَكُمْ فِى الْاَنْعَامِ لَعِبْرَةً ۗ نُسْقِيْكُمْ مِّمَّا
فِىْ بُطُوْنِهَا وَلَكُمْ فِيْهَا مَنَافِعُ كَثِيْرَةٌ وَّمِنْهَا
تَاْكُلُوْنَ ﴿٢١﴾ وَعَلَيْهَا وَعَلَى الْفُلْكِ تُحْمَلُوْنَ ﴿٢٢﴾ وَلَقَدْ
اَرْسَلْنَا نُوْحًا اِلٰى قَوْمِهٖ فَقَالَ يٰقَوْمِ اعْبُدُوا اللّٰهَ مَا

సృష్టించాము. 13. ఆ తరువాత అతన్ని ఒక సురక్షితమైన ప్రదేశంలో పడే బిందువుగా చేశాము. 14. ఆ తరువాత ఈ బిందువును ముద్దగా చేశాము. ఆపై ముద్దను కండగా మార్చాము. ఆపై కండను ఎముక కలుగా చేశాము. ఆపై ఎముకలకు మాంసాన్ని తొడి గించాము. ఆపై దానిని అపూర్వమైన సృష్టిగా చేసి వేశాము. అల్లాహ్‌యే గొప్ప శుభాలు గలవాడు. సృష్టికర్తలలోకెల్లా ఉత్తమ సృష్టికర్త. 15. నిస్సందేహంగా మీరు దీని తరువాత మరణాన్ని చవిచూస్తారు. 16. మళ్ళీ నిస్సందేహంగా మీరు తీర్పుదినం నాడు తిరిగి లేపబడతారు. 17. మేము మీపైన ఏడు మార్గాలను నిర్మించాము. సృష్టితాల పట్ల మేము ఏమరపాటుకు గురయి లేము. 18. ఆకాశం నుండి మేము లెక్క ప్రకారం ఒక ప్రత్యేక పరిమాణంలో జలాన్ని దింపాము. దాన్ని భూమి లోపల నిలువ చేసి ఉంచాము. మేము దానిని ఎలా కోరితే అలా మాయం చేయగల సమర్థులం. 19. ఆ నీటి ద్వారా మేము మీ కొరకు ఖర్జూరపు తోటలనూ, ద్రాక్ష తోటలనూ సృష్టించాము. ఈ తోటలలో మీ కొరకు చాలా గొప్ప రుచికరమైన ఫలాలు ఉన్నాయి. వాటి ద్వారా మీరు ఉపాధిని పొందు తున్నారు. 20. అంతేకాక మేము సైనాయ్ పర్వత ప్రాంతంలో పుట్టే చెట్టును కూడా సృష్టించాము. దానివల్ల నూనె లభిస్తుంది. అంతేకాక కూరగా కూడా తినేవారికి ఉపయోగపడుతుంది. 21. స్పష్టంగా పశువులలో కూడా మీ కొరకు ఒక గుణపాఠం ఉంది. వాటి గర్భాల నుంచి మేము మీకు ఒక వస్తువును త్రాగిస్తున్నాము. మీ కొరకు దానిలో మరెన్నో లాభాలు ఉన్నాయి. అంతేకాక వాటిని మీరు తింటారు కూడా. 22. మీరు వాటిపై, పడవలపై కూడా ప్రయాణిస్తారు.

---

వాక్యాల సంబంధం:

ఈ వాక్యాల్లో విశ్వాసుల సద్గుణాలను పేర్కొనడం జరిగింది. వీరు అల్లాహ్ భీతి కలిగి ఉంటారని, నమాజుకు కట్టుబడి ఉంటారని, జకాత్ చెల్లిస్తారని, వ్యభిచారానికి పాల్పడరని, సత్యసంధత కలిగి ఉంటారని, వాగ్దానాన్ని నెరవేరుస్తారని, తమ నమాజులను పరిరక్షిస్తారని ఇలాంటి గొప్పగుణాలు గలవారే స్వర్గానికి వారసులు అవుతారని విశదపర్చబడింది. అంటే నమాజుకు కట్టుబడిలేనివాడు ముస్లిం కాడు, జకాత్ చెల్లించనివాడు ముస్లిం కాడు. సత్యసంధత లేనివాడు ముస్లింకాడు. అదే విధంగా వాగ్దానాలు నెరవేర్చనివాడు ముస్లింకాడు - అంటే అతని మనసులో సరైన విశ్వాసం లేదు.

**1-22 వాక్యాల వ్యాఖ్యానం:**

1-11- విశ్వాసుల సద్గుణాలు పేర్కొనబడ్డాయి. వీటిని అవలంభించిన ప్రతివారూ తప్పకుండా సాఫల్యం పొందుతారు. సాఫల్యం అంటే నరకం నుండి విముక్తి, స్వర్గం ప్రవేశం. సూరె ఆలి ఇమ్రాన్‌లోని 185వ వాక్యంలో ఇలా పేర్కొనపబడింది. "నరక విముక్తి పొంది, స్వర్గ ప్రవేశం లభించిన వాడు సాఫల్యం పొందాడు." (తైసీరుర్రహ్మాన్)

ఫలాహ్ అంటే చీల్చటం, కోయటం. అందువల్లే రైతును కూడా ఫల్లాహ్ అంటారు. ఎందుకంటే రైతు భూమిని చీల్చి అందులో విత్తనాలు నాటుతాడు. ముఫ్లిహ్ అంటే సాఫల్యం పొందేవాడు. ఎందుకంటే కష్టాలను, ఆటంకాలను చీల్చుతూ భరిస్తూ తన గమ్యాన్ని చేరుకుంటాడు. సాఫల్య మార్గాలు అతని కొరకు తెరచుకుంటాయి. ఇస్లాం దృష్టిలో ఇహలోకంలో ఉంటూ అల్లాహ్ సంతృప్తి, ప్రసన్నత పొందినవాడే సాఫల్యం పొందుతాడు. అతనికి పరలోకంలో దైవకారుణ్యం, క్షమాపణ లభిస్తాయి. అంటే అతని ఇహపరాలు రెండూ సఫలీకృతమవుతాయి. అసలు సాఫల్యం పరలోక సాఫల్యం. (అహసనుల్ బయాన్)

మొదటి సద్గుణం ఏమిటంటే విశ్వాసులు తమ నమాజులలో వినమ్రత, విధేయతలను పాటిస్తారు. అంటే నిదానంగా నమాజ్ చదువుతారు. అటుఇటు చూడరు. దైవభీతి వారి హృదయాల్లో చోటు చేసుకుంటుంది. ఒక్కోసారి దైవభీతివల్ల వారి కన్నీళ్ళు ధారాళంగా పారుతూ ఉంటాయి. సూరె తాహాలో అల్లాహ్ ఆదేశం ఇలా ఉంది: "ఓ ప్రవక్తా! నన్ను గుర్తుంచటానికి నమాజు స్థాపించండి." (తాహా-14). అందువల్లే అశ్రద్ధగా, వినమ్రతలేకుండా పాటించిన నమాజు పరిపూర్ణం కాదు. (తైసీరుర్రహ్మాన్) అంటే నమాజును నిర్మలమైన మనస్సుతో, భక్తిశ్రద్ధలతో పాటించాలి. అటుఇటు చూడటంగాని, దుస్తులు సరిచేసుకోవటంగాని చేయరాదు. (అహ్సనుల్ బయాన్)

మూడవ సద్గుణం ఏమిటంటే వీరు తమ ధనసంపదల్లో నుంచి జకాత్‌ను చెల్లిస్తారు. దీని భావాన్ని కొందరు 'సాటి కల్పించటానికి, పాపాలకు దూరంగా ఉంటారని, మరికొందరు జకాత్ చెల్లించి తమ్ముతాము పరిశుద్ధపరచుకుంటారని వ్యాఖ్యానించారు. (తైసీరుర్రహ్మాన్)

నాల్గవ సుద్గుణం ఏమిటంటే వీరు తమ మర్మాంగాలను పరిరక్షించుకుంటారు. అంటే నగ్నత్వానికీ, అశ్లీలానికీ, వ్యభిచారానికి, స్వలింగ సంపర్కానికి, సిగ్గుమాలిన పనులకు దూరంగా ఉంటారు. (తఫ్సీర్ ఇబ్నెకసీర్),(తైసీరుర్రహ్మాన్)

కేవలం తమ భార్యల విషయంలో, బానిస స్త్రీల విషయంలో అభ్యంతరం లేదని అంటే ధర్మసమ్మతంగా పేర్కొనబడింది. ఇంకా ఈ హద్దులు దాటి ప్రవర్తించే వారు అల్లాహ్ దృష్టిలో దుర్మార్గులని సెలవియ్యబడింది. (తైసీరుర్రహ్మాన్)

ఒక్క నిమిషం ఆలోచించి చూడండి. సాఫల్యానికి విశ్వాసంతో పాటు తన మర్మాంగాన్ని పరిరక్షించుకోవటం కూడా తప్పనిసరిగా పేర్కొనబడింది. అంటే తన మర్మాంగాన్ని పరిరక్షించుకోనివాడు సాఫల్యం పొందలేడు. (తైసీరుర్రహ్మాన్). అల్లాహ్ పట్లగాని, తోటి సోదరుల పట్లగాని చేసిన వాగ్దానాలను నెరవేర్చుతారు. అంటే వాగ్దానభంగం చేయరు. (తైసీరుర్రహ్మాన్)

ఆరవ సద్గుణం ఏమిటంటే వీరు తమ నమాజులను పరిరక్షించుకుంటారు. అంటే ఐదు పూటల నమాజును తప్పనిసరిగా పాటిస్తారు. పరిశుద్ధతా నియమాలను పాటిస్తారు. రుకూలు సజ్దాలు వినమ్రతతో చేస్తారు. అన్నిటికంటే ముఖ్యమైన విషయం ఏమిటంటే నమాజును ప్రవక్త (స) సాంప్రదాయం ప్రకారమే ఆచరిస్తారు. సాఫల్యంలో నమాజుకి ప్రధమమైన స్థానం ఉంది. విచారకరమైన విషయం ఏమిటంటే ఈనాడు ముస్లిం దీన్ని

ఇతర సత్కార్యాల్లా భావిస్తున్నాడు. విశ్వాసికి అవిశ్వాసికి మధ్య భేదం ఒక్క నమాజులోనే ఉంది.
(అహ్సనుల్ బయాన్)

ఈ సద్గుణాలన్నీ కలిగి ఉన్నవాడే పరిపూర్ణ ముస్లిం అనబడతాడు. గొప్ప సాఫల్యం పొందుతాడు. స్వర్గానికి వారసుడౌతాడు. అల్లాహ్ (త) మనందరికీ ఈ భాగ్యం ప్రసాదించుగాక. (ఆమీన్) (తైసీరుర్రహ్మాన్)

అల్లాహ్‌ను అడిగితే ఫిర్‌దౌస్ అడగండి అని, ఇక్కడి నుండే స్వర్గపు నదులన్నీ పారుతాయని, దీనిపై అల్లాహ్ సింహాసనం ఉందని ప్రవక్త (స) ప్రవచించారు. మీలో ప్రతి ఒక్కరికీ రెండు స్థానాలు ఉన్నాయి. పాపాత్ములయితే నరకంలోని స్థానం, పుణ్యాత్ములయితే స్వర్గంలోని స్థానం.
(ఇబ్నె అబీహాతిమ్), (తఫ్సీరె ఇబ్నె కసీర్)

అల్లాహ్ (త) ఆదమ్ (అ)ని సారవంతమైన మట్టితో సృష్టించాడు. అందుకే మానవుల రంగులు వేరువేరుగా ఉంటాయి. అందుకే మానవుల్లో తెలుపు, నలుపు, ఎరుపు, మంచి, చెడ్డ, పుణ్యాత్ములు పాపాత్ములు వివిధ గుణాలు గలవారున్నారు. వివరాలకు (హామీమ్ సజ్దా-32)ను చూడండి. అంటే మానవుణ్ణి మేము వీర్య బిందువుతో సృష్టించాము. ఆ తరువాత దాన్ని కండగా మార్చాము, దాన్ని అస్థిపంజరంగా మార్చాము. దానికి మాంసాన్ని తొడిగించాము. మానవుని శరీరమంతా నశిస్తుంది. కాని వెన్నెముక క్రిందిభాగం మాత్రం మిగిలి ఉంటుంది. దాని ద్వారానే మళ్ళీ లేపడం జరుగుతుంది.

15-16 - మానవుడు కొన్ని సంవత్సరాలు జీవించి మరణిస్తాడు. పరీక్షించే నిమిత్తం మానవున్ని సృష్టించిన ఆ అల్లాహ్ తిరిగి లేపి విచారణ జరిపి తగిన విధంగా సత్కరిస్తాడు. (తైసీరుర్రహ్మాన్)

ఉనికి లేని మానవుణ్ణి అల్లాహ్ (త) ఉనికిలోనికి తెచ్చాడు. (సూరతుల్ మూమిన్-57). భూమ్యాకాశాలను సృష్టించడం మానవున్ని సృష్టించడం కంటే కష్టతరమైనది. దీన్ని బట్టి అల్లాహ్ (త) శక్తి సామర్థ్యాలు తెలుస్తున్నాయి. అంటే మేము మీ అందరినీ సృష్టించి మరచి కూర్చొని లేము. వీటన్నిటినీ ఒక వ్యవస్థ ప్రకారం నడుపుతున్నాము. లేకపోతే వినాశనం తలెత్తుతుంది. (తైసీరుర్రహ్మాన్)

నీరు అల్లాహ్ అనుగ్రహాల్లోని ఒక గొప్ప అనుగ్రహం. అవసరమున్నంత నీటిని మేము వర్షం ద్వారా దింపుతాము. ఇంకా దాన్ని భూమిలో నిల్వ చేస్తాము. నదుల ద్వారా, జలపాతాల ద్వారా, దాన్ని ప్రజల వరకు చేరవేస్తాము. (అజ్జుమర్-21). అల్లాహ్ ఎప్పుడు తలచుకుంటే అప్పుడు ఆ నీటిని మాయం చెయ్యగలడు. అందువల్ల మానవులు ఎల్లప్పుడు అల్లాహ్‌కు కృతజ్ఞులై ఉండాలి. దైవభీతితో జీవించాలి. ఏ సమయాన్నయినా ఈ అనుగ్రహాలు వెనక్కి తీసుకోబడతాయి. (తైసీరుర్రహ్మాన్)

19.- మేము ఈ నీటి ద్వారానే ఖర్జూరం, ద్రాక్షవంటి తోటలను సృష్టించాము. వీటిలో వివిధ రుచులు గల ఫలాలు ఉన్నాయి. వీటిలో కొన్నింటిని మీరు ఆహారంగా ఉపయోగిస్తున్నారు. ఖర్జూరాన్ని, ద్రాక్షను ప్రత్యేకంగా ఎందుకు ప్రస్తావించటం జరిగిందంటే ఈ రెండు రకాల ఫలాలను ఇక్కడి ప్రజలు అమితంగా ప్రేమించేవారు. అదే విధంగా ఇతర దేశాల్లో రకరకాల ఫలాలు కూడా ఉన్నాయి. వాటిని అనుభవిస్తూ అక్కడి ప్రజలు అల్లాహ్‌కు కృతజ్ఞులై ఉండాలి. అదే విధంగా మేము ఒక వృక్షాన్ని సృష్టించాము. అది సైనా ప్రాంతంలో పుష్కలంగా పండుతుంది. అంటే జైతూన్ వృక్షం. దాని నుండి నూనె లభిస్తుంది. దాన్ని ప్రజలు కూరగా కూడా ఉపయోగిస్తారు.
(తైసీరుర్రహ్మాన్)

21-22- జంతువులు కూడా అల్లాహ్ అనుగ్రహాలని, వీటిలో మానవులకు అనేక లాభాలు, ఉపయోగాలు ఉన్నాయి. మానవుని సృష్టిలో, ఇతర సృష్టితాల్లో మానవుడు నేర్చుకోవలసిన విషయాలు ఎన్నో ఉన్నాయి. ఇవన్నీ ఏకదైవారాధననే రుజువు చేస్తున్నాయి. ఈ వాక్యంలో జంతువుల గురించి, పడవల గురించి, పాల గురించి, జంతువుల చర్మాల గురించి, వాటివల్ల కలిగే లాభాల గురించి ప్రస్తావించబడింది. ఈ అనుగ్రహాలన్ని అల్లాహ్‌కు కృతజ్ఞులై ఉండాలని, ఆయన్నే ఆరాధించాలని, ఆయనకు ఎవరినీ సాటి కల్పించరాదని గుణపాఠం నేర్పుతున్నాయి. (తైసీరుర్రహ్మాన్)

**23-52 అనువాదం:**

23. మేము నూహ్‌ను అతని జాతి ప్రజల వద్దకు పంపాము. అతను ఇలా అన్నాడు; ఓ నా జాతి ప్రజలారా! అల్లాహ్‌కే దాస్యం చేయండి. ఆయన తప్ప మీకు ఆరాధ్యులెవ్వరూ లేరు. మరి మీరెందుకు భయపడరు? 24. తిరస్కరించిన అతని జాతి నాయకులు ఇలా అన్నారు; "ఈ వ్యక్తి మీవంటి ఒక మానవుడే తప్ప మరేమీ కాడు. మీపై ఆధిక్యం సంపాదించేందుకు ప్రయత్నిస్తున్నాడు. అల్లాహ్ గనక కోరితే దైవదూతలనే పంపి ఉండేవాడు. ఈ విషయాన్ని మేము మా పెద్దల నుండి కూడా వినలేదు. 25. అసలు విషయం ఏమిటంటే ఈ మనిషికి కొంచెం పిచ్చిపట్టింది. ఇంకా కొంత కాలం వేచి చూడండి. 26. నూహ్ (అ) ఇలా ప్రార్థించాడు, "ప్రభూ! ఈ ప్రజలు నన్ను నిరాకరించారు. ఇక నిన్నే నేను శరణు కోరుతున్నాను." 27. మేము అతనికి ఇలా వహీ పంపాము; "మా పర్యవేక్షణలో, మా వహీ ప్రకారం ఒక నావను తయారు చేయి. మా ఆజ్ఞ వచ్చిన తరువాత, పొయ్యి పొంగినప్పుడు, ప్రతి జాతి నుండి ఒక్కొక్క జంటను, నీ కుటుంబం వారిని తీసుకొని అందులో ఎక్కు, వ్యతిరేకంగా తీర్పు ఇవ్వబడినవారు తప్ప. దుర్మార్గుల విషయంలో నాతో ఏమీ మాట్లాడవద్దు. నిస్సందేహంగా వారు మునిగిపోయేవారే. 28. ఆ తరువాత నీవు నీ సహచరులతోపాటు నావ పైకి ఎక్కినప్పుడు, "దుర్మార్గుల నుండి మాకు విమోచనం కలిగించిన దేవునికి కృతజ్ఞతలు" అని అను. 29. ఇంకా, "స్వామి! నన్ను శుభప్రదమైన స్థలంలో దించు. నీవే దించే వారిలో ఉత్తముడవు" అని పలుకు. 30. ఈ వృత్తాంతంలో అనేక సూచనలు ఉన్నాయి. మేము ప్రజలను తప్పకుండా పరీక్షకు గురిచేస్తాము. 31. మేము వారి తరువాత మరొక తరాన్ని లేపాము. 32. వారిలో నుండే వారి వద్దకు; "అల్లాహ్‌కే దాస్యం చేయండి. ఆయన తప్ప మీకు మరొక ఆరాధ్యుడెవ్వడూ లేడు. మరెందుకు భయభీతులు అవలంబించరు? అని బోధించే ఒక ప్రవక్తను పంపాము. 33. తిరస్కరించిన, పరలోక సమావేశాన్ని ధిక్కరించిన, ఇహలోక జీవితంలో మేము భాగ్యం ప్రసాదించిన అతని జాతి నాయకులు

لَكُمْ مِّنْ اِلٰهٍ غَيْرُهٗ ؕ اَفَلَا تَتَّقُوْنَ ﴿۲۳﴾ فَقَالَ الْمَلَؤُا الَّذِيْنَ
كَفَرُوْا مِنْ قَوْمِهٖ مَا هٰذَاۤ اِلَّا بَشَرٌ مِّثْلُكُمْ ۙ يُرِيْدُ
اَنْ يَّتَفَضَّلَ عَلَيْكُمْ ؕ وَلَوْ شَآءَ اللّٰهُ لَاَنْزَلَ مَلٰٓئِكَةً ۖۚ مَّا
سَمِعْنَا بِهٰذَا فِيْۤ اٰبَآئِنَا الْاَوَّلِيْنَ ﴿۲۴﴾ اِنْ هُوَ اِلَّا رَجُلٌ
بِهٖ جِنَّةٌ فَتَرَبَّصُوْا بِهٖ حَتّٰى حِيْنٍ ﴿۲۵﴾ قَالَ رَبِّ انْصُرْنِيْ
بِمَا كَذَّبُوْنِ ﴿۲۶﴾ فَاَوْحَيْنَاۤ اِلَيْهِ اَنِ اصْنَعِ الْفُلْكَ
بِاَعْيُنِنَا وَوَحْيِنَا فَاِذَا جَآءَ اَمْرُنَا وَفَارَ التَّنُّوْرُ ۙ فَاسْلُكْ
فِيْهَا مِنْ كُلٍّ زَوْجَيْنِ اثْنَيْنِ وَاَهْلَكَ اِلَّا مَنْ سَبَقَ
عَلَيْهِ الْقَوْلُ مِنْهُمْ ۚ وَلَا تُخَاطِبْنِيْ فِي الَّذِيْنَ ظَلَمُوْا ۚ
اِنَّهُمْ مُّغْرَقُوْنَ ﴿۲۷﴾ فَاِذَا اسْتَوَيْتَ اَنْتَ وَمَنْ مَّعَكَ
عَلَى الْفُلْكِ فَقُلِ الْحَمْدُ لِلّٰهِ الَّذِيْ نَجّٰىنَا مِنَ الْقَوْمِ
الظّٰلِمِيْنَ ﴿۲۸﴾ وَقُلْ رَّبِّ اَنْزِلْنِيْ مُنْزَلًا مُّبٰرَكًا وَّاَنْتَ
خَيْرُ الْمُنْزِلِيْنَ ﴿۲۹﴾ اِنَّ فِيْ ذٰلِكَ لَاٰيٰتٍ وَّاِنْ كُنَّا
لَمُبْتَلِيْنَ ﴿۳۰﴾ ثُمَّ اَنْشَاْنَا مِنْۢ بَعْدِهِمْ قَرْنًا اٰخَرِيْنَ ﴿۳۱﴾
فَاَرْسَلْنَا فِيْهِمْ رَسُوْلًا مِّنْهُمْ اَنِ اعْبُدُوا اللّٰهَ مَا لَكُمْ
مِّنْ اِلٰهٍ غَيْرُهٗ ؕ اَفَلَا تَتَّقُوْنَ ﴿۳۲﴾ وَقَالَ الْمَلَاُ مِنْ
قَوْمِهِ الَّذِيْنَ كَفَرُوْا وَكَذَّبُوْا بِلِقَآءِ الْاٰخِرَةِ وَاَتْرَفْنٰهُمْ
فِي الْحَيٰوةِ الدُّنْيَا ۙ مَا هٰذَاۤ اِلَّا بَشَرٌ مِّثْلُكُمْ ۙ يَاْكُلُ
مِمَّا تَاْكُلُوْنَ مِنْهُ وَيَشْرَبُ مِمَّا تَشْرَبُوْنَ ﴿۳۳﴾ وَلَئِنْ

اَطَعۡتُمۡ بَشَرًا مِّثۡلَكُمۡ اِنَّكُمۡ اِذًا لَّخٰسِرُوۡنَ ﴿٣٤﴾ اَيَعِدُكُمۡ
اَنَّكُمۡ اِذَا مِتُّمۡ وَكُنۡتُمۡ تُرَابًا وَّعِظَامًا اَنَّكُمۡ مُّخۡرَجُوۡنَ ﴿٣٥﴾
هَيۡهَاتَ هَيۡهَاتَ لِمَا تُوۡعَدُوۡنَ ﴿٣٦﴾ اِنۡ هِىَ اِلَّا حَيَاتُنَا
الدُّنۡيَا نَمُوۡتُ وَنَحۡيَا وَمَا نَحۡنُ بِمَبۡعُوۡثِيۡنَ ﴿٣٧﴾ اِنۡ هُوَ اِلَّا
رَجُلُ ۨافۡتَرٰى عَلَى اللّٰهِ كَذِبًا وَّمَا نَحۡنُ لَهٗ بِمُؤۡمِنِيۡنَ ﴿٣٨﴾
قَالَ رَبِّ انۡصُرۡنِىۡ بِمَا كَذَّبُوۡنِ ﴿٣٩﴾ قَالَ عَمَّا قَلِيۡلٍ
لَّيُصۡبِحُنَّ نٰدِمِيۡنَ ﴿٤٠﴾ فَاَخَذَتۡهُمُ الصَّيۡحَةُ بِالۡحَقِّ فَجَعَلۡنٰهُمۡ
غُثَآءً ۚ فَبُعۡدًا لِّلۡقَوۡمِ الظّٰلِمِيۡنَ ﴿٤١﴾ ثُمَّ اَنۡشَاۡنَا مِنۡ
بَعۡدِهِمۡ قُرُوۡنًا اٰخَرِيۡنَ ﴿٤٢﴾ مَا تَسۡبِقُ مِنۡ اُمَّةٍ اَجَلَهَا
وَمَا يَسۡتَاۡخِرُوۡنَ ﴿٤٣﴾ ثُمَّ اَرۡسَلۡنَا رُسُلَنَا تَتۡرَا ؕ كُلَّمَا
جَآءَ اُمَّةً رَّسُوۡلُهَا كَذَّبُوۡهُ فَاَتۡبَعۡنَا بَعۡضَهُمۡ بَعۡضًا
وَّجَعَلۡنٰهُمۡ اَحَادِيۡثَ ۚ فَبُعۡدًا لِّقَوۡمٍ لَّا يُؤۡمِنُوۡنَ ﴿٤٤﴾ ثُمَّ
اَرۡسَلۡنَا مُوۡسٰى وَاَخَاهُ هٰرُوۡنَ ۙ بِاٰيٰتِنَا وَسُلۡطٰنٍ
مُّبِيۡنٍ ﴿٤٥﴾ اِلٰى فِرۡعَوۡنَ وَمَلَا۟ئِهٖ فَاسۡتَكۡبَرُوۡا وَكَانُوۡا قَوۡمًا
عَالِيۡنَ ﴿٤٦﴾ فَقَالُوۡۤا اَنُؤۡمِنُ لِبَشَرَيۡنِ مِثۡلِنَا وَقَوۡمُهُمَا لَنَا
عٰبِدُوۡنَ ﴿٤٧﴾ فَكَذَّبُوۡهُمَا فَكَانُوۡا مِنَ الۡمُهۡلَكِيۡنَ ﴿٤٨﴾
وَلَقَدۡ اٰتَيۡنَا مُوۡسَى الۡكِتٰبَ لَعَلَّهُمۡ يَهۡتَدُوۡنَ ﴿٤٩﴾ وَ
جَعَلۡنَا ابۡنَ مَرۡيَمَ وَاُمَّهٗۤ اٰيَةً وَّاٰوَيۡنٰهُمَاۤ اِلٰى رَبۡوَةٍ
ذَاتِ قَرَارٍ وَّمَعِيۡنٍ ﴿٥٠﴾ يٰۤاَيُّهَا الرُّسُلُ كُلُوۡا مِنَ
الطَّيِّبٰتِ وَاعۡمَلُوۡا صَالِحًا ؕ اِنِّىۡ بِمَا تَعۡمَلُوۡنَ عَلِيۡمٌ ﴿٥١﴾
وَاِنَّ هٰذِهٖۤ اُمَّتُكُمۡ اُمَّةً وَّاحِدَةً وَّاَنَا رَبُّكُمۡ فَاتَّقُوۡنِ ﴿٥٢﴾

ఇలా అనసాగారు, "ఈ వ్యక్తి కేవలం మానవుడు తప్ప ఏమీ కాదు, మీరు తినేదాన్నే ఇతడూ తింటున్నాడు, మీరు త్రాగేదాన్నే ఇతడూ త్రాగుతున్నాడు. 34. మీరే గనుక మీలాంటి మానవునికి విధేయత చూపితే, తప్పకుండా మీరు నష్టానికే గురిఅవుతారు. 35. మీరు మరణించి మట్టిగా మారిపోయిన తరువాత, ఎముకలు కుళ్ళిపోయిన తరువాత, మీరు సమాధుల నుండి బయటికి తీయబడతారని వాదిస్తున్నాడా? 36. లేదు లేదు, మీకు చేయబడే ఈ వాగ్దానం అసంభవం. 37. ప్రాపంచిక జీవితం తప్ప మరో జీవితం లేనేలేదు. మనం ఇక్కడే జన్మిస్తాము. ఇక్కడే మరణిస్తాము. మనం ఎంతమాత్రం తిరిగి లేపబడము. 38. కేవలం ఈ వ్యక్తి అల్లాహ్‌పై అసత్యాలు పలుకుతున్నాడు. అతన్ని మేము ఎన్నటికీ నమ్మము. 39. అప్పుడు దైవప్రవక్త ఇలా ప్రార్థించాడు, "ప్రభూ! వారు నన్ను తిరస్కరించారు, ఇక నువ్వే నన్ను కాపాడు." 40. అప్పుడు ఇలా సెల వియ్యబడింది, "వారు తాము చేసిన దానికి పశ్చాత్తాప పడే సమయం దగ్గరలోనే ఉంది. 41. వాస్తవంగా ఒక పెద్ద కల్లోలం వారిని చుట్టుముట్టింది. మేము వెంటనే వారిని జంతువుల మలంలా ఊడ్చిపారవేశాము. దుర్మార్గులారా దూరంకండి. 42. మేము వారి తరువాత అనేక జాతులను ప్రభవింపజేశాము. 43. ఏ జాతి అయినా తన గడువుకు ముందు నశించనూ లేదు, తన గడువు తరువాత జీవించనూలేదు. 44. తరువాత మేము మా ప్రవక్తలను ఒకరి తరువాత ఒకరిని పంపాము. ప్రతి జాతి దాని ప్రవక్త వచ్చినప్పుడల్లా అతన్ని తిరస్కరిస్తూనే ఉంది. ఇలాంటి జాతులన్నింటినీ మేము నాశనం చేస్తూనే పోయాము. చివరకు వారిని కథలుగా చేసివేశాము. అవిశ్వాసులు నాశనమగుగాక! 45. ఆ తరువాత మేము మూసానూ, అతని సోదరుడు హారూన్‌నూ, మా ఆదేశాలతోనూ, స్పష్టమైన ప్రమాణాల తోనూ, 46. ఫిర్ఔను వద్దకూ అతని సభికులవద్దకూ పంపాము. కాని వారు పొగరుబోతులై అహంకారంగా ప్రవర్తించారు. 47. మేము మాలాంటి వారయిన ఈ ఇద్దరు వ్యక్తులను విశ్వసించాలా? అంతేకాక వారి జాతివారు మా సేవకులుగా ఉన్నారు. 48. వారు ఆ ఇద్దరినీ తిరస్కరించారు. వినాశనానికి గురయ్యారు. 49. వారు మార్గదర్శకత్వాన్ని పొందటానికి మేము మూసాకు గ్రంథాన్ని ప్రసాదించాము. 50. మేము మర్యమ్ కుమారుణ్ణీ, అతని తల్లినీ ఒక సూచనగా చేశాము. వారిని ఒక ప్రత్యేక భూభాగంపై ఉంచాము. అది ప్రశాంతమైన ప్రదేశం, అందులో సెలయేళ్ళు ప్రవహించేవి. 51. ఓ ప్రవక్తాలారా! పరిశుద్ధ వస్తువులను తినండి. సత్కార్యాలు చేయండి. మీరు చేసే ప్రతిదీ నాకు తెలుస్తుంది. 52. మీ ఈ సంఘం ఒకే ఒక్క సంఘం. నేనే మీ ప్రభువును. కనుక మీరు నాకు మాత్రమే భయపడండి.

### వాక్యాల సంబంధం:

వెనుకటి వాక్యాల్లో ఏకదైవారాధనను సాక్షాధారాల ద్వారా నిరూపించడం జరిగింది. ఇప్పుడు ఈ వాక్యాల్లో నూహ్ జాతి ఏకదైవారాధనను తిరస్కరించిన ఫలితంగా వారిపై దైవశిక్ష అవతరించిందని, తుఫానులో వారందరూ నాశనం అయ్యారని, అదే విధంగా హూద్ జాతిపై, ఫిర్ఔన్ జాతిపై దైవశిక్ష అవతరించిందని, ఎందుకంటే వారు ఏకదైవారాధనను తిరస్కరించారని, ఏకదైవారాధన వాస్తవమని, దీన్ని స్వీకరించటంలో ఇహపరాల సాఫల్యం ఇమిడి ఉందని, సాటి కల్పించటం అపరాధం అని, తప్పని దీనికి పాల్పడితే ఇహపరాలు నష్టానికి గురవుతాయని వివరించబడింది.

### 23-52 వాక్యాల వ్యాఖ్యానం:

23.- నూహ్ (అ) వృత్తాంతం పేర్కొనబడింది. దైవశిక్ష పట్ల, దైవాగ్రహం పట్ల తన జాతిని హెచ్చరించేందుకు నూహ్ (అ)ను అల్లాహ్ (త) అతని జాతి వద్దకు ప్రవక్తగా పంపాడు. (తఫ్సీర్ ఇబ్నెకసీర్)

26.- నూహ్ (అ) 950 సంవత్సరాల వరకు సందేశ ప్రచారం చేస్తూ ఉన్నారు. ఈ మార్గంలో అనేక కష్టనష్టాలను భరిస్తూ ఉన్నారు. కాని అతని జాతి దుర్మార్గం మరింత అధికమయింది. చివరకు నూహ్ (అ) "నన్ను రక్షించమని, వారిని నాశనం చేయమని" తన ప్రభువును ప్రార్థించారు. (తైసీరుర్రహ్మాన్)

27.- అప్పుడు అల్లాహ్ (త) తన నిర్దేశాలననుసరించి ఒక పడవను తయారు చేయమని ఆదేశించాడు. అన్నివైపుల నుండి నీళ్ళుపైకి రావటం మొదలయినప్పుడు జంతువుల నుండి, వృక్షాల నుండి జంటలుగా తీసుకొని పడవలో వెయ్యమని, ఇంకా మీ కుటుంబాన్ని కూడా ఎక్కించుకోమని ఆదేశించడం జరిగింది. అంటే అతని భార్య, కుమారుడు తప్ప. ఎందుకంటే దైవఅవిధేయతకు పాల్పడినందుకు తగిన శిక్ష అనుభవించాలి.

28.- మీరూ మరియు ఇతర విశ్వాసులు పడవపై ఎక్కిన పిదప అల్లాహ్‌కు కృతజ్ఞతలు తెలపండి. ఎందుకంటే ఆయన మిమ్మల్ని దుర్మార్గుల నుండి కాపాడాడు. అంతేకాక, "నన్ను ఒక మంచి ప్రదేశంలో దించమని శ్రద్ధాభక్తులతో దుఆ చేయండి. (తైసీరుర్రహ్మాన్) వాహనం ఎక్కిన తర్వాత దుఆ పఠించాలి. దిగినప్పుడు కూడా పఠించాలి. ఎందుకంటే నూహ్ (అ) వాహనం ఎక్కినప్పుడూ, దిగినప్పుడూ దుఆ పఠించారు. (తఫ్సీర్ ఇబ్నెకసీర్)

30.- విశ్వాసుల సాఫల్యంలో, అవిశ్వాసుల వినాశనంలో ఆలోచించే వారి కొరకు ఎన్నో సూచనలు ఉన్నాయి. మేము మానవులను మంచి చెడుల ద్వారా పరీక్షిస్తూ ఉంటాము. దీనివల్ల విశ్వాసి ఎవరో, అవిశ్వాసి ఎవరో, విధేయులు ఎవరో, అవిధేయులెవరో తేలిపోతుంది.

31.- నూహ్ జాతి తర్వాత మరో జాతిని అల్లాహ్ సృష్టించాడు. ఆద్‌జాతి అని కొందరు భావిస్తున్నారు. లేదా సమూద్ జాతి. (తఫ్సీర్ ఇబ్నెకసీర్)

41.- చివరకు వారి అంతంలేని దుర్మార్గం వారిని వినాశనానికి గురిచేసింది. ఒక భయంకరమైన కేక వారిని చుట్టుముట్టింది. తుఫాను సంభవించింది. తన ప్రభువు ఆదేశానుసారం వ్రేళ్ళతో సహా ఊడ్చి పారవేసేది. వారు ఇళ్ళు తప్ప మరేమీ మిగలలేదు. చచ్చి అలాగే పడివున్నారు. దుర్మార్గులపై అల్లాహ్ శాపం అవతరించుగాక!

42.- అంటే ఆద్ మరియు సమూద్ జాతి తరువాత చాలా జాతులు ఉద్భవించాయి. వీరు వారి గృహాలను, ఆస్తులను, తోటలను వినియోగించుకొని అభివృద్ధి చెందారు. (తఫ్సీర్ ఇబ్నెకసీర్)

43.- ఏ జాతి అయినా అల్లాహ్ విధించిన గడువు ప్రకారమే జీవిస్తుంది. గడువు ప్రకారమే మరణిస్తుంది.

44.- ఆ తరువాత మేము ప్రవక్తలను వరుసగా ఒకరి వెనుక ఒకరిని పంపాము. (సూరె నహ్ల్-36)ని చూడండి. (సూరె యాసీన్-30)ని చూడండి. (సూరె ఇస్రా-17)ని చూడండి. (తఫ్సీర్ ఇబ్నెకసీర్)

47-48. ఇతను మీలాంటి ఒక మానవుడే. అంతేకాక వీరు మా బానిసల జాతికి చెందినవారు. మనం అగ్రకులాల వారము. వీరు అల్ప కులానికి చెందినవారు. అలాంటప్పుడు వీరిని దైవప్రవక్తలుగా ఎలా స్వీకరించగలం. పూర్వం కూడా దైవప్రవక్తలు మానవులు కావటం వల్ల తిరస్కరించబడ్డారు. అసలు విషయం ఏమిటంటే అవిశ్వాసుల ఆలోచనలు, అలవాట్లు ఒకేలా ఉంటాయి. దుర్మార్గులు ప్రవక్తలిద్దరినీ తిరస్కరించారు. ఫలితంగా అల్లాహ్ వారిని వారి జాతిని సముద్రంలో ముంచివేశాడు. (తఫ్సీర్ ఇబ్నెకసీర్)

49.- ఆ తరువాత ప్రజల మార్గదర్శకత్వం నిమిత్తం అల్లాహ్ (త) మూసాకు తౌరాతు గ్రంథాన్ని ప్రసాదించాడు. ఇందులో ధర్మాధర్మాల ఆదేశాలు, సూచనలు ఉన్నాయి. తౌరాతు అవతరించబడిన తరువాత ఏ జాతినీ దైవశిక్షకు గురిచేయటం జరుగలేదు. జిహాద్ ఆదేశం ఇవ్వబడింది. (ఖసస్-28)ని చూడండి. (తఫ్సీర్ ఇబ్నెకసీర్)

50.- అంటే ఈసా (అ)ను ఒక నిదర్శనంగా పేర్కొనటం జరిగింది. అంటే అల్లాహ్ శక్తియుక్తులను, సామర్థ్యాలను ప్రదర్శించటం జరిగింది. ఆదమ్ (అ),హవ్వాలను తల్లి, తండ్రిలేకుండా, ఈసా (అ)ను తండ్రి లేకుండా ఇతర మానవులను తల్లిదండ్రుల ద్వారా సృష్టించాడు. (అహ్సనుల్‌బయాన్)

51.- ప్రవక్తలందరినీ అల్లాహ్ (త) ధర్మబద్ధమైన ఆహారాన్ని తినమని, అల్లాహ్‌నే ఆరాధించమని, సత్కార్యాలే చేయమని ఎందుకంటే మానవుని కర్మలపై ధర్మబద్ధమైన, పరిశుద్ధమైన ఆహారప్రభావం ఉంటుంది. ప్రవక్తలందరూ ఈ ఆదేశాన్ని పాటించారు. ప్రతి ప్రవక్త తన జాతి మేకలను మేపేవారని ప్రవక్త (స) తెలిపారు. మీరు కూడానా? అని ప్రశ్నిస్తే, 'అవును' అని, నేను మక్కా ప్రజల మేకలను కాచేవాడినని అన్నారు. దావూద్ (అ) తన చేతి సంపాదన తినేవారు. అబూహురైరహ్ (ర) ఉల్లేఖనం: ప్రవక్త (స) ఇలా ఉపదేశించారు: "అల్లాహ్ పరిశుద్ధుడు, పరిశుద్ధతనే స్వీకరిస్తాడు. విశ్వాసులకు కూడా ఈ ఆదేశాలు వర్తిస్తాయి." (బఖరహ్-172)ని చూడండి. (తఫ్సీర్ఇబ్నెకసీర్)

52.- అంటే మీ అందరి ధర్మం ఒకే ఒక్కటి. ప్రవక్తలు వేరైనా, ప్రాంతాలు వేరైనా, భాషలు వేరైనా అందరి ధర్మం ఒక్కటే. అంటే అల్లాహ్‌నే ఆరాధించాలి. ఆయనకు ఎవరినీ సాటి కల్పించరాదు, ఆయనకే భయపడాలి. ఆయన్నే వేడుకోవాలి. (అహ్సనుల్‌బయాన్)

---

## 53-74 అనువాదం:

53. అయితే ప్రజలు తమ ధర్మాన్ని ముక్కలు ముక్కలుగా చేసుకున్నారు. ప్రతి వర్గం తమ వద్ద ఉన్న దానితోనే సంతృప్తి చెందుతున్నారు. 54. వారిని వారి మైకంలోనే ఒక నిర్ణీత గడువు వరకు వదలి వెయ్యండి. 55. సంపదల ద్వారా, సంతానం ద్వారా వారికి మేళ్ళు చేయటంలో 56. మేమే తొందరపడుతున్నామని వారు అనుకుంటున్నారా? అసలు విషయం వారు గ్రహించటం లేదు. 57. నిస్సందేహంగా ఎవరు తమ ప్రభువు భయంవల్ల వినయవిధేయతలు కలిగి ఉంటారో, 58. మరెవరు తమ ప్రభువు వాక్యాలను విశ్వసిస్తారో, 59. మరెవరు తమ ప్రభువుకు భాగస్వాములను కల్పించరో, 60 మరెవరు తమకు కలిగినంత దానం చేస్తుంటారో,

فَتَقَطَّعُوٓا أَمْرَهُم بَيْنَهُمْ زُبُرًا ۖ كُلُّ حِزْبٍۭ بِمَا لَدَيْهِمْ
فَرِحُونَ ۝ فَذَرْهُمْ فِى غَمْرَتِهِمْ حَتَّىٰ حِينٍ ۝ أَيَحْسَبُونَ
أَنَّمَا نُمِدُّهُم بِهِۦ مِن مَّالٍ وَبَنِينَ ۝ نُسَارِعُ لَهُمْ فِى
ٱلْخَيْرَٰتِ ۚ بَل لَّا يَشْعُرُونَ ۝ إِنَّ ٱلَّذِينَ هُم مِّنْ خَشْيَةِ
رَبِّهِم مُّشْفِقُونَ ۝ وَٱلَّذِينَ هُم بِـَٔايَٰتِ رَبِّهِمْ يُؤْمِنُونَ ۝
وَٱلَّذِينَ هُم بِرَبِّهِمْ لَا يُشْرِكُونَ ۝ وَٱلَّذِينَ يُؤْتُونَ مَآ
ءَاتَوا وَّقُلُوبُهُمْ وَجِلَةٌ أَنَّهُمْ إِلَىٰ رَبِّهِمْ رَٰجِعُونَ ۝

أُولَٰئِكَ يُسَارِعُونَ فِي الْخَيْرَاتِ وَهُمْ لَهَا سَابِقُونَ ۝ وَلَا
نُكَلِّفُ نَفْسًا إِلَّا وُسْعَهَا وَلَدَيْنَا كِتَابٌ يَنطِقُ
بِالْحَقِّ وَهُمْ لَا يُظْلَمُونَ ۝ بَلْ قُلُوبُهُمْ فِي غَمْرَةٍ مِّنْ
هَٰذَا وَلَهُمْ أَعْمَالٌ مِّن دُونِ ذَٰلِكَ هُمْ لَهَا عَامِلُونَ ۝
حَتَّىٰ إِذَا أَخَذْنَا مُتْرَفِيهِم بِالْعَذَابِ إِذَا هُمْ يَجْأَرُونَ ۝
لَا تَجْأَرُوا الْيَوْمَ إِنَّكُم مِّنَّا لَا تُنصَرُونَ ۝ قَدْ كَانَتْ
آيَاتِي تُتْلَىٰ عَلَيْكُمْ فَكُنتُمْ عَلَىٰ أَعْقَابِكُمْ تَنكِصُونَ ۝
مُسْتَكْبِرِينَ بِهِ سَامِرًا تَهْجُرُونَ ۝ أَفَلَمْ يَدَّبَّرُوا
الْقَوْلَ أَمْ جَاءَهُم مَّا لَمْ يَأْتِ آبَاءَهُمُ الْأَوَّلِينَ ۝
أَمْ لَمْ يَعْرِفُوا رَسُولَهُمْ فَهُمْ لَهُ مُنكِرُونَ ۝ أَمْ
يَقُولُونَ بِهِ جِنَّةٌ بَلْ جَاءَهُم بِالْحَقِّ وَأَكْثَرُهُمْ
لِلْحَقِّ كَارِهُونَ ۝ وَلَوِ اتَّبَعَ الْحَقُّ أَهْوَاءَهُمْ لَفَسَدَتِ
السَّمَاوَاتُ وَالْأَرْضُ وَمَن فِيهِنَّ بَلْ أَتَيْنَاهُم بِذِكْرِهِمْ
فَهُمْ عَن ذِكْرِهِم مُّعْرِضُونَ ۝ أَمْ تَسْأَلُهُمْ خَرْجًا
فَخَرَاجُ رَبِّكَ خَيْرٌ وَهُوَ خَيْرُ الرَّازِقِينَ ۝ وَإِنَّكَ
لَتَدْعُوهُمْ إِلَىٰ صِرَاطٍ مُّسْتَقِيمٍ ۝ وَإِنَّ الَّذِينَ
لَا يُؤْمِنُونَ بِالْآخِرَةِ عَنِ الصِّرَاطِ لَنَاكِبُونَ ۝ وَلَوْ
رَحِمْنَاهُمْ وَكَشَفْنَا مَا بِهِم مِّن ضُرٍّ لَّلَجُّوا فِي طُغْيَانِهِمْ

అయితే తమ ప్రభువు వద్దకు మరలిపోవలసి ఉందనే భయం వల్ల వారి హృదయాలు వణుకుతూ ఉంటాయి. 61. ఇటువంటి వారే సత్కార్యాల వైపు పరుగులు తీస్తారు. దాన్ని గురించి పరస్పరం పోటీపడతారు. 62. మేము ఏ ప్రాణినీ దానిశక్తికి మించిన బాధ్యతకు గురి చేయము. మా వద్ద ఒక గ్రంథం ఉంది. అది యదార్థం పలుకుతుంది. వారు ఏమాత్రం అన్యాయానికి గురి కావటం జరుగదు. 63. కాని వారి హృదయాలు ఈ విషయం పట్ల ఏమరుపాటుకు గురై ఉన్నాయి. వారి కర్మలు కూడా సత్యానికి భిన్నంగా ఉన్నాయి. వారు చేస్తూనే పోతున్నారు. 64. వారిలోని భాగ్యవంతులను శిక్షించే నిమిత్తం పట్టుకున్నప్పుడు, వారు పెడబొబ్బలు పెట్టటం మొదలెడతారు. 65. ఈనాడు మీ పెడ బొబ్బలు కట్టిపెట్టండి. ఇక మా తరపు నుండి ఏ సహాయమూ మీకు లభించటం జరుగదు. 66. నా వాక్యాలు మీకు వినిపించబడినప్పుడు మీరు వెనక్కి తిరిగి పారిపోయేవారు. 67. అహంకారంగా అలక్ష్యంగా ప్రవర్తించేవారు. అంతేకాక అతని గురించి అసభ్యంగా పలికేవారు. 68. వారు ఏనాడూ ఈ దైవవాణిని గురించి ఆలోచించనేలేదా? లేక వారి తాతముత్తాతల వద్దకు రాని విషయాన్ని దేన్నయినా అతను తీసుకు వచ్చాడా? 69. లేక వారు తమ ప్రవక్తను ఎరుగని కారణంగా అతన్ని తిరస్కరిస్తున్నారా? 70. లేక అతనికి పిచ్చి పట్టిందని అభిప్రాయపడుతున్నారా?, వాస్తవం ఏమిటంటే అతను సత్యాన్ని తీసుకు వచ్చాడు. అయితే వారిలో చాలా మందికి సత్యమంటే ఏమాత్రం నచ్చదు. 71. ఒకవేళ సత్యమే వారి కోరికలను అనుసరించి ఉంటే, భూమ్యాకాశాలూ, వాటిలో ఉన్న సృష్టితాలు సర్వనాశనమై ఉండేవి. వాస్తవం ఏమిటంటే మేమే వారి వాస్తవాన్ని వారి ముందుకు తీసుకు వచ్చాము. అయితే వారి వాస్తవాన్ని వారే తిరస్కరిస్తున్నారు. 72. వారిని నీవు పారితోషికం ఏదైనా అడుగుతున్నావా? నీ ప్రభువు ప్రతిఫలమే శ్రేష్ఠమైనది. ఆయనే అత్యంత ఉన్నతుడైన అన్నదాత. 73. నిస్సందేహంగా నీవు వారిని సన్మార్గం వైపునకే ఆహ్వానిస్తున్నావు. 74. అయితే పరలోకాన్ని విశ్వసించనివారు సన్మార్గాన్ని ఎలా అవలంభించగలరు?

---

వాక్యాల సంబంధం :

వెనుకటి వాక్యాల్లో ప్రవక్తలను అనుసరించిన వారు ఒక సంఘంగా మారారని, వారందరూ ముస్లిములు అనిపించుకున్నారని పేర్కొనబడింది. రాబోయే వాక్యాల్లో ప్రవక్తలను తిరస్కరించినవారు యూదులు క్రైస్తవులు,

అవిశ్వాసులు, నాస్తికులు, విగ్రహారాధకులు మొదలైన అనేక వర్గాలుగా విడిపోయారని పేర్కొనబడింది.

ఈనాడు ముస్లిములు కూడా అనేక వర్గాలుగా చీలిపోయారు. దీనికారణంగా ముస్లిములు బలహీనతకు అవమానానికీ గురయ్యారు. ముస్లిములంతా ఏకం కావాలంటే, బలవంతులుగా అవ్వాలంటే ముస్లిములందరూ ముహమ్మద్ (స)ను అనుసరించాలి. ప్రవక్త (స)ను అనుసరించాలంటే ఇమాముల అంధానుసరణను వారి అభిప్రాయాలను విడిచిపెట్టాలి. కేవలం అల్లాహ్ ప్రవక్త (స) మార్గాన్నే అనుసరించాలి. మన ప్రవక్త (స) ఒక్కరే. అతన్ని అనుసరిస్తే ముస్లిములందరూ ఒకటవుతారు. కాని ఇమాములు నలుగురున్నారు. అందువల్ల ముస్లిములు కూడా నాలుగు వర్గాలుగా విడిపోతారు.

### 53 - 74 వాక్యాల వ్యాఖ్యానం:

53.- అల్లాహ్ (త) ప్రవక్తలందరికీ ఒకే ఒక్క ధర్మాన్ని ఇచ్చి పంపాడు. కాని వారు గతించిన తరువాత ప్రజలు వివిధ వర్గాలుగా విడిపోయారు. అదే విధంగా అవిశ్వాసులు, విగ్రహారాధకులు అనేక వర్గాలుగా మారిపోయారు. అంతేకాక తాము అనుసరించిన దాన్నే సత్యంగా భావించారు. ఈ విధంగా వీరందరూ మార్గభ్రష్టులయ్యారు. (అహ్సనుల్బయాన్)

54.- వారిని వారి స్థితిపై వదలివేయమని, వారు విశ్వసించరని, చివరకు వారి సమయం రానే వస్తుందని అల్లాహ్ (త) తన ప్రవక్తకు ఉపదేశించాడు. (తైసీరుర్రహ్మాన్)

55-56.- వారిని అల్లాహ్ ప్రేమిస్తున్నాడని, అందువల్లే ఇహలోకపు సుఖాలన్ని అంటే ధనం, సంతానం ప్రసాదిస్తు న్నాడని వారు భావిస్తున్నారా? అయితే వాస్తవం ఇది కాదు. వారు తమ్ముతాము సరిదిద్దుకుంటారని వారికి గడువు, అవకాశం ఇస్తున్నాడు. కాని వారు గ్రహించటం లేదు. (తఫ్సీర్ ఇబ్నెకసీర్)

57.- అంటే విశ్వాసులు విశ్వాసం కలిగి ఉన్నా, సత్కార్యాలు చేస్తూ ఉన్నా, అల్లాహ్కు భయపడుతూ, వణుకుతూ ఉంటారు. అల్లాహ్ వారిపట్ల ఎక్కడ ఆగ్రహం చెందుతాడోనని అప్రమత్తంగా ఉంటారు.

58-59.- అంటే వారు ఎలాంటి ఉపదేశాన్నయినా, ఎలాంటి ఆదేశాన్నయినా పాలిస్తారు. లాభనష్టాలు, మంచీ చెడులు అన్నీ ఆయన వైపు నుండే అని వారి విశ్వాసం. అంటే వారు తమ ప్రభువుకు ఎవరినీ సాటి కల్పించరు. (తైసీరుర్రహ్మాన్)

60.- వీరు అల్లాహ్ మార్గంలో ధనం ఖర్చు పెడుతూ, అది స్వీకరించబడుతుందో లేదో అని భయపడుతూ ఉంటారు. ఎల్లప్పుడు తీర్పు దినం గురించి ఆలోచిస్తూ ఉంటారు. (తైసీరుర్రహ్మాన్)

62.- అంటే మానవునికి శక్తికి మించిన బాధ్యత ఇవ్వటం జరగలేదు. మా వద్ద సత్యగ్రంథం ఉంది. ఎవరికి ఎలాంటి అన్యాయమూ జరుగదు. అంటే మానవుని ప్రతి విషయం లిఖిత పూర్వకంగా ఉంది. (తైసీరుర్రహ్మాన్)

63.- ఇందులో అవిశ్వాసుల, విగ్రహారాధకుల గూర్చి పేర్కొనడం జరిగింది. వారి హృదయాలు ఖుర్ఆన్ పట్ల ఏమరుపాటుకు గురై ఉన్నాయి. వారు విగ్రహారాధనతోపాటు ఇంకా అనేక పాపాలకు పాల్పడుతున్నారు. నిర్భయంగా బహిరంగంగా పాపాలకు పాల్పడుతున్నారు. ఆ స్థితిలోనే వారికి చావు వస్తుంది. వారి కొరకు నరకశిక్ష తప్పనిసరి అవుతుంది. (తఫ్సీర్ ఇబ్నెకసీర్)

64.- అంటే అవిశ్వాసులు పాపమార్గంలో చాలా దూరం పోయారు. వారికి ఇచ్చిన గడువు బద్ర్ మైదానంతో ముగిసింది. సంహరణ రూపంలో వారిని శిక్షించటం జరిగింది. ప్రవక్త (స) వారిని శపించిన వెంటనే వారిపై కరువుకాటకాలు తాండవించాయి. దానికి వారు విలవిలలాడిపోయారు. (తైసీరుర్రహ్మాన్)

65.- వారి కేకలు, అరుపుల కారణంగా ఇహలోకంలో వారిని రక్షించడం జరుగలేదు పరలోకంలో కూడా వారిని రక్షించేవారెవరూ ఉండరు. (అహ్సనుల్‌బయాన్)

67.- అంటే అవిశ్వాసులు కాబతుల్లాహ్‌లో కథలు, కబుర్లు, వినిపించుకునేవారు. అసభ్యకరమైన వ్యర్థప్రలాపాలు కూడా చేసేవారు. అంతేకాక ఖుర్‌ఆన్‌ను ప్రాచీన గాథల గ్రంథంగా గుర్తించేవారు. అమర్యాదగా ప్రవర్తిస్తూ, మంత్రాలని, మాయలని, పిచ్చివాళ్ళ కథనాలని అనేవారు. ప్రవక్త (స) గారి నామాన్ని అసభ్యకరంగా పలికేవారు. కాని ఆ తరునాత వారినే అవమానపరచి అక్కడి నుండి గెంటివేయటం జరిగింది. (తఫ్సీర్ ఇబ్నెకసీర్)

68.- అంటే వారి తాతముత్తాతలకు లభించని సన్మార్గం వీరికి లభించింది. అందుకు వారు అల్లాహ్ పట్ల కృతజ్ఞులై ఇస్లాం ధర్మాన్ని స్వీకరించాలి. (అహ్సనుల్ బయాన్)

69.- అంటే వారు ప్రవక్త (స)ను చాలా బాగా గుర్తించేవారు. అయన్ను సత్యవంతుడని, సత్యసంధుడని కొనియాడేవారు. (తైసీరుల్ ఖుర్‌ఆన్). జాఫర్ బిన్ అబీతాలిబ్ నజ్జాషీ దర్బారులో ఇలా సాక్ష్యం ఇచ్చారు: "అల్లాహ్ (త) మాలో ఒక ప్రవక్తను ప్రభవింపజేశాడు. అతని కుటుంబాన్ని గురించి, అతని సత్యసంధతను గురించి, మాకు బాగా తెలుసు." (తఫ్సీర్‌ఇబ్నెకసీర్)

71.- సత్యం అంటే ధర్మం, దాని నియమాలు. ధార్మిక ఆదేశాలు వారి మనోవాంఛలననుసరించి అవతరిస్తే విశ్వ వ్యవస్థ తారుమారైపోతుంది. ఒకే ఒక్క దైవానికి బదులుగా అనేక దైవాలు కావాలని వారంటున్నారు. అలా జరిగితే విశ్వవ్యవస్థ సవ్యంగా ఉంటుందా? (అహ్సనుల్ బయాన్)

72.- వారి పట్ల ఆశ్చర్యం వ్యక్తం చేయబడింది. వారిని హితబోధకు ప్రతిఫలం కూడా కోరటం లేదే, వారికి భారంగా ఉండటానికి. మీకు జీవనోపాధి మీ ప్రభువు వద్ద నుండే లభిస్తుంది. అంతేకాక పరలోకంలో లభించేది అన్నిటికంటే శ్రేష్ఠమైనది. ఎందుకంటే అల్లాహ్‌యే అందరికంటే గొప్ప ఆహార ప్రదాత. (తైసీరుర్రహ్మాన్)

73.- అంటే వారు పరలోకాన్ని విశ్వసించటం లేదు. ఇస్లాంకు వ్యతిరేకంగా వారి హృదయాల్లో దాగి ఉన్న ఆగ్రహాన్ని అవిశ్వాసాన్ని పేర్కొనడం జరిగింది. (అహ్సనుల్ బయాన్) అంటే మీరు వారిని సన్మార్గం వైపు ఆహ్వానిస్తున్నారు. (తైసీరుర్రహ్మాన్)

74.- అంటే వారు ఈ ధర్మాన్ని తిరస్కరించారు. దారి తప్పారు. మార్గభ్రష్టులయ్యారు. (తఫ్సీర్‌ఇబ్నెకసీర్)

నీవు వారికి చేసిన ఉపకారానికి వెంటనే వారు ఇస్లాం స్వీకరించి ఉండాల్సింది. కాని వారి హృదయాల్లో పరలోక విశ్వాసంలేని కారణంగా వారు స్వీకరించలేదు. (తైసీరుర్రహ్మాన్)

---

## 75 - 118. అనువాదం:

75. ఒకవేళ మేము వారిపై దయచూపినా, ఈనాడు వారు గురయిన ఆపదను తొలగించినా, వారు తమ తలబిరుసు తనంతో పూర్తిగా అంధులైపోతారు. 76. మేము వారిని శిక్షకు గురిచేశాము అయినా వారు తమ ప్రభువు ముందు వంగనూలేదు, అణుకువను అవలంభించనూలేదు. 77. కాని చివరకు మేము వారి కొరకు కఠినమైన శిక్షా ద్వారాన్ని తెరచినప్పుడు ప్రతి శుభం నుండి వారు నిరాశకు గురయ్యారు. 78. అల్లాహ్‌యే మీకు వినే శక్తినీ చూసే శక్తినీ, ఆలోచించే హృదయాన్నీ ప్రసాదించాడు. కాని మీరు కృతజ్ఞతలు తెలపటం

يَعْمَهُوْنَ ۝ وَلَقَدْ اَخَذْنٰهُمْ بِالْعَذَابِ فَمَا اسْتَكَانُوْا
لِرَبِّهِمْ وَمَا يَتَضَرَّعُوْنَ ۝ حَتّٰٓى اِذَا فَتَحْنَا عَلَيْهِمْ بَابًا ذَا
عَذَابٍ شَدِيْدٍ اِذَا هُمْ فِيْهِ مُبْلِسُوْنَ ۝ وَهُوَ
الَّذِيْٓ اَنْشَاَ لَكُمُ السَّمْعَ وَالْاَبْصَارَ وَالْاَفْـِٕدَةَ ۭ قَلِيْلًا
مَّا تَشْكُرُوْنَ ۝ وَهُوَ الَّذِيْ ذَرَاَكُمْ فِي الْاَرْضِ وَ

అనేది చాలా అరుదు. 79. ఆయనే మిమ్మల్ని భూమిపై వ్యాపింపజేశాడు. మరి ఆయన వైపునకే మీరు సమీకరించబడతారు. 80. జీవన్మరణాలను ప్రసాదిస్తుంది ఆయనే. రాత్రిపగల పరిభ్రమణం ఆయన చేతుల్లోనే ఉంది. మీకు ఈ మాత్రం జ్ఞానం కూడా లేదా? 81. కాని వారు తమ తాతముత్తాతలు అన్నదాన్నే వల్లించారు. 82. వారిలా అన్నారు; "మేము చచ్చి, మట్టిగా మారి, అస్థిపంజరంగా మారిన తరువాత కూడా, మేము మళ్ళీ తిరిగి లేపబడతామా? 83. మేము, ఇంతకు ముందు మా తాతముత్తాతలు ఇటువంటి వాగ్దానాలు ఎన్నో విని ఉన్నాము. ఇవి కేవలం ప్రాచీన కాలపు కట్టుకథలే. 84. వారిని ఇలా అడుగు; "మీకు జ్ఞానమే ఉంటే చెప్పండి, ఈ భూమీ, దానిలో ఉన్నవి ఎవరివీ? 85. వారు తప్పకుండా "అల్లాహ్‌యే" అని అంటారు. మరి అటువంటప్పుడు హితబోధ స్వీకరించరెందుకు? 86. "సప్తాకాశాలకూ, మహోన్నతమైన సింహాసనానికి ప్రభువు ఎవరు?" అని వారిని అడుగు. 87. వారు తప్పకుండా "అల్లాహ్‌యే" అని అంటారు. అప్పుడు "మరి భయభక్తులు అవలంబించరు ఎందుకు?" అని అడుగు. 88. "ప్రతి వస్తువుపై ఆధిపత్యం ఎవరిది? ఇంకా శరణు ఇచ్చేవాడెవడు, ఆయనకు వ్యతిరేకంగా శరణు ఇవ్వగలవాడెవ్వడు" మీకు తెలిస్తే చెప్పండి" అని వారిని అడుగు. 89. వారు తప్పకుండా అల్లాహ్‌కే చెందుతుంది" అని అంటారు. "అటువంటప్పుడు మీరెలా మోసానికి గురవుతున్నారు" అని వారితో అను. 90. వాస్తవాన్ని వారి ముందుకు తీసుకు వచ్చాము. వారే అసత్యం పలికేవారు. 91. అల్లాహ్ ఎవరినీ తన సంతానంగా ఎన్నుకోనూ లేదు, ఆయనతో పాటు మరో ఆరాధ్యుడూ లేడు. అదే గనుక జరిగితే ప్రతి ఒక్క దేవుడు తన సృష్టిని తీసుకొని వేరుపడిపోయేవాడు. అంతేకాక ఒకరిపై ఒకరు దండయాత్రలు చేసుకునే వారు. వారు కల్పించే విషయాలకు ఎటువంటి సంబంధమూలేని పరిశుద్ధుడు అల్లాహ్. 92. రహస్యంగా ఉన్న దానినీ, బహిరంగంగా ఉన్న దానినీ ఎరిగినవాడు, వారు దైవత్వంలో సాటి కల్పించే భాగస్వామ్యానికి ఆయన అతీతుడు. 93. ఓ ప్రవక్తా! ఇలా ప్రార్థించు, "ఓ ప్రభూ!

اِلَيْهِ تُحْشَرُوْنَ ۝ وَهُوَ الَّذِيْ يُحْيٖ وَيُمِيْتُ وَلَهُ
اخْتِلَافُ الَّيْلِ وَالنَّهَارِ ۭ اَفَلَا تَعْقِلُوْنَ ۝ بَلْ قَالُوْا
مِثْلَ مَا قَالَ الْاَوَّلُوْنَ ۝ قَالُوْٓا ءَاِذَا مِتْنَا وَكُنَّا تُرَابًا
وَّعِظَامًا ءَاِنَّا لَمَبْعُوْثُوْنَ ۝ لَقَدْ وُعِدْنَا نَحْنُ وَاٰبَاۗؤُنَا
هٰذَا مِنْ قَبْلُ اِنْ هٰذَآ اِلَّآ اَسَاطِيْرُ الْاَوَّلِيْنَ ۝ قُلْ
لِّمَنِ الْاَرْضُ وَمَنْ فِيْهَآ اِنْ كُنْتُمْ تَعْلَمُوْنَ ۝ سَيَقُوْلُوْنَ
لِلّٰهِ ۭ قُلْ اَفَلَا تَذَكَّرُوْنَ ۝ قُلْ مَنْ رَّبُّ السَّمٰوٰتِ السَّبْعِ
وَرَبُّ الْعَرْشِ الْعَظِيْمِ ۝ سَيَقُوْلُوْنَ لِلّٰهِ ۭ قُلْ اَفَلَا
تَتَّقُوْنَ ۝ قُلْ مَنْۢ بِيَدِهٖ مَلَكُوْتُ كُلِّ شَيْءٍ وَّهُوَ يُجِيْرُ
وَلَا يُجَارُ عَلَيْهِ اِنْ كُنْتُمْ تَعْلَمُوْنَ ۝ سَيَقُوْلُوْنَ لِلّٰهِ ۭ
قُلْ فَاَنّٰى تُسْحَرُوْنَ ۝ بَلْ اَتَيْنٰهُمْ بِالْحَقِّ وَاِنَّهُمْ
لَكٰذِبُوْنَ ۝ مَا اتَّخَذَ اللّٰهُ مِنْ وَّلَدٍ وَّمَا كَانَ مَعَهٗ
مِنْ اِلٰهٍ اِذًا لَّذَهَبَ كُلُّ اِلٰهٍۢ بِمَا خَلَقَ وَلَعَلَا بَعْضُهُمْ
عَلٰي بَعْضٍ ۭ سُبْحٰنَ اللّٰهِ عَمَّا يَصِفُوْنَ ۝ عٰلِمِ الْغَيْبِ وَ
الشَّهَادَةِ فَتَعٰلٰى عَمَّا يُشْرِكُوْنَ ۝ قُلْ رَّبِّ اِمَّا تُرِيَنِّيْ
مَا يُوْعَدُوْنَ ۝ رَبِّ فَلَا تَجْعَلْنِيْ فِي الْقَوْمِ الظّٰلِمِيْنَ ۝
وَاِنَّا عَلٰٓي اَنْ نُّرِيَكَ مَا نَعِدُهُمْ لَقٰدِرُوْنَ ۝ اِدْفَعْ بِالَّتِيْ
هِيَ اَحْسَنُ السَّيِّئَةَ ۭ نَحْنُ اَعْلَمُ بِمَا يَصِفُوْنَ ۝ وَ
قُلْ رَّبِّ اَعُوْذُ بِكَ مِنْ هَمَزٰتِ الشَّيٰطِيْنِ ۝ وَاَعُوْذُ
بِكَ رَبِّ اَنْ يَّحْضُرُوْنِ ۝ حَتّٰٓي اِذَا جَاۗءَ اَحَدَهُمُ الْمَوْتُ
قَالَ رَبِّ ارْجِعُوْنِ ۝ لَعَلِّيْٓ اَعْمَلُ صَالِحًا فِيْمَا تَرَكْتُ

كَلَّا ۚ إِنَّهَا كَلِمَةٌ هُوَ قَائِلُهَا ۖ وَمِن وَرَائِهِم
بَرْزَخٌ إِلَىٰ يَوْمِ يُبْعَثُونَ ﴿١٠٠﴾ فَإِذَا نُفِخَ فِي الصُّورِ
فَلَا أَنسَابَ بَيْنَهُمْ يَوْمَئِذٍ وَلَا يَتَسَاءَلُونَ ﴿١٠١﴾ فَمَن
ثَقُلَتْ مَوَازِينُهُ فَأُولَٰئِكَ هُمُ الْمُفْلِحُونَ ﴿١٠٢﴾ وَمَنْ
خَفَّتْ مَوَازِينُهُ فَأُولَٰئِكَ الَّذِينَ خَسِرُوا
أَنفُسَهُمْ فِي جَهَنَّمَ خَالِدُونَ ﴿١٠٣﴾ تَلْفَحُ وُجُوهَهُمُ
النَّارُ وَهُمْ فِيهَا كَالِحُونَ ﴿١٠٤﴾ أَلَمْ تَكُنْ آيَاتِي تُتْلَىٰ
عَلَيْكُمْ فَكُنتُم بِهَا تُكَذِّبُونَ ﴿١٠٥﴾ قَالُوا رَبَّنَا غَلَبَتْ
عَلَيْنَا شِقْوَتُنَا وَكُنَّا قَوْمًا ضَالِّينَ ﴿١٠٦﴾ رَبَّنَا أَخْرِجْنَا
مِنْهَا فَإِنْ عُدْنَا فَإِنَّا ظَالِمُونَ ﴿١٠٧﴾ قَالَ اخْسَئُوا فِيهَا
وَلَا تُكَلِّمُونِ ﴿١٠٨﴾ إِنَّهُ كَانَ فَرِيقٌ مِّنْ عِبَادِي
يَقُولُونَ رَبَّنَا آمَنَّا فَاغْفِرْ لَنَا وَارْحَمْنَا وَأَنتَ خَيْرُ
الرَّاحِمِينَ ﴿١٠٩﴾ فَاتَّخَذْتُمُوهُمْ سِخْرِيًّا حَتَّىٰ أَنسَوْكُمْ
ذِكْرِي وَكُنتُم مِّنْهُمْ تَضْحَكُونَ ﴿١١٠﴾ إِنِّي جَزَيْتُهُمُ
الْيَوْمَ بِمَا صَبَرُوا أَنَّهُمْ هُمُ الْفَائِزُونَ ﴿١١١﴾ قَالَ كَمْ
لَبِثْتُمْ فِي الْأَرْضِ عَدَدَ سِنِينَ ﴿١١٢﴾ قَالُوا لَبِثْنَا يَوْمًا أَوْ
بَعْضَ يَوْمٍ فَاسْأَلِ الْعَادِّينَ ﴿١١٣﴾ قَالَ إِن لَّبِثْتُمْ إِلَّا قَلِيلًا
لَّوْ أَنَّكُمْ كُنتُمْ تَعْلَمُونَ ﴿١١٤﴾ أَفَحَسِبْتُمْ أَنَّمَا خَلَقْنَاكُمْ
عَبَثًا وَأَنَّكُمْ إِلَيْنَا لَا تُرْجَعُونَ ﴿١١٥﴾ فَتَعَالَى اللَّهُ الْمَلِكُ
الْحَقُّ ۖ لَا إِلَٰهَ إِلَّا هُوَ رَبُّ الْعَرْشِ الْكَرِيمِ ﴿١١٦﴾ وَمَن
يَدْعُ مَعَ اللَّهِ إِلَٰهًا آخَرَ لَا بُرْهَانَ لَهُ بِهِ فَإِنَّمَا
حِسَابُهُ عِندَ رَبِّهِ ۚ إِنَّهُ لَا يُفْلِحُ الْكَافِرُونَ ﴿١١٧﴾ وَقُل
رَّبِّ اغْفِرْ وَارْحَمْ وَأَنتَ خَيْرُ الرَّاحِمِينَ ﴿١١٨﴾

వారికి హెచ్చరించబడిన శిక్షను నా కళ్ళముందే నీవు అమలుపరిచినట్లయితే, 94. నా ప్రభూ! దయచేసి నన్ను ఈ దుర్మార్గులలో చేర్చకు. 95. నిస్సందేహంగా మేము దేన్ని గురించి వారిని హెచ్చరించామో, దానిని నీ కళ్ళముందే అమలుపరచగల సకల శక్తి సామర్థ్యాలు కలిగి ఉన్నాము." 96. ఓ ప్రవక్తా! చెడును మంచి పద్ధతి ద్వారా నివారించు. వారు కల్పిస్తున్నవన్నీ మాకు బాగా తెలుసు. 97. ఇలా ప్రార్థించు, ఓ నా ప్రభూ! షైతానుల ప్రేరణల నుండి నిన్ను నేను శరణు కోరు తున్నాను. 98. "నా ప్రభూ! అసలు అవి నా వద్దకు రాకుండా ఉండేందుకు నేను నీ శరణు కోరుతున్నాను." 99. చివరకు వారిలో ఎవరికైనా మరణం సంభవిస్తే ఇలా రోధించటం ప్రారంభిస్తారు; "నా ప్రభూ! నన్ను త్రిప్పిపంపివేయి. 100. వదలి వేసిన సత్కార్యాల్ని చేసివేస్తాను. ఎంతమాత్రం కాదు వాడు పలుకుతున్నది కేవలం నోటి మాటే. ఇప్పుడు ఈ అందరి వెనుక ఒక గోడ అడ్డంగా ఉన్నది. అది తీర్పు దినం వచ్చే వరకు ఉంటుంది. 101. శంఖం ఊదబడిన వెంటనే వారి మధ్య ఎలాంటి బంధుత్వమూ ఉండదు. పరస్పరం పరామర్శించుకోవటమూ ఉండదు. 102. అప్పుడు ఎవరి త్రాసు పళ్ళాలు బరువుగా ఉంటే వారే సాఫల్యం పొందుతారు. 103. మరెవరి త్రాసుపళ్ళాలు తేలికగా ఉంటాయో, వారే తమ్ముతాము నష్టానికి గురిచేసు కునేవారు, నరకంలో శాశ్వతంగా ఉండేవారూను. 104. అగ్ని వారి ముఖాల చర్మాన్ని తిని వేస్తుంది. వారి దవడలు బయటపడతాయి. 105. "నా ఆదేశాలు మీకు వినిపించబడేటప్పుడు వాటిని తిరస్కరించిన వారు మీరేకదా?" 106. వారిలా అంటారు, "ఓ మా ప్రభూ! మా దురదృష్టం మమ్మల్ని కప్పివేసింది. నిస్సందేహంగా మేము మార్గభ్రష్టతకు గురయ్యాము. 107. ఓ మా స్వామి! మమ్మల్ని ఇక్కడి నుండి బయటికి తీయి. దీని తరువాత కూడా మేము ఇలా చేస్తే నిజంగా మేము దుర్మార్గులమే. 108. అప్పుడు "అందులోనే పడి ఉండండి, నాతో మాట్లాడకండి"అని అల్లాహ్ అంటాడు. 109. నా దాసులు నన్ను "మా ప్రభూ మేము విశ్వసిం చాము. మమ్మల్ని క్షమించు. మాపై దయచూపు. నీవు అందరికంటే గొప్ప కరుణామయుడవు. 110. అని ప్రార్థించినప్పుడు, వారిని పరిహాసాలాడింది మీరే కదా!" చివరకు వారి పట్ల మీ శతృవైఖరి మిమ్మల్ని నా గురించి కూడా మరచిపోయేలా చేసింది. మీరు వారిని నవ్వులపాలు చేస్తూనే ఉన్నారు. 111. ఈనాడు నేను వారి సహనానికి తగిన ప్రతిఫలం

ఇచ్చాను. నిస్సందేహంగా వీరే సాఫల్యం పొందినవారు. 112. అల్లాహ్ వారిని ఇలా అడుగుతాడు, "భూలోకంలో మీరు ఎన్ని సంవత్స రాలు ఉన్నారు చెప్పండి." 113. అప్పుడు వారు ఇలా అంటారు, "మేము ఒక రోజో లేక రోజులో కొంత భాగమో ఉన్నాము లెక్కలు తెలిసే వారిని అడగండి." 114. అప్పుడు ఇలా అనటం జరుగుతుంది, "స్వల్ప కాలమే మీరు ఉన్నారు. మీరు ఈ విషయాన్ని అప్పుడు తెలుసుకొని ఉంటే ఎంతో బాగుండేది! 115. మేము మిమ్మల్ని అనవసరంగా పుట్టించామని, మా వైపునకు ఎన్నడూ మీరు మరలి రారని మీరు భావించారా! 116. అల్లాహ్ చాలా మహోన్నతుడు, వాస్తవ చక్రవర్తి, ఆయన తప్ప మరొక ఆరాధ్యుడు లేనేలేడు. గౌరవోన్నతమైన సింహాసనానికి స్వామి. 117. అల్లాహ్‌తోపాటు మరో ఆరాధ్యుడ్ని వేడుకునేవారి విచారణ వారి ప్రభువు వద్ద జరుగుతుంది. ఇటువంటి అవిశ్వాసులు ఎన్నడూ సాఫల్యం పొందలేరు. 118. ఓ ప్రవక్తా! ఇలా ప్రార్థించు, "ఓ నా ప్రభూ! మన్నించు, కరుణించు, ఎందుకంటే నీవే అందరికంటే గొప్ప కరుణామయుడవు.

## వాక్యాల సంబంధం:

అవిశ్వాసులు గర్వం వల్ల, అహంకారం వల్ల ప్రవక్త (స) సందేశాన్ని తిరస్కరించారని వెనుకటి వాక్యాల్లో పేర్కొనడం జరిగింది. ఈ వాక్యాల్లో ప్రవక్త (స)ను అనుసరించేవారు పుణ్యాత్ములని, ప్రవక్త (స)ను తిరస్కరించినవారు పాపాత్ములని తీర్మానించబడింది. ఇంకా తీర్పుదినం తప్పకుండా వస్తుందని, విచారించడం జరుగుతుందని పేర్కొనబడింది. ప్రవక్త (స)ను అనుసరించినవారు స్వర్గంలో ప్రవేశిస్తారు. అతన్ని తిరస్కరించి, పాపకార్యాలు చేసినవారు నరకంలోనికి ప్రవేశిస్తారు. తీర్పుదినం తప్పకుండా వస్తుంది. దీనివల్ల ఎవరు విధేయత పాటించారో, మరెవరు అవిధేయతకు పాల్పడ్డారో, ఎవరు మంచివారో మరెవరు చెడ్డవారో, ఎవరు అల్లాహ్ కారుణ్యానికి అర్హులో, మరెవరు ఆగ్రహానికి అర్హులో ఆనాడు తేలిపోతుంది.

## 75-118 వాక్యాల వ్యాఖ్యానం:

75.- అవిశ్వాసుల స్థితిని పేర్కొనటం జరిగింది. వారి కష్టాలను దుఃఖాలను దూరం చేసి వారికి ఖుర్ఆన్ గురించి స్పష్టంగా తెలియపరచినా, వారు దాన్ని ఎంతమాత్రం స్వీకరించరు. అవిశ్వాసంలోనే మగ్గుతూ ఉంటారు. అన్ఫాల్: 8-23ని చూడండి. (తఫ్సీర్ ఇబ్నెకసీర్)

76.- ఇక్కడ శిక్ష అంటే పరాజయం. అవిశ్వాసులు బద్ర్ యుద్ధంలో చవిచూశారు. ఇందులో 70 మంది అవిశ్వాసులు హతమార్చబడ్డారు. లేదా ప్రవక్త (స) శాపం వల్ల తాండవించిన కరువుకాటకాలు. ప్రవక్త (స) ఇలా శపించారు; "ఓ అల్లాహ్! యూసుఫ్ (అ) కాలంలో 7 సంవత్సరాలు కరవు తాండవించినట్లు, వీళ్ళపై కూడా కరవును అవతరింపజేసి నాకు సహాయం చేయి." (బుఖారి). కరవు తాండవించింది. అబూసుఫియాన్ ప్రవక్త (స) వద్దకు వచ్చి అల్లాహ్‌ను తమపై దయచూపమని ప్రార్థించమని విన్నవించుకున్నారు. (అహ్సనుల్‌బయాన్)

77.- అల్లాహ్ (త) తన అనుగ్రహాలను గురించి చర్చిస్తున్నాడు. మానవుడు తనకు ఇవ్వబడిన అనుగ్రహాలను ఉపయోగించి, ఏకదైవారాధనకు సాక్ష్యం ఇస్తున్న సృష్టిలోని అసంఖ్యాకమైన సూచనలను పరికిస్తే అల్లాహ్ ఒక్కడే సృష్టికర్త అనీ, పాలకుడు అనీ తెలిసిపోతుంది. కాని పరిస్థితి దీనికి భిన్నంగా ఉంది. అనుగ్రహాలను పెంచేకొద్దీ కృతజ్ఞతాభావం తగ్గుముఖం పట్టింది. యూసుఫ్-103ని చూడండి. (తఫ్సీర్ఇబ్నెకసీర్)

79.- ఇందులో అల్లాహ్ (త) శక్తియుక్తులను గురించి పేర్కొనబడింది. మిమ్మల్ని పుట్టించి అన్ని వైపులా వ్యాపింపజేశాడు. మీ రంగులు, అలవాట్లు, ఆచారాలు, భాషలు, అన్నీ వేరుగా ఉన్నాయి. ఒక సమయం వస్తుంది. అప్పుడు అల్లాహ్ (త) మీ అందరినీ ఒకచోట సమీకరిస్తాడు. (అహ్సనుల్‌బయాన్)

80.- జీవితం ప్రసాదించేవాడూ, మరణం ప్రసాదించేవాడు అల్లాహ్‌యే. రాత్రీపగలు ఆయన ఆధీనంలోనే

ఉన్నాయి. (యాసీన్ - 40)ని చూడండి. ప్రతి వస్తువు ఆయనకు విధేయత చూపుతుంది. ఈ మాత్రం జ్ఞానం లేకపోవటం కూడా విచారకరం. (తఫ్సీర్ఇబ్నెకసీర్)

81.- తెరపడిన హృదయం గలవారు ఎలాంటి సాక్ష్యాన్ని, నిదర్శనాన్ని నమ్మరు. అందువల్ల సాక్షాధారాలన్నింటినీ, నిదర్శనాలన్నింటినీ తెలియపరిచిన తరువాత కూడా పూర్వీకుల్లా వీరు తిరస్కరించారు. (తైసీరుర్రహ్మాన్)

83.- అంటే ఎన్నో యుగాలుగా మరణానంతర జీవితం గురించి వాగ్దానం చేయబడుతుంది. కాని ఇంత వరకు అలా జరుగలేదు. అంటే ఇవన్ని వాస్తవం లేని కథలు అని అనేవారు. (అహ్సనుల్బయాన్)

84.- అంటే ఒకవేళ ఓ ప్రవక్తా! నీవు వారిని భూమి, దానిపై ఉన్న ప్రతి వస్తువుకూ ప్రభువు ఎవరు అని వారిని ప్రశ్నిస్తే వారు తప్పకుండా అల్లాహ్ అని సమాధానం ఇస్తారు. మరి మిమ్మల్ని మొదటిసారి సృష్టించినవాడికి, రెండవసారి సృష్టించడం సాధ్యం కాదా! ఎంత విచిత్రంగా ఉన్నాయి మీ మాటలు. (తైసీరుర్రహ్మాన్)

85.- మీకు ప్రవక్తను మాంత్రికుడని, మంత్రాలకు గురియ్యాడని ప్రగల్భాలు పలుకుతున్నారు. అధికారం అంతా అల్లాహ్దే అని కూడా విశ్వసిస్తూ ఉన్నారు. సృష్టికర్త, పాలకుడు, ప్రభువు అన్నీ అల్లాహ్యే అని కూడా విశ్వసిస్తున్నారు. మరి ఈ ఇతర ఆరాధ్యులు ఎక్కడి నుండి దిగి వచ్చారు. (తైసీరుల్ఖుర్ఆన్)

86-87.- సప్తాకాశాలకూ, మహా సింహాసనానికి ప్రభువు ఎవరు అని మరెవరు విశ్వసృష్టికర్త అని వారిని అడగమని ఆదేశించడం జరిగింది. ప్రవక్త (స) ఇలా ప్రవచించారు: "అల్లాహ్ ఔన్నత్యం చాలా గొప్పది. ప్రవక్త (స) తన చేతితో ఒక గోపురంలా చేసి అల్లాహ్ (త) సింహాసనం ఆకాశాలపై ఇలా ఉంది. (తఫ్సీర్ఇబ్నెకసీర్)

88.- అంటే అల్లాహ్ మాత్రమే సృష్టికర్త అని, ప్రభువు అని, పాలకుడని, ఆహార ప్రదాత అని వారు సాక్ష్యం ఇస్తారు. (తైసీరుర్రహ్మాన్)

89.- అంటే వారు వారిని ఎందుకు పూజిస్తారంటే అల్లాహ్ (త) వీరికి కూడా కొంత దైవత్వాన్ని ప్రసాదించాడని, వీరి ద్వారా మనం అల్లాహ్ సాన్నిహిత్యం పొందగలమని భావిస్తూ ఉంటారు. ఇలాంటి విశ్వాసాన్నే ఈనాటి బిద్అతీలు కూడా అవలంభిస్తున్నారు. అందువల్లే వారు మృతి చెందిన వారిని వేడుకుంటూ ఉంటారు. వారికి మొక్కుబడులు చెల్లిస్తూ ఉంటారు. (అహ్సనుల్బయాన్)

90.- ఆయన తప్ప ఇతరులెవ్వరూ ఆరాధ్యులు కారని అల్లాహ్ ముందే ప్రకటించి ఉన్నాడు. దీనికి సంబంధించిన సాక్ష్యధారాలన్ని ముందుంచటం జరిగింది. అయినప్పటికీ అవిశ్వాసులు అల్లాహ్కు సాటి కల్పిస్తున్నారు. ఇది వారి కల్పితమే. (తైసీరుర్రహ్మాన్)

91.- ఒకవేళ అల్లాహ్కు సంతానమే ఉంటే, తల్లిదండ్రుల నుండి సంతానం వేరైనట్లు వేరైపోయేవారు. పరస్పరం అధికారం కోసం విభేదాలు, యుద్ధాలు జరిగి ఉండేవి. ఫలితంగా విశ్వవ్యవస్థ అంతా తారుమారై ఉండేది. (తైసీరుల్ ఖుర్ఆన్)

92.- ఈ వాక్యంలో వీరు కల్పిస్తున్న వాటిన్నిటికీ అల్లాహ్ అతీతుడని విశదపర్చబడింది. ఆయనకు సంతానమూ లేదు. సమానులూ లేరు. ఆయనే గోచర అగోచరాలను ఎరిగిననాడు. (తైసీరుర్రహ్మాన్)

93.- కష్టాలు, నష్టాలూ, దుఃఖాలు ఎదురైనప్పుడు ఈ దుఆ చేయమని ప్రవక్త (స)ను ఆదేశించడం జరిగింది. "రబ్బి ఫలా తజ్అల్నీ ఫిల్ ఖౌమిజ్జాలిమీన్." (తఫ్సీర్ఇబ్నెకసీర్)

95.- ఖురైషులను హెచ్చరించబడుతున్న దైవశిక్షను మేము ఏ సమయాన్నయినా అవతరింపజేయగలము. అయితే

వివేకవంతుడైన అల్లాహ్ దాని నిర్ణీత సమయం వరకు వేచి ఉంటున్నాడు. (తైసీరుర్రహ్మాన్)

97-98. అవిశ్వాసులను క్షమించి వదలి వేయమని బోధిస్తూ, ప్రవక్త (స)ను, ముస్లిములను షైతాను యొక్క కుట్రల నుండి రక్షించుకునే మార్గాన్ని అల్లాహ్ (త) తెలుపుతున్నాడు. అంటే ఎల్లప్పుడూ అల్లాహ్‌ను షైతాన్ నుండి రక్షణ కోరమని బోధిస్తున్నాడు.

అబ్దుల్లా బిన్ అమ్ర్ బిన్ అల్‌ఆస్ ఉల్లేఖనం: "ప్రవక్త (స) తన అనుచరులకు రాత్రి నిద్రపోయేటప్పుడు ఈ దుఆ పఠించమని బోధించేవారు. దీనివల్ల నిద్రావస్థలో షైతాన్ కుట్రలకు గురికారు. "నేను అల్లాహ్ పేరుతో పడుకుంటున్నాను. అల్లాహ్ సంపూర్ణ వచనాలన్నిటి ద్వారా ఆయన ఆగ్రహాన్నుండి ఆయన శిక్షల నుండి, ఆయన దాసుల కీడు నుండి మరియు షైతాన్ యొక్క ప్రేరణల నుండి శరణు కోరుతున్నాను. మరియు వారు నా దగ్గరికి రావటాన్నుండి కూడా శరణు కోరుతున్నాను." (తైసీరుర్రహ్మాన్). అందువల్లే ప్రవక్త (స) ప్రతి పని అల్లాహ్ పేరుతో ప్రారంభించాలని ఉపదేశించారు. ఎందుకంటే అల్లాహ్ జ్ఞాపకం షైతాన్‌ని దూరం చేస్తుంది. (అహ్సనుల్‌బయాన్)

99.- అవిశ్వాసుల, పాపాత్ముల మరణావస్థను గురించి పేర్కొనడం జరిగింది. మరణం సంభవించినప్పుడు మరల ఇహలోక జీవితంలోనికి తిరిగి రావాలని తమ్ముతాము సరిదిద్దుకోవాలని కోరుతారు. కాని అది ఎంతమాత్రం సాధ్యం కాదు. (తఫ్సీర్ఇబ్నెకసీర్)

100.- కాని వారి ఈ కోరిక ఎంతమాత్రం సాధ్యం కాదని, వారిని నరకంలో త్రోసివేయటం జరుగుతుందని, ఒకవేళ వారిని పంపినా, తిరిగి ఆ విధంగానే ప్రవర్తిస్తారని, ఈ విధంగా వారు అసత్యులుగానే మిగిలిపోతారని పేర్కొనబడింది. (అల్ అన్‌ఆమ్-68) (తఫ్సీర్ఇబ్నెకసీర్)

101.- అంటే ఇక్కడ రెండవసారి ఊదబడే శంఖం. తీర్పు మైదానం పరిస్థితి చాలా భయంకరంగా ఉంటుంది. ఆ తరువాత వారు పరస్పరం గుర్తిస్తారు. కలసి కబుర్లు చెప్పుకోవటం కూడా జరుగుతుంది. (అహ్సనుల్‌బయాన్)

102.- పుణ్యాల త్రాసు వంగినవాడు సాఫల్యం పొందుతాడు. నరకం నుండి తప్పించుకుంటాడు. అతడు కోరినదంతా లభిస్తుంది. (తఫ్సీర్ఇబ్నెకసీర్)

104.- ముఖం గురించి ఎందుకు పేర్కొనబడిందంటే, తల శరీర భాగాలన్నిటిలో చాలా ప్రధానమైనది. నరకాగ్ని శరీరాన్నంతా చుట్టుముట్టి ఉంటుంది. పెదవులు పళ్ళకు వస్త్రాలు వంటివి. నరకాగ్ని వీరిని కాల్చిన పిమ్మట పళ్ళు బయటపడతాయి. దీనివల్ల మానవశరీర ఆకారం అందవికారంగా, భయంకరంగా మారిపోతుంది. (అహ్సనుల్‌బయాన్)

105.- వారిని శిక్షించటంతోపాటు, చీవాట్లు పెట్టటం కూడా జరుగుతుంది. మా ప్రవక్త (స) మీకు మా వాక్యాలను పఠించి వినిపించలేదా? కాని మీరు అతన్ని తిరస్కరిస్తూ వచ్చారు అని చీవాట్లు పెట్టటం జరుగుతుంది. అప్పుడు ఆ అవిశ్వాసులు మా దౌర్భాగ్యం మమ్మల్ని పట్టుకుంది. ప్రాపంచిక వ్యామోహంలో నిమగ్నమై ఉండేవారం. సన్మార్గానికి దూరమైపోయాము. (తైసీరుర్రహ్మాన్)

108.- పరలోక జీవితం కంటే ఈ ప్రాపంచిక జీవితం ఎంతో స్వల్పమయినది. కాని ఈ వాస్తవాన్ని మీరు ఇహలోకంలో గుర్తించలేదు. గుర్తించి ఉంటే మీరూ విశ్వాసుల్లా సాఫల్యం పొందేవారు. (అహ్సనుల్‌బయాన్)

110.- మా దాసులు మమ్మల్ని ప్రార్థించినప్పుడు మీరు వారిని హాస్యానికి గురిచేసేవారు. వారి ప్రార్థనలను హీనంగా చూసేవారు. వారిని ఎగతాళి చేసేవారు. పరస్పరం కళ్ళతో సైగ చేసేవారు. (తఫ్సీర్ఇబ్నెకసీర్)

111.- ప్రపంచంలో విశ్వాసులు ధార్మిక ఆదేశాలను, ఆజ్ఞలను పాటించినప్పుడు అజ్ఞానులు, నీచులు వారిని ఎగతాళి చేసేవారు. స్వల్ప విశ్వాసంగలవారు వారి పరిహాసానికి ప్రభావితులై ధార్మిక ఆదేశాలకు దూరంగా

మెలిగేవారు. అయితే కొందరు మాత్రం వీటిని పట్టించుకోకుండా దైవాదేశాలను పాటించేవారు. తీర్పు దినం నాడు అల్లాహ్ (త) వీరిని గొప్ప ప్రతిఫలంతో సత్కరిస్తాడు. ఇంకా వారికి సాఫల్యం ప్రసాదిస్తాడు. (అహ్‌సనుల్‌బయాన్)

116-117.- మీరు చేసిన పెద్ద పొరపాటు ఏమిటంటే ఈ వాస్తవాన్ని కల్పితంగా భావించారు. అల్లాహ్ అవిధేయతకూ, ఆయన ఆరాధనకూ దూరంగా ఉండేవారు. ప్రాపంచిక జీవితంలో దైవభీతి, భయభక్తులతో ఉంటే ఈనాడు సాఫల్యం మిమ్మల్ని వరించేది. (తఫ్‌సీరుల్‌ఇబ్నెకసీర్)

118.- అల్లాహ్ (త) తన ప్రవక్తను ఇలా ప్రార్థించమని ఆదేశించాడు. "ఓ అల్లాహ్ మా పాపాలు క్షమించు, మా పాపాలను బహిర్గతం చేయకు, మాకు సన్మార్గం ప్రసాదించు, ఇంకా మమ్మల్ని సత్కార్యాలు చేసే భాగ్యం ప్రసాదించు."

# ★ సూరహ్ నూర్ పరిచయం ★

ఒకవేళ ముస్లిములు విశ్వసించి సత్కార్యాలు చేస్తూ సద్గుణ సంపన్నులుగా మారితే, వారికి అధికారం, గౌరవం, ధనం, సాఫల్యం లభిస్తుందని అల్లాహ్ (త) ఈ సూరాలో పేర్కొన్నాడు. ఈ సూరాలో సామాజిక సంస్కరణ పట్ల శ్రద్ధ చూపటం జరిగింది. అంటే ఇస్లామీయ సమాజంలో స్త్రీ పురుషులు తమ పరిధిలో ఉండాలి. దొంగతనానికి దూరంగా ఉండాలి. వ్యభిచారానికి దూరంగా ఉండాలి. నిందాపనిందలకు దూరంగా ఉండాలి. ఒక ముస్లిం మరొక ముస్లిం ఇంటిలోనికి ప్రవేశించే ముందు అనుమతి తీసుకొని వెళ్ళాలి. వితంతు వివాహాలు చేయాలి. అసత్య ప్రమాణాలు చేయకూడదు. ముస్లిములందరూ పరస్పరం సహృదయభావంతో మెలగాలి. పుకార్లకు గురికారాదు. దీనివల్ల ఇస్లామీయ సమాజం సుఖసంతోషాలతో ఉంటుంది.

## 1-20 అనువాదం:

*అనంత కృపాశీలుడు అపారకరుణామయుడు అయిన అల్లాహ్ పేరుతో*

1. ఇది మేము అవతరింపజేసిన ఒక అధ్యాయం. మేము దానిని తప్పనిసరిగా విధించాము. మీరు గుణ పాఠం నేర్చుకోవాలని, మేము ఇందులో వివరణాత్మక మైన ఆదేశాలను అవతరింపజేశాము. 2. వ్యభిచారిణి, వ్యభిచారి వీరిద్దరిలో ప్రతి ఒక్కరికీ నూరేసి కొరడా దెబ్బలు కొట్టండి. మీరు అల్లాహ్‌నూ, అంతిమ దినాన్ని విశ్వసించేవారే అయితే ధార్మిక నిర్వహణలో వారిని కరుణించే ఆలోచన మీకు అడ్డుపడరాదు. వారిని శిక్షించే టప్పుడు విశ్వాసుల వర్గం ఒకటి అచ్చట ఉండాలి. 3. ఒక వ్యభిచారి, వ్యభిచారిణిని లేదా అవిశ్వాస స్త్రీని మాత్రమే వివాహం చేసుకోవాలి. వ్యభిచారిణిని ఒక వ్యభిచారి లేదా అవిశ్వాసి మాత్రమే వివాహం చేసుకోవాలి. విశ్వాసులకు ఇవి నిషేధించబడ్డాయి. 4. శీల వతులపై నిందమోపి, తరువాత నలుగురు సాక్షులను

بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ
سُوْرَةٌ اَنْزَلْنٰهَا وَفَرَضْنٰهَا وَاَنْزَلْنَا فِيْهَآ اٰيٰتٍۭ بَيِّنٰتٍ
لَّعَلَّكُمْ تَذَكَّرُوْنَ ۝ اَلزَّانِيَةُ وَالزَّانِيْ فَاجْلِدُوْا كُلَّ
وَاحِدٍ مِّنْهُمَا مِائَةَ جَلْدَةٍ ۖ وَّلَا تَاْخُذْكُمْ بِهِمَا رَاْفَةٌ
فِيْ دِيْنِ اللّٰهِ اِنْ كُنْتُمْ تُؤْمِنُوْنَ بِاللّٰهِ وَالْيَوْمِ الْاٰخِرِ ۚ
وَلْيَشْهَدْ عَذَابَهُمَا طَآئِفَةٌ مِّنَ الْمُؤْمِنِيْنَ ۝ اَلزَّانِيْ
لَا يَنْكِحُ اِلَّا زَانِيَةً اَوْ مُشْرِكَةً ۫ وَّالزَّانِيَةُ لَا يَنْكِحُهَآ
اِلَّا زَانٍ اَوْ مُشْرِكٌ ۚ وَحُرِّمَ ذٰلِكَ عَلَى الْمُؤْمِنِيْنَ ۝
وَالَّذِيْنَ يَرْمُوْنَ الْمُحْصَنٰتِ ثُمَّ لَمْ يَاْتُوْا بِاَرْبَعَةِ
شُهَدَآءَ فَاجْلِدُوْهُمْ ثَمٰنِيْنَ جَلْدَةً وَّلَا تَقْبَلُوْا لَهُمْ
شَهَادَةً اَبَدًا ۚ وَاُولٰٓئِكَ هُمُ الْفٰسِقُوْنَ ۝ اِلَّا الَّذِيْنَ
تَابُوْا مِنْۢ بَعْدِ ذٰلِكَ وَاَصْلَحُوْا ۚ فَاِنَّ اللّٰهَ غَفُوْرٌ

తీసుకురాలేకపోతే, వారిని ఎనభై కొరడా దెబ్బలు కొట్టండి. ఇక ముందు ఎన్నడూ వారి సాక్ష్యాన్ని తీసుకోకండి. వీరే పరమ దుర్మార్గులు. 5. అయితే దీని తర్వాత పశ్చాత్తాపపడి, తమను తాము సంస్కరించుకునేవారు తప్ప. నిస్సందేహంగా అల్లాహ్ క్షమించేవాడు, కరుణించేవాడు. 6. ఎవరైనా తమ భార్యలపై నిందమోపి, వారిద్దరు తప్ప ఇతరులెవ్వరూ సాక్షులుగా లేని పక్షంలో, వారిలో ఒక వ్యక్తి నాలుగుసార్లు అల్లాహ్‌పై ప్రమాణం చేసి నిందారోపణ సత్యమని సాక్ష్యం ఇవ్వాలి. 7. అయిదవసారి ఒక వేళ తాను అసత్యం పలికితే తనపై అల్లాహ్ శాపం అవతరించుగాక! అని అనాలి. 8. భార్య శిక్ష నుండి తప్పించుకోవాలంటే, ఆమె నాలుగుసార్లు అల్లాహ్‌పై ప్రమాణం చేసి, ఈ వ్యక్తి అసత్యం పలుకుతున్నాడు అని సాక్ష్యం ఇవ్వాలి. 9. ఐదవసారి అతడు సత్యవంతుడే అయితే తనపై అల్లాహ్ ఆగ్రహం అవతరించుగాక అని అనాలి. 10. ఒకవేళ అల్లాహ్ దయ, కరుణ మీపై లేకపోయినట్లయితే ఇది చాలా చిక్కు ప్రశ్నే. నిస్సందేహంగా అల్లాహ్ పశ్చాత్తాపం అంగీకరించేవాడు, వివేకవంతుడును. 11. ఈ అపనిందను కల్పించి తీసుకు వచ్చిన కొందరు మీలోనివారే. దీన్ని మీరు మీ పట్ల కీడుగా భావించకండి. ఇది మీకోసం మేలైనదే. ఎవరు ఎంత పాపం చేశారో అంతే పాపం పొందుతారు. ఇందులో ప్రధాన పాత్ర వహించిన వ్యక్తికి ఘోరమైన శిక్షే పడుతుంది. 12. దాన్ని గురించి విన్నప్పుడే మీ విశ్వాస స్త్రీలు, పురుషులు తమను గురించి మంచి అభిప్రాయాన్ని ఎందుకు అవలంభించలేదు? ఇది ఘోరమైన అపనింద అని ఎందుకు ఖండించలేదు. 13. వారు నలుగురు సాక్షులను ఎందుకు తీసుకు రాలేదు? వారు సాక్షులను తీసుకురాలేదు కాబట్టి, అల్లాహ్ వద్ద వారే అసత్యవాదులు. 14. ప్రపంచంలోనూ, పరలోకంలోనూ, మీపై అల్లాహ్ అనుగ్రహం, కారుణ్యం లేకపోతే మీరు ఏ విషయాలలోనైతే చిక్కుకున్నారో వాటి దృష్ట్యా ఒక పెద్ద శిక్షే మిమ్మల్ని ఆవరించి ఉండేది. 15. అప్పుడు మీ నాలుకలు ఈ అసత్యాన్ని వరుసగా అందుకుంటూపోయాయి. మీరు మీ నోటితో మీకు తెలియని విషయాల్ని పలుకుతూ

رَّحِيمٌ ۝ وَالَّذِينَ يَرْمُونَ أَزْوَاجَهُمْ وَلَمْ يَكُن لَّهُمْ
شُهَدَآءُ إِلَّآ أَنفُسُهُمْ فَشَهَادَةُ أَحَدِهِمْ أَرْبَعُ شَهَٰدَٰتٍۭ
بِاللَّهِ ۙ إِنَّهُۥ لَمِنَ الصَّٰدِقِينَ ۝ وَالْخَٰمِسَةُ أَنَّ لَعْنَتَ
اللَّهِ عَلَيْهِ إِن كَانَ مِنَ الْكَٰذِبِينَ ۝ وَيَدْرَؤُا عَنْهَا
الْعَذَابَ أَن تَشْهَدَ أَرْبَعَ شَهَٰدَٰتٍۭ بِاللَّهِ ۙ إِنَّهُۥ لَمِنَ
الْكَٰذِبِينَ ۝ وَالْخَٰمِسَةَ أَنَّ غَضَبَ اللَّهِ عَلَيْهَآ إِن
كَانَ مِنَ الصَّٰدِقِينَ ۝ وَلَوْلَا فَضْلُ اللَّهِ عَلَيْكُمْ وَ
رَحْمَتُهُۥ وَأَنَّ اللَّهَ تَوَّابٌ حَكِيمٌ ۝ إِنَّ الَّذِينَ جَآءُو
بِالْإِفْكِ عُصْبَةٌ مِّنكُمْ ۚ لَا تَحْسَبُوهُ شَرًّا لَّكُم ۖ بَلْ هُوَ
خَيْرٌ لَّكُمْ ۚ لِكُلِّ امْرِئٍ مِّنْهُم مَّا اكْتَسَبَ مِنَ الْإِثْمِ ۚ
وَالَّذِى تَوَلَّىٰ كِبْرَهُۥ مِنْهُمْ لَهُۥ عَذَابٌ عَظِيمٌ ۝
لَّوْلَآ إِذْ سَمِعْتُمُوهُ ظَنَّ الْمُؤْمِنُونَ وَالْمُؤْمِنَٰتُ بِأَنفُسِهِمْ
خَيْرًا وَقَالُوا هَٰذَآ إِفْكٌ مُّبِينٌ ۝ لَّوْلَا جَآءُو
عَلَيْهِ بِأَرْبَعَةِ شُهَدَآءَ ۚ فَإِذْ لَمْ يَأْتُوا بِالشُّهَدَآءِ
فَأُولَٰٓئِكَ عِندَ اللَّهِ هُمُ الْكَٰذِبُونَ ۝ وَلَوْلَا فَضْلُ اللَّهِ
عَلَيْكُمْ وَرَحْمَتُهُۥ فِى الدُّنْيَا وَالْءَاخِرَةِ لَمَسَّكُمْ فِى مَآ
أَفَضْتُمْ فِيهِ عَذَابٌ عَظِيمٌ ۝ إِذْ تَلَقَّوْنَهُۥ بِأَلْسِنَتِكُمْ وَ
تَقُولُونَ بِأَفْوَاهِكُم مَّا لَيْسَ لَكُم بِهِۦ عِلْمٌ وَتَحْسَبُونَهُۥ
هَيِّنًا ۖ وَهُوَ عِندَ اللَّهِ عَظِيمٌ ۝

وَلَوْلَآ اِذْ سَمِعْتُمُوْهُ
قُلْتُمْ مَّا يَكُوْنُ لَنَآ اَنْ نَّتَكَلَّمَ بِهٰذَا ۤ سُبْحٰنَكَ هٰذَا
بُهْتَانٌ عَظِيْمٌ ﴿١٦﴾ يَعِظُكُمُ اللّٰهُ اَنْ تَعُوْدُوْا لِمِثْلِهٖٓ اَبَدًا
اِنْ كُنْتُمْ مُّؤْمِنِيْنَ ﴿١٧﴾ وَيُبَيِّنُ اللّٰهُ لَكُمُ الْاٰيٰتِ ۗ وَاللّٰهُ
عَلِيْمٌ حَكِيْمٌ ﴿١٨﴾ اِنَّ الَّذِيْنَ يُحِبُّوْنَ اَنْ تَشِيْعَ الْفَاحِشَةُ
فِي الَّذِيْنَ اٰمَنُوْا لَهُمْ عَذَابٌ اَلِيْمٌ ۙ فِي الدُّنْيَا وَالْاٰخِرَةِ ۗ
وَاللّٰهُ يَعْلَمُ وَاَنْتُمْ لَا تَعْلَمُوْنَ ﴿١٩﴾ وَلَوْلَا فَضْلُ اللّٰهِ
عَلَيْكُمْ وَرَحْمَتُهٗ وَاَنَّ اللّٰهَ رَءُوْفٌ رَّحِيْمٌ ﴿٢٠﴾ يٰٓاَيُّهَا
الَّذِيْنَ اٰمَنُوْا لَا تَتَّبِعُوْا خُطُوٰتِ الشَّيْطٰنِ ۗ وَمَنْ يَّتَّبِعْ

పోయారు. మీరు దానిని చాలా తేలికగా భావించారు. కాని అల్లాహ్ దృష్టిలో అది ఎంతో పెద్ద విషయం. 16. దాన్ని వినగానే మీరు, "ఇటువంటి మాటను మేము అనటం మాకు తగదు. అల్లాహ్ పరిశుద్ధుడు. ఇది మహాఘోరమైన అపనింద" అని ఎందుకు అనలేదు. 17. మీరు విశ్వాసులే అయితే, ఇక ముందు ఎన్నడూ ఇలాంటి చేష్టలకు పాల్పడకూడదని అల్లాహ్ మీకు హితబోధ చేస్తున్నాడు. 18. అల్లాహ్ మీకు స్పష్టమైన సూచనలను ఇస్తున్నాడు. అల్లాహ్ సర్వజ్ఞాని, వివేక సంపన్నుడూను. 19. విశ్వాసుల్లో అశ్లీలత వ్యాపించాలని కోరేవారు, ప్రపంచంలోనూ, పరలోకంలోనూ వ్యథా భరితమైన శిక్షకు అర్హులు. అల్లాహ్‌కే తెలుసు, మీకు తెలియదు. 20. ఒకవేళ అల్లాహ్ అనుగ్రహం, కారుణ్యం మీపై లేకపోతే దీని ఫలితం దారుణంగా ఉండేది. అల్లాహ్ క్షమించేవాడూ, కరుణించేవాడూను.

## 1-20 వ్యాఖ్యానం:

1.- అంటే ఈ సూరె నూర్‌ను మేమే అవతరింపజేశాము. ఈ ఆదేశాలను పాలించడం విధిగా చేశాము. ఇందులో లాభం వారిదే. వారు గ్రహించాలని స్పష్టంగా వివరించాము. (తఫ్సీర్ సనాయి). నూర్, అహ్‌జాబ్, నిసా సూరాలలో స్త్రీల ప్రత్యేక సమస్యలు, సామాజిక జీవితానికి సంబంధించిన ముఖ్యమైన వివరాలు పేర్కొనబడ్డాయి. (అహ్‌సనుల్‌బయాన్)

2.- సూరే నిసాలో తాత్కాలికంగా వ్యభిచార శిక్ష నిర్ణయమైంది. అంటే వారిని ఇళ్ళలో బంధించి ఉంచమని ఆదేశించబడింది. సూరే నూర్‌లో శాశ్వత పరిష్కారాన్ని నిర్ణయించడం జరిగింది. వ్యభిచార స్త్రీ పురుషులకు శిక్ష నిర్ణయించబడింది. పెళ్ళికాని యువకులు, కన్యలకు 100 కొరడా దెబ్బలు మరియు వివాహితులకు 100 కొరడా దెబ్బలు, రాళ్ళతో కొట్టి చంపివేయడం. (ముస్లిం). అంటే వారిని కనికరించి వదలివేయటం, శిక్ష తగ్గించటం మొదలైన వాటికి ఏమాత్రం పాల్పడరాదు. వారిని కనికరించటం కంటే వారి నుండి ఇతరులంతా గుణపాఠం నేర్చుకోవటమే చాలా ముఖ్యమైన విషయం. అల్లాహ్‌కంటే కరుణామయుడు ఎవరూ లేరు. (అహ్‌సనుల్‌బయాన్)

3.- వ్యభిచార స్త్రీ, వ్యభిచార పురుషుడినే కోరుకుంటుంది. వ్యభిచార పురుషుడు వ్యభిచార స్త్రీనే కోరుకుంటాడు. ఈనాడు సమాజంలో వ్యభిచారం తన జన్మహక్కుగా భావించడం జరుగుతుంది. విశ్వాసులకు వ్యభిచారం నిషేధించడం జరిగింది. అదే విధంగా విశ్వాస స్త్రీ పురుషులకు వ్యభిచార స్త్రీ పురుషులు నిషేధించబడ్డారు. (తఫ్సీర్‌ఇబ్నెకసీర్)

4.- ఈ వాక్యంలో వ్యభిచార నిందను గూర్చి పేర్కొనడం జరిగింది. ఎవరైనా స్త్రీ పురుషులపై వ్యభిచార నింద మోపితే వారు నలుగురు సాక్షులను తీసుకురావాలి. తీసుకువస్తే సరి, లేదు 80 కొరడా దెబ్బలు తింటాడు. ఇక ముందు వారిసాక్ష్యం కూడా పనికిరాదు. (తైసీరుర్రహ్మాన్)

5.- అయితే పశ్చాత్తాపం చెంది తన్ను తాను సరిదిద్దుకుంటే అల్లాహ్ మహాకరుణామయుడు. (తైసీరుర్రహ్మాన్)

6.- హిలాల్ బిన్ ఉమయ్యహ్ తన భార్యపై వ్యభిచార నింద మోపాడు. అప్పుడు ప్రవక్త (స) సాక్ష్యులు తెమ్మని లేదా 80 కొరడా దెబ్బలు తింటావని తెలియపరిచారు. అప్పుడతను నేను సత్యవంతుడ్ని అల్లాహ్‌యే ఈ

సమస్యను పరిష్కరిస్తాడని అన్నారు. అప్పుడు జిబ్రయీల్ ఈ వాక్యం తీసుకొని వచ్చారు. (తైసీరుల్ఖుర్ఆన్)

8.- ఎందుకంటే ఏ భర్త అయినా అనవసరంగా తన భార్యపై ఇంత పెద్ద అపనింద వేయడు. అలా జరిగిందని గట్టి నమ్మకం ఉంటేనే నిందమోపుతాడు. అంటే అసత్యం పలికితే దైవాగ్రహానికి గురికాక తప్పదు. (తఫ్సీర్ఇబ్నెకసీర్)

10.- అల్లాహ్(త) ప్రజలపై ఎంత దయామయుడో తెలపటం జరిగింది. అందువల్లే వారికి ఎంతో సులభతరమైన జీవన విధానాన్ని ఏర్పాటు చేశాడు. ప్రతి సునిత విషయాన్ని గురించి పరిష్కారం, మార్గం స్పష్టపరిచాడు. ఇస్లాంలో ప్రతి విషయానికి పరిష్కారం ఉంది. (తఫ్సీర్ఇబ్నెకసీర్)

11.- అంటే సత్యాసత్యాలు తెలియకుండా ఎవరూ, ఏమిటీ అని చూడకుండా విన్న విషయాలను ప్రచారం చేస్తూ పోయినవారు తాము చేసిన దానికి తగిన శిక్ష అనుభవిస్తారు. అయితే దీనివల్ల మీకు నష్టమేమీ కలుగలేదు. లాభమే కలుగుతుంది. (తఫ్సీర్సనాయి)

**ఇఫ్క్ సంఘటన:** కపటాచారులు ఆయిషహ్ (ర)పై ఘోరమైన అపనిందను మోపారు. కాని అల్లాహ్ (త) ఆయిషహ్ (ర)ను గురించి వాక్యాలు అవతరింపజేసి ఆమె శీలవతి అని, సద్గుణవతి అని ప్రకటించాడు. పర్దా ఆదేశం తర్వాత బనీ ముస్తలిఖ్ నుండి తిరుగు ప్రయాణంలో ప్రవక్త (స), అనుచరులు మదీనాకు సమీపంలో ఒకచోట ఆగారు. అక్కడి నుండి బయలుదేరినప్పుడు వాహనంపై ఆయిషహ్ (ర) లేదు. కాని ఈ విషయాన్ని ఎవరూ గుర్తించలేదు. ఇటు ఆయిషహ్(ర) తన హారం వెదకడంలో దూరంగా వెళ్ళిపోయారు. తిరిగి వచ్చి చూస్తే ఎవరూ కనబడలేదు. కొంత సేపటికి సఫ్వాన్ బిన్ ముఅత్తిల్ వచ్చారు. వీరు ఏవైనా వస్తువులు వెనుక ఉండిపోతే వాటిని తీసుకు వచ్చేవారు. ఆయిషహ్ (ర)ను గుర్తించి ఆశ్చర్యపోయారు. ఆమెను తన ఒంటెపై కూర్చోబెట్టి ఒంటె కళ్ళాన్ని పట్టుకొని కాలి నడకనే తమ వారిని కలిశారు. కపటాచారులు దీన్ని సువర్ణావకాశంగా భావించి వారిద్దరి మధ్య సంబంధాన్ని అంటగట్టారు. కొందరు విశ్వాసులు కూడా వీరి పుకార్లకు గురియ్యారు. ప్రవక్త (స) ఇంచుమించు నెల వరకు ఆందోళనకు గురయ్యారు. ఈ వాక్యాలో ఈ సంఘటన గురించే పేర్కొనబడింది. (అహ్సనుల్బయాన్)

12.- ఓ ముస్లిములారా! మీరు దీనికి పాల్పడనప్పటికీ, దీన్ని వ్యాపింపజేయనప్పటికీ అపరాధానికి పాల్పడ్డారు. దీన్ని వెనువెంటనే ముస్లిం స్త్రీలు పురుషులు ఎందుకు దీన్ని తమ పట్ల మంచిగా భావించలేదు? దాన్ని ఖండించనూ లేదు, అపనిందగా భావించనూలేదు. (తఫ్సీర్సనాయి)

13.-ఈ వాక్యంలో ముస్లిములకు ధార్మిక ఆదేశం ఇవ్వబడింది. అబ్దుల్లాహ్ బిన్ ఉబయ్ ఇలా అన్నప్పుడు ముస్లిములు దాన్ని ఖండించి ఉండవలసింది, అపనిందగా అభ్యంతరం చెప్పవలసింది. వాడిని నలుగురు సాక్షులను తెమ్మని కోరవలసింది. అప్పుడువాడు, నలుగురు సాక్షులను తేలేక 80 కొరడా దెబ్బల శిక్షకు గురిఅయ్యేవాడు. కాని ముస్లిములు అలా చేయలేదు. ఈ వాక్యంలో ముస్లిములను చీవాట్లు పెట్టటం జరిగింది. ముస్లిములు ఇలాంటి సంఘటనలను ఖండించాలి. ముస్లిం సమాజంలోని ఇటువంటి చెడు వ్యాప్తిని నిరోధించాలి. (తైసీరుర్రహ్మాన్)

14.- మీరు చేసిన ఈ అపరాధానికి మీకు దైవశిక్ష తప్పనిసరి అయ్యేది. కాని అల్లాహ్ కారుణ్యామూర్తి గనుక మిమ్మల్ని క్షమించి వేశాడు అని హెచ్చరించబడింది. (తైసీరుర్రహ్మాన్) (తఫ్సీర్ఇబ్నెకసీర్)

15.- అబూ హురైరహ్ ఉల్లేఖనం: ప్రవక్త (స) ఇలా ప్రవచించారు. "ఒక వ్యక్తి అసత్యవాది అనడానికి విన్న ప్రతి విషయాన్ని ఇతరులకు తెలియజేయటమే చాలు." (తైసీరుల్ఖుర్ఆన్)

16.- ఇలా అనటం కూడా మాకు తగదు అని, ఇది చాలా ఘోరమైన నిందారోపణ అని చెప్పి ఉండవలసింది. అందువల్లే మాలిక్ (ర) ఆయిషహ్ (ర) పట్ల అసభ్యకరంగా పలికే వ్యక్తి ఖుర్ఆన్, హదీసులకు వ్యతిరేకతకు

పాల్పడ్డాడు అని అభిప్రాయపడ్డారు. (అయ్సరుత్తఫాసీర్), (అహ్సనుల్ బయాన్)

17.- ముస్లిములు తమ వ్యక్తిగత, సామాజిక జీవితాన్ని ఇస్లామీయ ఆదేశాలకు, నియమాలకు, నిబంధనలకు సద్గుణాలకు అనుగుణంగా గడపాలి అని హితబోధ చేయబడింది. (తైసీరుర్రహ్మాన్)

18.- ఈ వాక్యంలో ముస్లిములకు నైతికవిలువల పట్ల గుచ్చి చెప్పబడింది. ముస్లిం సమాజంలో ఒక వ్యక్తి చెడును వింటే, దాన్ని ప్రజల ముందు చెప్పకూడదు. ఎందుకంటే ముస్లిముల్లోని కపటాకారులు, విశ్వాస బలహీనులు దీన్ని మంచి అవకాశంగా భావించి సమాజాన్ని పుకార్లకు గురిచేస్తారు. (తైసీరుర్రహ్మాన్)

19.- ఫాహిష : అంటే అశ్లీలం, నగ్నత్వం, వ్యభిచారం గురించి మాట్లాడే ప్రతి వ్యక్తికీ వర్తిస్తుంది. (తైసీరుల్ఖుర్ఆన్) ముస్లిముల్లో అశ్లీలత వ్యాపించాలని కోరేవారు, వ్యాపింపజేసేవారు ఉభయ లోకాల్లోనూ దైవశిక్షకు అర్హులు. (తఫ్సీరేసనాయి)

20.- మానవుడు పాపాలకు, నీచకార్యాలకు, అశ్లీలతకు దూరంగా ఉండటం కూడా అల్లాహ్ అనుగ్రహమే. అందువల్ల అల్లాహ్కు కృతజ్ఞులై ఉండాలి. (తైసీరుల్ఖుర్ఆన్)

---

## 21-34 అనువాదం:

21. ఓ విశ్వాసులారా! షైతాను అడుగుజాడలను అనుసరించకండి. షైతాన్ అడుగుజాడలను అనుసరించేవారిని వాడు అశ్లీలతను, పాపకార్యాలను గురించే ఆజ్ఞాపిస్తాడు. ఒకవేళ అల్లాహ్ అనుగ్రహం, కారుణ్యం మీపై లేకపోతే మీలో ఎవరూ పరిశుద్ధుడు కాలేడు. అయితే అల్లాహ్యే తాను కోరినవారిని పరిశుద్ధులుగా చేస్తాడు. అల్లాహ్ అన్ని వినేవాడు. అన్ని తెలిసినవాడూను. 22. మీలోని గొప్పవారు, స్థితిపరులు తమ బంధువులకూ, పేదలకూ, అల్లాహ్ మార్గంలో వలస వచ్చిన ప్రజలకూ, సహాయం చేయకూడదని ప్రమాణం చేయరాదు. వారిని క్షమించాలి. వారి వారి తప్పుల్ని మన్నించాలి. అల్లాహ్ మిమ్మల్ని క్షమించాలని మీరు కోరుకోరా? అల్లాహ్ మాత్రం క్షమించేవాడు, కరుణించేవాడూను. 23. విశ్వాసుల్లో శీలవతులు, అమాయకులయిన స్త్రీలపై అభాండాలు వినేవారు ప్రపంచంలోనూ, పరలోకంలోనూ శపించబడ్డారు. వారికి ఘోరమైన శిక్షే పడుతుంది. 24. ఆరోజు వారి నోళ్ళు, వారి చేతులూ; వారి కాళ్ళూ వారు చేస్తూ ఉండిన దానికి వ్యతిరేకంగా సాక్ష్యం ఇస్తాయి. 25. ఆరోజు అల్లాహ్ వారికి పరిపూర్ణ ప్రతిఫలాన్ని ఇస్తాడు. అంతేకాక అల్లాహ్యే గొప్ప సత్యమని వారికి తెలిసిపోతుంది. 26. అపరిశుద్ధ స్త్రీలు అపరిశుద్ధ పురుషుల కొరకు, అపరిశుద్ధ పురుషులు అపరిశుద్ధ స్త్రీల కొరకే. పరిశుద్ధ స్త్రీలు పరిశుద్ధ పురుషుల కొరకు,

خُطُوٰتِ الشَّيْطٰنِ فَاِنَّهٗ يَاْمُرُ بِالْفَحْشَآءِ وَالْمُنْكَرِ ؕ
وَلَوْلَا فَضْلُ اللّٰهِ عَلَيْكُمْ وَرَحْمَتُهٗ مَا زَكٰى مِنْكُمْ مِّنْ
اَحَدٍ اَبَدًا ۙ وَّلٰكِنَّ اللّٰهَ يُزَكِّيْ مَنْ يَّشَآءُ ؕ وَاللّٰهُ سَمِيْعٌ
عَلِيْمٌ ۝ وَلَا يَاْتَلِ اُولُوا الْفَضْلِ مِنْكُمْ وَالسَّعَةِ اَنْ
يُّؤْتُوْٓا اُولِي الْقُرْبٰى وَالْمَسٰكِيْنَ وَالْمُهٰجِرِيْنَ فِيْ
سَبِيْلِ اللّٰهِ ۖ وَلْيَعْفُوْا وَلْيَصْفَحُوْا ؕ اَلَا تُحِبُّوْنَ اَنْ يَّغْفِرَ
اللّٰهُ لَكُمْ ؕ وَاللّٰهُ غَفُوْرٌ رَّحِيْمٌ ۝ اِنَّ الَّذِيْنَ يَرْمُوْنَ
الْمُحْصَنٰتِ الْغٰفِلٰتِ الْمُؤْمِنٰتِ لُعِنُوْا فِي الدُّنْيَا وَالْاٰخِرَةِ
وَلَهُمْ عَذَابٌ عَظِيْمٌ ۝ يَّوْمَ تَشْهَدُ عَلَيْهِمْ اَلْسِنَتُهُمْ
وَاَيْدِيْهِمْ وَاَرْجُلُهُمْ بِمَا كَانُوْا يَعْمَلُوْنَ ۝ يَوْمَئِذٍ
يُّوَفِّيْهِمُ اللّٰهُ دِيْنَهُمُ الْحَقَّ وَيَعْلَمُوْنَ اَنَّ اللّٰهَ هُوَ
الْحَقُّ الْمُبِيْنُ ۝ اَلْخَبِيْثٰتُ لِلْخَبِيْثِيْنَ وَالْخَبِيْثُوْنَ
لِلْخَبِيْثٰتِ ۚ وَالطَّيِّبٰتُ لِلطَّيِّبِيْنَ وَالطَّيِّبُوْنَ لِلطَّيِّبٰتِ ۚ
اُولٰٓئِكَ مُبَرَّءُوْنَ مِمَّا يَقُوْلُوْنَ ؕ لَهُمْ مَّغْفِرَةٌ وَّرِزْقٌ
كَرِيْمٌ ۝ يٰٓاَيُّهَا الَّذِيْنَ اٰمَنُوْا لَا تَدْخُلُوْا بُيُوْتًا غَيْرَ

పరిశుద్ధ పురుషులు పరిశుద్ధ స్త్రీల కొరకే. మోప బడుతున్న నిందల నుండి వారు పవిత్రులు. వారి కొరకు క్షమాభిక్ష గౌరవ ప్రదమైన ఉపాధి ఉన్నాయి. 27. ఓ విశ్వాసులారా! మీ ఇళ్ళల్లోకి తప్ప ఇతరుల ఇళ్ళల్లోకి వారి అంగీకారం పొందనంతవరకు, వారికి సలామ్ చేయనంతవరకు ప్రవేశించకండి. మీరు అవలంభించ దానికి ఈ పద్ధతి మీకు ఎంతో ఉత్తమమైనది. 28. ఒకవేళ అక్కడ మీరు ఎవరినీ పొందకపోతే, మీకు అనుమతి ఇవ్వబడే వరకు ప్రవేశించకూడదు. ఒకవేళ మిమ్మల్ని తిరిగి వెళ్ళవలసిందిగా కోరితే తిరిగి వెళ్ళి పొండి. ఇది మీకు ఎంతో శ్రేయస్కరమైనది. మీరు ఏమి చేసినా అల్లాహ్‌కు బాగా తెలుస్తూనే ఉంటుంది. 29. అయితే ఎవరూ నివసించనటువంటి ఇళ్ళల్లో మీకు లాభదాయకమైన ఏదైనా ఉంటే ప్రవేశించటంలో తప్పు లేదు. మీ బహిరంగ, రహస్య విషయాలు అల్లాహ్‌కు బాగా తెలుసు. 30. ఓ ప్రవక్తా! విశ్వాసులకు తమ చూపులను క్రిందికి మరల్చమని, తమ మర్మాంగాలను కాపాడుకోమని హితబోధ చేయండి. ఇది వారికి ఎంతో శ్రేయస్కరమైనది. నిస్సందేహంగా వారు చేసేదంతా అల్లాహ్‌కు బాగా తెలుసు. 31. విశ్వసించిన మహిళలకు తమ చూపులను కాపాడుకోమని, తమ మర్మాంగాలను రక్షించుకోమని, తమ అలంకరణలను ప్రదర్శించ వలదని చెప్పు. అయితే దానంతట అది కనిపించేది తప్ప. తమ వక్ష స్థలాలను ఓణీలతో కప్పుకోవాలని, తమ అలంకరణలను వీరి ముందు తప్ప మరెవరి ముందూ ప్రదర్శించకూడదని. భర్త, తండ్రి, భర్తల తండ్రులు, తమ కుమారులు, భర్తల కుమారులు, అన్నదమ్ములు, అన్నదమ్ముల కుమారులు, అక్కాచెల్లెళ్ళ కుమారులు, తమతో కలసిమెలసి ఉండే స్త్రీలు, తమ స్త్రీ పురుష బానిసలు, వేరే ఏ ఉద్దేశ్యమూ లేని పురుష సేవకులు, స్త్రీల గుప్త విషయాలను గురించి తెలియని బాలురు, తమ గుప్త అలంకరణలను ప్రజలకు తెలిసేలా తమ కాళ్ళను నేలపై కొడుతూ నడవరాదని కూడా వారితో చెప్పు. విశ్వసించిన ప్రజలారా! అంతా కలసికట్టుగా అల్లాహ్ వైపునకు మరలి క్షమాభిక్ష వేడుకోండి. మీకూ సాఫల్యం కలుగుతుంది.

بُيُوتِكُمْ حَتَّىٰ تَسْتَأْنِسُوا وَتُسَلِّمُوا عَلَىٰ أَهْلِهَا ذَٰلِكُمْ
خَيْرٌ لَّكُمْ لَعَلَّكُمْ تَذَكَّرُونَ ۝ فَإِن لَّمْ تَجِدُوا فِيهَا
أَحَدًا فَلَا تَدْخُلُوهَا حَتَّىٰ يُؤْذَنَ لَكُمْ وَإِن قِيلَ
لَكُمُ ارْجِعُوا فَارْجِعُوا هُوَ أَزْكَىٰ لَكُمْ وَاللَّهُ بِمَا
تَعْمَلُونَ عَلِيمٌ ۝ لَّيْسَ عَلَيْكُمْ جُنَاحٌ أَن تَدْخُلُوا
بُيُوتًا غَيْرَ مَسْكُونَةٍ فِيهَا مَتَاعٌ لَّكُمْ وَاللَّهُ يَعْلَمُ مَا
تُبْدُونَ وَمَا تَكْتُمُونَ ۝ قُل لِّلْمُؤْمِنِينَ يَغُضُّوا
مِنْ أَبْصَارِهِمْ وَيَحْفَظُوا فُرُوجَهُمْ ذَٰلِكَ أَزْكَىٰ
لَهُمْ إِنَّ اللَّهَ خَبِيرٌ بِمَا يَصْنَعُونَ ۝ وَقُل لِّلْمُؤْمِنَاتِ
يَغْضُضْنَ مِنْ أَبْصَارِهِنَّ وَيَحْفَظْنَ فُرُوجَهُنَّ
وَلَا يُبْدِينَ زِينَتَهُنَّ إِلَّا مَا ظَهَرَ مِنْهَا وَلْيَضْرِبْنَ
بِخُمُرِهِنَّ عَلَىٰ جُيُوبِهِنَّ وَلَا يُبْدِينَ زِينَتَهُنَّ
إِلَّا لِبُعُولَتِهِنَّ أَوْ آبَائِهِنَّ أَوْ آبَاءِ بُعُولَتِهِنَّ أَوْ
أَبْنَائِهِنَّ أَوْ أَبْنَاءِ بُعُولَتِهِنَّ أَوْ إِخْوَانِهِنَّ أَوْ
بَنِي إِخْوَانِهِنَّ أَوْ بَنِي أَخَوَاتِهِنَّ أَوْ نِسَائِهِنَّ أَوْ مَا
مَلَكَتْ أَيْمَانُهُنَّ أَوِ التَّابِعِينَ غَيْرِ أُولِي الْإِرْبَةِ
مِنَ الرِّجَالِ أَوِ الطِّفْلِ الَّذِينَ لَمْ يَظْهَرُوا عَلَىٰ عَوْرَاتِ
النِّسَاءِ وَلَا يَضْرِبْنَ بِأَرْجُلِهِنَّ لِيُعْلَمَ مَا يُخْفِينَ مِن
زِينَتِهِنَّ وَتُوبُوا إِلَى اللَّهِ جَمِيعًا أَيُّهَ الْمُؤْمِنُونَ
لَعَلَّكُمْ تُفْلِحُونَ ۝

وَاَنۡكِحُوا الۡاَيَامٰى مِنۡكُمۡ وَالصّٰلِحِيۡنَ
مِنۡ عِبَادِكُمۡ وَاِمَآئِكُمۡ ؕ اِنۡ يَّكُوۡنُوۡا فُقَرَآءَ يُغۡنِهِمُ
اللّٰهُ مِنۡ فَضۡلِهٖ ؕ وَاللّٰهُ وَاسِعٌ عَلِيۡمٌ ۝ وَلۡيَسۡتَعۡفِفِ
الَّذِيۡنَ لَا يَجِدُوۡنَ نِكَاحًا حَتّٰى يُغۡنِيَهُمُ اللّٰهُ مِنۡ
فَضۡلِهٖ ؕ وَالَّذِيۡنَ يَبۡتَغُوۡنَ الۡكِتٰبَ مِمَّا مَلَكَتۡ
اَيۡمَانُكُمۡ فَكَاتِبُوۡهُمۡ اِنۡ عَلِمۡتُمۡ فِيۡهِمۡ خَيۡرًا ۖ وَّاٰتُوۡهُمۡ
مِّنۡ مَّالِ اللّٰهِ الَّذِىۡۤ اٰتٰٮكُمۡ ؕ وَلَا تُكۡرِهُوۡا فَتَيٰتِكُمۡ
عَلَى الۡبِغَآءِ اِنۡ اَرَدۡنَ تَحَصُّنًا لِّتَبۡتَغُوۡا عَرَضَ الۡحَيٰوةِ
الدُّنۡيَا ؕ وَمَنۡ يُّكۡرِهْهُّنَّ فَاِنَّ اللّٰهَ مِنۡۢ بَعۡدِ اِكۡرَاهِهِنَّ
غَفُوۡرٌ رَّحِيۡمٌ ۝ وَلَقَدۡ اَنۡزَلۡنَاۤ اِلَيۡكُمۡ اٰيٰتٍ مُّبَيِّنٰتٍ
وَّمَثَلًا مِّنَ الَّذِيۡنَ خَلَوۡا مِنۡ قَبۡلِكُمۡ وَمَوۡعِظَةً
لِّلۡمُتَّقِيۡنَ ۝

32. మీలో ఒంటరిగా ఉన్న వారికి, స్త్రీ, పురుష బానిసలలో గుణవంతులకు వివాహాలు చేసి వేయండి. ఒక వేళ వారు పేదవారైతే అల్లాహ్ తన అనుగ్రహంతో వారిని సంపన్నులుగా చేసివేస్తాడు. అల్లాహ్ అంతులేని వనరులు, సర్వజ్ఞానమూ కలిగివున్నవాడు. 33. ఇంకా వివాహం అవనివారు శీలశుద్ధతను పాటించాలి. అల్లాహ్ తన అనుగ్రహం ద్వారా వారికి సుఖాలు ప్రసాదించే వరకు. మీ అధీనంలో ఉన్నవారు ఒప్పందం కొరకు విజ్ఞప్తి చేస్తే, వారు మంచివారుగా మీరు గ్రహిస్తే వారితో ఒప్పందం కుదుర్చుకోండి. మీకు అల్లాహ్ ఇచ్చిన ధనం నుండి మీరు వారికి ఇవ్వండి. మీ ప్రాపంచిక ప్రయోజనాల నిమిత్తం మీకు సేవ చేసే స్త్రీలను వేశ్యవృత్తికై బలవంతం చేయకండి. ఎవరైనా వారిని బలవంతంగా వారిపై వత్తిడి చేస్తే ఆ తరువాత అల్లాహ్ వారిని క్షమించేవాడు, కరుణించేవాడూను. 34. మేము స్పష్టమైన మార్గదర్శకత్వాన్నిచ్చే వాక్యాలను మీ వద్దకు దింపాము. మరియు పూర్వపు జాతుల గుణపాఠం నేర్పే ఉదాహరణలను కూడా మేము మీముందుకు దింపాము. భయ భక్తులు గలవారికి తగిన ఉపదేశాలను కూడా మేము చేశాము.

---

## వాక్యాల సంబంధం:

వెనుకటి వాక్యాల్లో ఘోర అపనింద ఇఫ్కను గురించి పేర్కొనడం జరిగింది. కొందరు కపటాకారులు ఆయిషహ్ (ర) శీలాన్ని శంకించారు. ఆమెను పుకార్లకు గురిచేశారు. కొందరు ముస్లిములు కూడా తెలియకుండానే వారితో కలసిపోయారు.

## 21-34. వ్యాఖ్యానం:

21.- షైతాన్ అడుగుజాడలను అనుసరించవద్దని హెచ్చరించడం జరిగింది. ఎందుకంటే షైతాన్ ఎప్పుడూ పాపకార్యాలనే ఆదేశిస్తాడు. ముస్లిముల్లో చెడును వ్యాపించాలనే షైతాన్ ఎల్లప్పుడూ కోరుకుంటాడు. ముస్లిం సమాజం తన నైతిక విలువలను కోల్పోవాలని కోరుకుంటాడు. అదే విధంగా ఈ వాక్యంలో పాపాలకు దూరంగా ఉండటం, సత్కార్యాలు చేయటం కూడా అల్లాహ్ అనుగ్రహమేనని, అందువల్ల ఈ పాపానికి గురికాని వారు అల్లాహ్‌కు కృతజ్ఞులై ఉండాలి. ఎందుకంటే ఆయనే మిమ్మల్ని రక్షించాడు. తాను కోరిన వారిని అల్లాహ్ చెడు నుండి కాపాడి సత్కార్యాలు చేసే భాగ్యం ప్రసాదిస్తాడు. (తైసీరుర్రహ్మాన్)

22.- ఈ సంఘటనలో చిక్కుకున్న వ్యక్తి వలసపోయిన వారిలో ఒకరు. వీరు అబూబకర్(ర)కి బంధుత్వంలో సోదరులు. అందువల్లే అబూబకర్ (ర) వీరిని సంరక్షించేవారు. కాని ఈ సంఘటన తర్వాత అబూబకర్ (ర) ముఖం త్రిప్పుకొని సంరక్షణా బాధ్యతలు వెనక్కి తీసుకున్నారు. ఇక ఎన్నడూ అతని బాధ్యతలు తీసుకోనని ప్రమాణం చేశారు. అప్పుడు ఈ వాక్యం అవతరించబడింది. అంటే మీరెలా అల్లాహ్ మిమ్మల్ని క్షమించాలని కోరుకుంటారో, అదే విధంగా మీరు వారిని క్షమించి వేయండి అని ఆదేశించడం జరిగింది. ఆ తరువాత

అబూబకర్ (రజి) పరిహారం చెల్లించి అతని సంరక్షణా బాధ్యతలు ప్రారంభించారు.
(ఫత్‌హుల్ ఖదీర్, ఇబ్నెకసీర్), (అహ్‌సనుల్‌బయాన్) (తైసీరుర్రహ్మాన్)

23.- అంటే విశ్వాస స్త్రీలపై అపనిందలు మోపటం మహాపాపమని ప్రజలను హెచ్చరించటం జరిగింది. ప్రవక్తల భార్యలు ముస్లిములకు తల్లులు వంటివారు. మరి వారిపై అభాండాలు వేయటం ఎంత పెద్ద పాపం అయి ఉంటుంది. అపనిందకు గురిఅయింది అబూబకర్ (ర) కుమార్తె, ప్రవక్తశ్రీ (స) భార్యామణి. ఈమెను గురించి చెడుగా మాట్లాడేవాడు మార్గభ్రష్టతకు గురిఅవుతాడు. ఇలాంటివారిపై ఉభయ లోకాల్లోనూ అల్లాహ్ శాపం పడుతుంది. అంటే వారిని గురించి చెడుగా మాట్లాడేవారి పశ్చాత్తాపం స్వీకరించబడదు. ప్రవక్త (స) ఇలా ప్రవచించారు: వినాశనాన్ని కొని తెచ్చే ఏడు విషయాలకు దూరంగా ఉండండి. అవి ఏవి అని ప్రశ్నించడం జరిగింది. అప్పుడు ఇలా సెలవిచ్చారు: 1) సాటి కల్పించడం 2) మంత్ర విద్య 3) అన్యాయంగా హత్యచేయటం 4) వడ్డీ 5) అనాధల సొమ్ము స్వాహాచేయుట 6) యుద్ధ మైదానం నుండి వెనుతిరుగుట 7) అమాయక ముస్లిం స్త్రీలపై అభాండాలు వేయుట. అంటే శీలవంతులు, గుణవతులు, చెడునడతకు దూరంగా ఉండేవారు.
(తఫ్‌సీర్‌ఇబ్నెకసీర్) (తైసీరుల్ ఖుర్‌ఆన్)

24.- ఈ వాక్యం గురించి వ్యాఖ్యాన కర్తల మధ్య అభిప్రాయ భేదాలు ఉన్నాయి. ఈ వాక్యం ఆయిషహ్ (ర)పై అపనిందలు మోపినవారికి వర్తిస్తుందని సయీద్ బిన్ జుబైర్ అభిప్రాయ పడుతున్నారు. కాని మరికొందరు ఇది అబ్దుల్లాహ్ బిన్ ఉబియ్ గురించి అవతరించబడిందని అభిప్రాయపడుతున్నారు. మరి కొందరు ఇది ప్రవక్త (స) భార్యల గురించి అవతరించబడిందని, ఇతరులకు వర్తించదని అంటున్నారు. సరైన అభిప్రాయం ఏమిటంటే, ఇది అబ్దుల్లాహ్ బిన్ ఉబయ్‌కి వర్తిస్తుంది. ఇంకా ఇతరులకూ వర్తిస్తుంది.

25.- అపనిందకు పాల్పడిన వ్యక్తి ముస్లిమయితే తగిన శిక్షకు అర్హుడు. ఒకవేళ అవిశ్వాసి అయితే ఉభయ లోకాల్లోనూ అల్లాహ్ శాపానికి గురవుతాడు. ఖుర్‌ఆన్ మరియు హదీసుల్లో దీన్ని గురించి పేర్కొనడం జరిగింది.
(అహ్‌సనుల్‌బయాన్)

26.- అంటే పరిశుద్ధ స్త్రీలు పరిశుద్ధ పురుషులకే తగినవారు. అదే విధంగా అపరిశుద్ధ స్త్రీలు అపరిశుద్ధ పురుషులకే తగినవారు. అంటే అపనిందలువేసేవారు అపరిశుద్ధులని, విశ్వాసులకు వారికీ ఎటువంటి సంబంధం ఉండ కూడదని. స్వర్గం కేవలం విశ్వాసులకే దక్కుతుందని పేర్కొనబడింది. (అహ్‌సనుల్‌బయాన్)

27.- ఈ వాక్యంలో అనుమతిలేనిదే ఇతరుల ఇళ్ళల్లో ప్రవేశించరాదని, దీనివల్ల స్త్రీ, పురుషుల కలయికలు ఉనికిలోనికి వస్తాయని, దీనివల్ల అశ్లీలత చోటుచేసు కుంటుందని పేర్కొనబడింది. అదే విధంగా ఇతరుల ఇండ్లకు వెళ్ళినప్పుడు ముందు సలామ్ చేయాలి. లోపలికి వెళ్ళే అనుమతి లభిస్తే వెళ్ళాలి. లేదా వెనక్కి వచ్చేయాలి.
(తైసీరుర్రహ్మాన్)

28.- ఇతరుల ఇళ్ళకు వెళ్ళినప్పుడు అక్కడ ఎవరూ లేకపోయినా, అనుమతి ఇవ్వబడకపోయినా తిరిగి వచ్చేయాలి. ఎందుకంటే ఏదైనా పని ఉండటం వల్లే అనుమతి లభించలేదని భావించాలి. (అహ్‌సనుల్‌బయాన్)

29.- అంటే సందర్శనా నిమిత్తం ఏర్పాటుచేసే గదులు, ప్రదేశాలు, కార్యాలయాలు అని అర్థం.

30.- అంటే ఇంటిలో నుండి ఎవరైనా రావచ్చు అందువల్ల తన చూపులను క్రిందికి వాల్చి ఉంచాలి. అనవసరంగా తన దృష్టి పరస్త్రీలపై పడకుండా జాగ్రత్తపడాలి. (అహ్‌సనుల్‌బయాన్)

31.- అంటే ముస్లిం స్త్రీలు తమ శరీర అవయవాలను ఇతరుల కళ్ళుపడకుండా కాపాడుకోవాలి. పరపురుషుల కళ్ళు తమపై పడకుండా జాగ్రత్తపడాలి. పరపురుషులు కళ్ళు ఉన్నవారైనా, గ్రుడ్డివారైనా వారి ముందుకు రాకూడదు. ఎందుకంటే అల్లాహ్, ఆయన ప్రవక్త (స) ఆదేశాల విధేయతలోనే వారి సాఫల్యం ఉంది.
(తఫ్‌సీర్‌ఇబ్నెకసీర్)

32. ఈ వాక్యంలో అల్లాహ్ వితంతు వివాహాలను ప్రోత్సహించడం జరిగింది. మీలోని శక్తి ఉన్న యువకులు వివాహం చేసుకోవాలి. దీనివల్ల కోరికలు, మర్మాంగాలు హద్దులు దాటవు. శక్తిలేనివారు అప్పుడప్పుడు ఉపవాసం పాటించాలి. వివాహానికి ధనికులు, పేదలు అనే భేదం లేదు. అల్లాహ్ తలచుకుంటే పేదవారిని ధనికులుగా, ధనికులను పేదవారిగా మార్చగలడు. (తఫ్సీర్ఇబ్నెకసీర్)

33. మీ సేవకుడు మంచివాడై కొంత డబ్బు చెల్లించుకుంటానని నన్ను స్వాతంత్ర్యం ప్రసాదించమని ఒప్పందానికి రాజీపడితే దానికి సమ్మతించండి. ఇస్లాం బానిసత్వాన్ని తగ్గించాలనే కోరుతుంది. కొందరు దీన్ని తప్పనిసరిగా, మరికొందరు మంచిదిగా భావిస్తారు. (తైసీరుర్రహ్మాన్)

34. ఈ వాక్యంలో ఖుర్ఆన్ను గురించి పేర్కొనడం జరిగింది. మేము ఖుర్ఆన్ వాక్యాలను స్పష్టమైనవిగా అవతరింపజేశాము. జీవితంలోని ప్రతి రంగాన్ని గురించి పేర్కొన్నాము. అంతేకాక వెనుకటి జాతుల జీవిత గాథలను కూడా తెలియపరిచాము ప్రజలు గుణపాఠం నేర్చుకోవాలని. (తైసీరుర్రహ్మాన్)

---

اَللّٰهُ نُوْرُ السَّمٰوٰتِ وَالْاَرْضِ ؕ مَثَلُ
نُوْرِهٖ كَمِشْكٰوةٍ فِيْهَا مِصْبَاحٌ ؕ اَلْمِصْبَاحُ فِيْ زُجَاجَةٍ ؕ
اَلزُّجَاجَةُ كَاَنَّهَا كَوْكَبٌ دُرِّيٌّ يُّوْقَدُ مِنْ شَجَرَةٍ مُّبٰرَكَةٍ
زَيْتُوْنَةٍ لَّا شَرْقِيَّةٍ وَّلَا غَرْبِيَّةٍ ۙ يَّكَادُ زَيْتُهَا يُضِيْٓءُ وَلَوْ
لَمْ تَمْسَسْهُ نَارٌ ؕ نُوْرٌ عَلٰى نُوْرٍ ؕ يَهْدِى اللّٰهُ لِنُوْرِهٖ مَنْ
يَّشَآءُ ؕ وَيَضْرِبُ اللّٰهُ الْاَمْثَالَ لِلنَّاسِ ؕ وَاللّٰهُ بِكُلِّ
شَىْءٍ عَلِيْمٌ ۙ فِىْ بُيُوْتٍ اَذِنَ اللّٰهُ اَنْ تُرْفَعَ وَيُذْكَرَ
فِيْهَا اسْمُهٗ ۙ يُسَبِّحُ لَهٗ فِيْهَا بِالْغُدُوِّ وَالْاٰصَالِ ۙ
رِجَالٌ ۙ لَّا تُلْهِيْهِمْ تِجَارَةٌ وَّلَا بَيْعٌ عَنْ ذِكْرِ اللّٰهِ وَ
اِقَامِ الصَّلٰوةِ وَاِيْتَآءِ الزَّكٰوةِ ۙ يَخَافُوْنَ يَوْمًا تَتَقَلَّبُ
فِيْهِ الْقُلُوْبُ وَالْاَبْصَارُ ۙ لِيَجْزِيَهُمُ اللّٰهُ اَحْسَنَ مَا
عَمِلُوْا وَيَزِيْدَهُمْ مِّنْ فَضْلِهٖ ؕ وَاللّٰهُ يَرْزُقُ مَنْ
يَّشَآءُ بِغَيْرِ حِسَابٍ ۝ وَالَّذِيْنَ كَفَرُوْٓا اَعْمَالُهُمْ
كَسَرَابٍ بِقِيْعَةٍ يَّحْسَبُهُ الظَّمْاٰنُ مَآءً ؕ حَتّٰٓى اِذَا جَآءَهٗ
لَمْ يَجِدْهُ شَيْـًٔا وَّوَجَدَ اللّٰهَ عِنْدَهٗ فَوَفّٰىهُ حِسَابَهٗ ؕ
وَاللّٰهُ سَرِيْعُ الْحِسَابِ ۙ اَوْ كَظُلُمٰتٍ فِىْ بَحْرٍ لُّجِّىٍّ
يَّغْشٰىهُ مَوْجٌ مِّنْ فَوْقِهٖ مَوْجٌ مِّنْ فَوْقِهٖ سَحَابٌ ؕ
ظُلُمٰتٌ بَعْضُهَا فَوْقَ بَعْضٍ ؕ اِذَآ اَخْرَجَ يَدَهٗ لَمْ

## 35-52 అనువాదం:

35. అల్లాహ్ భూమ్యాకాశాల వెలుగు. ఆయన వెలుగు ఉపమానం ఇలా ఉంది: ఒక గూటిలో దీపం ఉంది. ఆ దీపం గాజు చిమ్నీలో ఉంది. ఆ గాజు కుప్పె ఆణి ముత్యంలా మెరిసే నక్షత్రంలా ఉంది. దీపం శుభవంతమైన ఒక జైతూన్ వృక్షపు నూనెతో ప్రకాశింపజేయబడుతుంది. అది తూర్పు పడమరలకు చెందనిది. దాని నూనె నిప్పు తగలకపోయినా దానంతట అదే మండుతుంది. తేజోవంతమైన వెలుగు గలది. అల్లాహ్ తన వెలుగు వైపునకు తనకు ఇష్టమైన వారికి మార్గం చూపుతాడు. ఆయన ప్రజల కొరకు ఉపమానాలను ఇస్తున్నాడు. ఆయనకు ప్రతి విషయం గురించి తెలుసు. 36. మహోన్నతం చేయటానికి, నామాన్ని స్మరించటానికి అల్లాహ్ అనుమతించిన గృహాలలో ఉంటారు. 37. వ్యాపారంగానీ, క్రయవిక్రయాలు గానీ, అల్లాహ్ సంస్మరణ విషయంలో నమాజు సంస్థాపన, జకాతు చెల్లించటం వంటి విషయాలలో అశ్రద్ధకు గురికానివారు ఉదయం, సాయంత్రం ఆయన స్తోత్రం చేస్తారు. హృదయాలు తలక్రిందులై కనుబొమ్మలు తేలిపోయే పరిస్థితి రాబోయే దినాన్ని గురించి భయపడుతూ ఉంటారు. 38. అల్లాహ్ వారి ఉత్తమ సత్కార్యాల ప్రతిఫలాన్ని వారికి ఇవ్వాలని, అదనంగా తన అనుగ్రహం నుండి ఇంకా ప్రసాదించాలనీ, అల్లాహ్ తాను కోరిన వారిని అనంతంగా ప్రసాదిస్తాడు. 39. అవిశ్వాసానికి

పాల్పడిన వారి కర్మలు ఎడారిలోని ఎండమావి అని చెప్పవచ్చు. దాహంగా ఉన్నవాడు దానిని చూసి నీరు అనుకుంటాడు. కాని అక్కడకు చేరి ఏమీ పొందలేక పోతాడు. అయితే అక్కడ అల్లాహ్ ఉన్నట్లు మాత్రం కనుగొన్నాడు. ఆయన అతని లెక్కను చిటికిలో తేల్చి వేశాడు. విచారించడంలో అల్లాహ్‌కు ఏమాత్రం ఆలస్యం కాదు. 40. లేదా లోతైన సముద్రంలోని చీకటిని ఉదాహరణగా చెప్పవచ్చు. ఒకదానిపై ఒకటిగా అలలు వ్యాపించి ఉన్నాయి. దానిపై మేఘం, చీకటిపై చీకటి. మనిషి తన చేతిని బయటకు చాచితే, దాన్ని కూడా చూడలేడు. అల్లాహ్ తన వెలుగును ప్రసాదించని వాడికి ఇతర ఏ వెలుగూ లభించదు. 41. ఆకాశాలలోనూ భూమిలోనూ ఉన్నవారు, రెక్కలు విప్పి ఎగిరే పక్షులు సైతమూ అల్లాహ్ స్తోత్రం చేయటాన్ని నీవు చూడలేదా? ప్రతి ఒక్కటి తన నమాజును, తన స్తోత్రాన్ని ఎరుగును. అవి చేసేవన్నీ అల్లాహ్‌కు బాగా తెలుసు. 42. భూమ్యాకాశాల రాజ్యాధికారం అంతా అల్లాహ్‌దే. ఆయన వైపుకే అంతా మరల వలసి ఉంది. 43. అల్లాహ్ మెల్లమెల్లగా మేఘాన్ని నడపటాన్ని, దాని ముక్కలను ఒకదానితో ఒకటి కలపటాన్ని, తరువాత దానిని ఒకచోట చేర్చి ఒక దట్టమైన మేఘంగా మలచటాన్ని నీవు చూడలేదా? తరువాత దాని చివరిపొరనుండి వర్షపు చినుకులు రాలుతూ ఉండటాన్ని నీవు చూస్తున్నావు. ఆయన ఆకాశం నుండి, దానిలోని ఎత్తయిన కొండల కారణంగా వడగండ్లు కురిపిస్తాడు. తానుకోరిన వారికి వాటి ద్వారా నష్టం కలిగిస్తాడు. తాను కోరిన వారికి వాటి నుండి రక్షిస్తాడు. దాని పిడుగుమెరుపు చూపులను వారిస్తుంది. 44. రాత్రీపగలును అల్లాహ్‌యే కల్పిస్తున్నాడు. దూరదృష్టి గలవారికి ఇందులో ఎంతో గుణపాఠం ఉంది. 45. అల్లాహ్ ప్రతి ప్రాణిని ఒక రకమైన నీటితో సృష్టించాడు. వాటిలో ఒకటి తన పొట్టపై, మరొకటి రెండు కాళ్ళపై, వేరొకటి నాలుగు కాళ్ళపై నడుస్తుంది. ఆయన తనకు ఇష్టమైన దాని సృష్టిస్తాడు. ఆయనకు ప్రతిదానిపై అధికారం ఉంది. 46. మేము స్పష్టంగా వివరించే వాక్యాలను అవతరింపజేశాము. అల్లాహ్‌యే తాను కోరిన వారికి రుజుమార్గం

يَكَادُ يَرٰىهَا ۗ وَمَنْ لَّمْ يَجْعَلِ اللّٰهُ لَهٗ نُوْرًا فَمَا لَهٗ
مِنْ نُّوْرٍ ۝ اَلَمْ تَرَ اَنَّ اللّٰهَ يُسَبِّحُ لَهٗ مَنْ فِي السَّمٰوٰتِ
وَالْاَرْضِ وَالطَّيْرُ صٰٓفّٰتٍ ۗ كُلٌّ قَدْ عَلِمَ صَلَاتَهٗ وَ
تَسْبِيْحَهٗ ۗ وَاللّٰهُ عَلِيْمٌۢ بِمَا يَفْعَلُوْنَ ۝ وَلِلّٰهِ مُلْكُ
السَّمٰوٰتِ وَالْاَرْضِ ۚ وَاِلَى اللّٰهِ الْمَصِيْرُ ۝ اَلَمْ تَرَ
اَنَّ اللّٰهَ يُزْجِيْ سَحَابًا ثُمَّ يُؤَلِّفُ بَيْنَهٗ ثُمَّ يَجْعَلُهٗ
رُكَامًا فَتَرَى الْوَدْقَ يَخْرُجُ مِنْ خِلٰلِهٖ ۚ وَيُنَزِّلُ مِنَ
السَّمَآءِ مِنْ جِبَالٍ فِيْهَا مِنْۢ بَرَدٍ فَيُصِيْبُ بِهٖ
مَنْ يَّشَآءُ وَيَصْرِفُهٗ عَنْ مَّنْ يَّشَآءُ ۗ يَكَادُ سَنَا بَرْقِهٖ
يَذْهَبُ بِالْاَبْصَارِ ۝ يُقَلِّبُ اللّٰهُ الَّيْلَ وَالنَّهَارَ ۗ
اِنَّ فِيْ ذٰلِكَ لَعِبْرَةً لِّاُولِي الْاَبْصَارِ ۝ وَاللّٰهُ
خَلَقَ كُلَّ دَآبَّةٍ مِّنْ مَّآءٍ ۚ فَمِنْهُمْ مَّنْ يَّمْشِيْ عَلٰى
بَطْنِهٖ ۚ وَمِنْهُمْ مَّنْ يَّمْشِيْ عَلٰى رِجْلَيْنِ ۚ وَمِنْهُمْ
مَّنْ يَّمْشِيْ عَلٰٓى اَرْبَعٍ ۗ يَخْلُقُ اللّٰهُ مَا يَشَآءُ ۗ اِنَّ اللّٰهَ عَلٰى
كُلِّ شَيْءٍ قَدِيْرٌ ۝ لَقَدْ اَنْزَلْنَآ اٰيٰتٍ مُّبَيِّنٰتٍ ۗ وَاللّٰهُ
يَهْدِيْ مَنْ يَّشَآءُ اِلٰى صِرَاطٍ مُّسْتَقِيْمٍ ۝ وَيَقُوْلُوْنَ
اٰمَنَّا بِاللّٰهِ وَبِالرَّسُوْلِ وَاَطَعْنَا ثُمَّ يَتَوَلّٰى فَرِيْقٌ
مِّنْهُمْ مِّنْۢ بَعْدِ ذٰلِكَ ۗ وَمَآ اُولٰٓئِكَ بِالْمُؤْمِنِيْنَ ۝ وَ
اِذَا دُعُوْٓا اِلَى اللّٰهِ وَرَسُوْلِهٖ لِيَحْكُمَ بَيْنَهُمْ اِذَا

فَرِيقٌ مِّنْهُم مُّعْرِضُونَ ﴿٤٨﴾ وَإِن يَكُن لَّهُمُ الْحَقُّ
يَأْتُوا إِلَيْهِ مُذْعِنِينَ ﴿٤٩﴾ أَفِي قُلُوبِهِم مَّرَضٌ أَمِ
ارْتَابُوا أَمْ يَخَافُونَ أَن يَحِيفَ اللَّهُ عَلَيْهِمْ وَرَسُولُهُ
بَلْ أُولَٰئِكَ هُمُ الظَّالِمُونَ ﴿٥٠﴾ إِنَّمَا كَانَ قَوْلَ
الْمُؤْمِنِينَ إِذَا دُعُوا إِلَى اللَّهِ وَرَسُولِهِ لِيَحْكُمَ بَيْنَهُمْ أَن
يَقُولُوا سَمِعْنَا وَأَطَعْنَا وَأُولَٰئِكَ هُمُ الْمُفْلِحُونَ ﴿٥١﴾
وَمَن يُطِعِ اللَّهَ وَرَسُولَهُ وَيَخْشَ اللَّهَ وَيَتَّقْهِ فَأُولَٰئِكَ
هُمُ الْفَائِزُونَ ﴿٥٢﴾

ప్రసాదిస్తాడు. 47. వారు ఇలా అంటున్నారు: "మేము అల్లాహ్‌నూ, దైవప్రవక్తనూ విశ్వసించాము. విధేయత పాటించాము. కాని తరువాత వారిలోని ఒక వర్గం విముఖతను చూపింది. ఇటువంటి వారు ఎంత మాత్రం విశ్వాసులు కారు. 48. తీర్పు చెప్పటానికి వారిని అల్లాహ్ మరియు ప్రవక్త వైపునకు రమ్మని పిలిచినప్పుడు వారిలోని ఒక వర్గం తిరస్కరించింది. 49. ఒకవేళ సత్యం వారికి అనుకూలంగా ఉంటే అతని వైపునకు విధేయులై వచ్చేస్తారు. 50. వారి హృదయాలకు రోగమేదైనా పట్టు కుందా? లేదా వారు అనుమానానికి గురయ్యారా? లేదా అల్లాహ్ మరియు ఆయన ప్రవక్త వారికి అన్యాయం చేస్తారని భయపడుతున్నారా? అసలు వారే దుర్మార్గులు. 51. విశ్వసించే వారి వాక్కు ఎలా ఉంటుందంటే తమ సమస్యను దైవప్రవక్త పరిష్కరించే విషయంలో వారు అల్లాహ్ వైపునకూ, ప్రవక్త వైపునకూ పిలువబడినప్పుడు మేము విన్నాము, విధేయత పాటించాము" అని అనాలి. ఇటువంటి వారే సాఫల్యం పొందుతారు. 52. అల్లాహ్‌కూ, ప్రవక్తకూ విధేయులై ఉండేవారు, అల్లాహ్‌కు భయపడేవారు, ఆయన భీతి కలిగి ఉండేవారు మాత్రమే సాఫల్యం పొందుతారు.

---

## వాక్యాల సంబంధం:

ఒక గొప్ప ధర్మాన్ని, స్పష్టమైన వాక్యాలను అవతరించడం జరిగిందని వెనుకటి వాక్యాల్లో పేర్కొనడం జరిగింది. ఈ వాక్యాల్లో "ఏ విధంగా వెలుగుతున్న దీపం వల్ల ఇంట్లో ప్రతి వస్తువు స్పష్టంగా కనబడుతుందో అదే విధంగా ఏకదైవారాధనకు సంబంధించిన సాక్ష్యాధారాలు స్పష్టంగా ఉన్నాయని పేర్కొనడం జరిగింది."

ఆ తరువాత సాక్షాధారాలు, వాస్తవం లేనిది ధర్మం కాజాలదని అది కేవలం అనుమానమే అవుతుందని సెలవియ్యబడింది. దూరంగా ఉన్న వ్యక్తి ఇసుక రేణువులను నీరుగా భావిస్తాడు. కాని దగ్గరకు వెళ్తేగాని అది ఇసుక అని తెలిపోతుంది. అదే విధంగా సముద్ర గర్భంలో రాత్రివేళ మేఘాలు క్రమ్ముకొని ఉన్నప్పుడు ఒక వ్యక్తి తన చేతినే చూడలేడు. అదే విధంగా అవిశ్వాసం కూడా అంధకారం లాంటిదే. అవిశ్వాస స్థితిలో మరణించినా, నరకంలోనూ అంధకారంగా ఉంటుంది. వెలుగు కోరేవారు ఇస్లాం స్వీకరించాలి. ఇస్లాంలో అంతా వెలుగే.

## 35-52 వ్యాఖ్యానం:

35.- విశ్వంలో సన్మార్గాన్ని ప్రసాదించేవాడు, వాస్తవాన్ని తెలియపరిచేవాడు అల్లాహ్ మాత్రమే. అల్లాహ్ కారుణ్యమూర్తి ఆయనకంటే అధికంగా కరుణించేవారెవరూ లేరు. విశ్వానికి ఆయనే వెలుగు ప్రసాదిస్తాడు. సూర్యుడు, చంద్రుడు మొదలైనవన్ని అల్లాహ్ ఆదేశానుసారమే ప్రకాశిస్తున్నాయి, వెలుగునిస్తున్నాయి. విశ్వాసి హృదయంలో విశ్వాసం అంటే వెలుగు ఉంటుంది. (తైసీరుల్‌ఖుర్ఆన్)

36.- దీపం ఉన్నచోట వెలుగు ఉంటుంది. అదే విధంగా అల్లాహ్ భక్తులు అల్లాహ్ గృహాల్లో ఎల్లప్పుడు అల్లాహ్ స్తోత్రాల్ని కొనియాడుతూ ఉంటారు. మస్జిదుల్లో అల్లాహ్‌ను ఆరాధించటం జరుగుతుంది. ఏకదైవారాధనను ప్రదర్శించటం జరుగుతుంది. అందువల్లే వాటిని పరిశుభ్రంగా ఉంచమని ఆదేశించబడింది. మస్జిదుల్లో వ్యర్థప్రలాపాలు, అనవసరమైన బాతాకానీలు చేయరాదు. మస్జిదుల పరిరక్షణకు కృషి చేయాలి. వీటిలో నియమనిబంధనలను పాటించాలి. (తఫ్సీర్‌ఇబ్నెకసీర్)

37.- వ్యాఖ్యానకర్త అబుస్సఊద్ ఇలా అభిప్రాయపడుతున్నారు. "పై వాక్యాల్లో అల్లాహ్ (త) ఖుర్ఆన్ను గురించి ప్రస్తావించాడు. ఇందులో మానవ జీవితానికి సంబంధించిన ఆదేశాలన్నీ ఇవ్వబడ్డాయని పేర్కొన్నాడు. ఈ ఆదేశాలను అనుసరించేవారి ప్రతిఫలాన్ని గురించి, వీటిని తిరస్కరించే వారి పర్యవసానం గురించి పేర్కొనటం జరిగింది. అంటే వీటిలో మంచివర్గం ఎల్లప్పుడూ అల్లాహ్ను ప్రార్థిస్తూ, ఆరాధిస్తూ ఉంటుంది. వీరిని ప్రాపంచిక వ్యవహారాలేవీ దూరం చేయలేవు. (తైసీరుర్రహ్మాన్)

38.- అంటే అల్లాహ్ (త) సత్కార్యాలకు మంచి ప్రతిఫలం ప్రసాదిస్తాడు. వారి సత్కార్యాలు స్వీకరించబడతాయి. పాపాలు మన్నించబడతాయి. వారి పుణ్యాన్ని మరీ అధికం చేసి ఇవ్వడం జరుగుతుంది. (అల్ బఖరహ్-261) (తఫ్సీర్ఇబ్నెకసీర్)

39.- అంటే దూరం నుండి నీళ్ళు ఉన్నట్టు కనబడుతుంది. కాని వాస్తవంగా అది ఉండదు. ఎడారి ప్రాంతంలో ఇసుక నీళ్ళలా కనబడుతుంది. కాని అక్కడికి చేరగానే నీళ్ళు ఉండవు. ఎండవేడికి అటూఇటూ పరిగెత్తటం జరుగుతుంది. చివరికి ప్రాణాలు కోల్పోతాయి. ఈ అవిశ్వాసులు కూడా పాపకార్యాలను పుణ్యకారాలుగా భావించి చేస్తూపోతారు. (తైసీరుల్ఖుర్ఆన్)

40.- అవిశ్వాసులు సత్యాన్ని ధిక్కరించటానికి అనేక కారణాలు ఉన్నాయి. అజ్ఞానం, అంధకారం, మొండితనం, ధిక్కారం, ప్రాపంచిక స్వలాభాలు, మనోకాంక్షలు మొదలైనవి. ఇక్కడ అలల గురించి, కెరటాల గురించి పేర్కొనడం జరిగింది. వీటిని మానవుడు ఆధునిక పరికరాలతో తప్ప కనుగొనలేడు. (తైసీరుర్రహ్మాన్)

41.- సృష్టితాల్లోకెల్లా వింతయిన పక్షులు భూమ్యాకాశాల మధ్య అల్లాహ్ను స్తుతిస్తూ ఎగురుతూ ఉంటాయి. ఇవి ఎగరగలవు. జంతువులు ఎగరలేవు. అంటే వీటికి అల్లాహ్ అమోఘమైన అనుగ్రహం లభించింది. (అహ్సనుల్బయాన్)

42.- విశ్వమంతా అల్లాహ్ అధికారంలోనే ఉంది. ఆయనే సర్వాధికారి, పాలకుడు, చక్రవర్తి, సత్యఆరాధ్యుడు. ఆయన తప్ప మానవుని ఆరాధనకు ఇతరులెవ్వరూ అర్హులుకారు. ఆయన ఆదేశాల్ని ఎవ్వరూ ధిక్కరించలేరు. ఆయన వైపునకే అందరికీ మరలిపోవలసి ఉంది. ఆయన తప్పకుండా అందరినీ విచారిస్తాడు. (నజ్మ్-32 చూడండి) (తఫ్సీర్ఇబ్నెకసీర్)

44.- రాత్రీపగలు అల్లాహ్ అధీనంలోనే ఉన్నాయి. ఇందులో బుద్ధిమంతులకు ఒక మంచి గుణపాఠం ఉంది. చీకటిని వెలుగుగా మార్చేది ఆయనే. (అహ్సనుల్బయాన్)

45.- ప్రతి ప్రాణినీ అల్లాహ్ ఒక నీటి చుక్కతో సృష్టించాడు. వాటిలో పాములు, పురుగులు తమ పొట్టలపై ప్రాకుతూ ఉంటాయి. పక్షులు తమ రెండు కాళ్ళపై నడుస్తూ, తమ రెండు రెక్కలపై ఎగురుతూ ఉంటాయి. జంతువులు తమ నాలుగు కాళ్ళపై నడుస్తూ ఉంటాయి. ఇవేకాక ఇతర అనేక వింతైన జంతువులు కూడా ఎన్నో ఉన్నాయి. ఇదంతా అల్లాహ్ ఆధీనంలోనే ఉంది. (తఫ్సీర్ సనాయి)

46.- అల్లాహ్ (త) తన దాసులకు స్పష్టమైన, వివేకవంతమైన సులభమైన ఆదేశాలు జారీ చేశాడు. బుద్ధిమంతులకు, జ్ఞానులకు, వివేకవంతులకు వీటిని గ్రహించే, గుర్తించే భాగ్యం ప్రసాదించాడు. అల్లాహ్ తాను కోరిన వారికి సన్మార్గం ప్రసాదిస్తాడు. (తఫ్సీర్ఇబ్నెకసీర్)

47.- అవిశ్వాసుల్లోని కపటాకారులు ఇస్లాంకు వ్యతిరేకంగా చురుగ్గా పాల్గొనేవారు. వీరి వల్లే ఇస్లాంకు చాలా నష్టం కలిగింది. 47-50 వరకు కపటాకారుల గుణాలను పేర్కొనడం జరిగింది. వీరు తమ నోటితో మేము ముస్లిములం అని అనేవారు. కాని ముస్లిములకు దూరంగా ఉండేవారు. తమ సన్నిహితులతో మేమెప్పుడూ ఇస్లాం స్వీకరించలేదు అని అనేవారు. అల్లాహ్ (త) కూడా వీరు ముస్లిములే కారు అని విశదపరుస్తున్నాడు.

ఎందుకంటే వీరి హృదయాల్లో విశ్వాసానికి బదులుగా కాపట్యం ఉంది. అందువల్ల వీరు విశ్వాసులుకారు.
(తఫ్సీర్ఇబ్నెకసీర్), (తైసీరుర్రహ్మాన్)

48.- అంటే సామాజిక సమస్యల్లో, ధార్మిక విషయాల్లో ఖుర్ఆన్ హదీసుల ఆదేశాలను పాటించకపోవటం కూడా కాపట్యమే. ఇది ఒక విశ్వాసికి ఎంతమాత్రం తగదు. (తైసీరుల్ఖుర్ఆన్)

49.- సంతోషంగా, విధేయతా భావంతో మెలగాలి. ప్రవక్త (స) ఆదేశాలను వెంటనే స్వీకరించాలి. కపటాకారులు న్యాయం తమ వైపు ఉంటే పరిగెత్తుకుంటూ వస్తారు. లేకుంటే మరొకరి వద్దకు వెళ్తారు. అంటే వారు తమ మనోకాంక్షలకు, స్వలాభాలకు దాసులైపోయారు. (తైసీరుల్ఖుర్ఆన్)

50.- తీర్పు వారికి వ్యతిరేకంగా ఉంటుందనే భయంతో ముఖం త్రిప్పుకుంటారు. దీనికి ముఖ్యకారణం అవిశ్వాసం, కాపట్యం లేదా ప్రవక్త (స) పై అనుమానం. అల్లాహ్ (త) మరియు ఆయన ప్రవక్త (స) తరపున ఎవరికీ దౌర్జన్యం జరుగదు. అసలు వీరే దుర్మార్గులు. తీర్పుకోసం న్యాయాధికారి వద్దకు పిలువబడితే తప్పకుండా వెళ్ళాలి.
(అహ్సనుల్బయాన్)

51.- అల్లాహ్ మరియు ఆయన ప్రవక్త (స) ఆదేశాలను సంతోషంగా ఉత్సాహంగా పాటించేవారే విశ్వాసులు. వీరు దైవభీతి కలిగి ఉంటారు. ఇతరులు ఈ సుగుణాలు కలిగి ఉండరు. (అహ్సనుల్బయాన్)

---

## 53-64 అనువాదం:

53. వారు అల్లాహ్పై గొప్పగొప్ప ప్రమాణాలు చేసి "మీరు ఆదేశిస్తే మేము ఇళ్ళ నుండి బయలుదేరేవారం" అని అంటారు. వారితో ఇలా అనండి, "ప్రమాణాలు చేయకండి మీ విధేయత తెలిసిందే. మీరు చేస్తున్న దంతా అల్లాహ్కు బాగా తెలుసు." 54. ఇలా హితబోధ చేయి, "అల్లాహ్కే విధేయులుకండి. ప్రవక్త (స) ఆదేశాలను పాలించండి. ఒకవేళ మీరు తిరస్కరిస్తే, గుర్తుంచుకోండి, అప్పగించబడిన దానికే అతడు బాధ్యుడు. మీకు ఇవ్వబడిన దానికి మీరు బాధ్యులు. ఆయన్ను అనుసరిస్తే మీకే సన్మార్గం లభిస్తుంది. స్పష్టమైన సందేశాల్ని అందజేయడం తప్ప ప్రవక్త (స)పై మరే బాధ్యత లేదు. 55. మీలో విశ్వసించి సత్కార్యాలు చేసేవారికి అల్లాహ్ చేసిన వాగ్దానం ఏమనగా, ఆయన పూర్వీకులకు చేసిన విధంగా వారిని ప్రతినిధులుగా చేస్తాడు. అల్లాహ్ వారికై అంగీకరించిన వారి ధర్మాన్ని వారి కొరకు దృఢమైన పునాదులపై స్థాపిస్తాడు. వారి భయాన్ని శాంతిభద్రతలుగా మార్చివేస్తాడు. కనుక వారు నన్నే ఆరాధించాలి. నాకు ఎవరినీ సాటి కల్పించరాదు. దీని తర్వాత కూడా ఎవరైనా అవిశ్వాసానికి పాల్పడితే,

وَاَقْسَمُوْا بِاللّٰهِ جَهْدَ اَيْمَانِهِمْ
لَئِنْ اَمَرْتَهُمْ لَيَخْرُجُنَّ ۭ قُلْ لَّا تُقْسِمُوْا ۚ طَاعَةٌ
مَّعْرُوْفَةٌ ۭ اِنَّ اللّٰهَ خَبِيْرٌۢ بِمَا تَعْمَلُوْنَ ۝ قُلْ
اَطِيْعُوا اللّٰهَ وَاَطِيْعُوا الرَّسُوْلَ ۚ فَاِنْ تَوَلَّوْا فَاِنَّمَا
عَلَيْهِ مَا حُمِّلَ وَعَلَيْكُمْ مَّا حُمِّلْتُمْ ۭ وَاِنْ تُطِيْعُوْهُ
تَهْتَدُوْا ۭ وَمَا عَلَي الرَّسُوْلِ اِلَّا الْبَلٰغُ الْمُبِيْنُ ۝
وَعَدَ اللّٰهُ الَّذِيْنَ اٰمَنُوْا مِنْكُمْ وَعَمِلُوا الصّٰلِحٰتِ
لَيَسْتَخْلِفَنَّهُمْ فِي الْاَرْضِ كَمَا اسْتَخْلَفَ الَّذِيْنَ مِنْ
قَبْلِهِمْ ۠ وَلَيُمَكِّنَنَّ لَهُمْ دِيْنَهُمُ الَّذِي ارْتَضٰى لَهُمْ
وَلَيُبَدِّلَنَّهُمْ مِّنْۢ بَعْدِ خَوْفِهِمْ اَمْنًا ۭ يَعْبُدُوْنَنِيْ لَا
يُشْرِكُوْنَ بِيْ شَيْـًٔا ۭ وَمَنْ كَفَرَ بَعْدَ ذٰلِكَ فَاُولٰۗىِٕكَ
هُمُ الْفٰسِقُوْنَ ۝ وَاَقِيْمُوا الصَّلٰوةَ وَاٰتُوا الزَّكٰوةَ

وَاَطِيْعُوا الرَّسُوْلَ لَعَلَّكُمْ تُرْحَمُوْنَ ۝ لَا تَحْسَبَنَّ
الَّذِيْنَ كَفَرُوْا مُعْجِزِيْنَ فِي الْاَرْضِ ۚ وَمَاْوٰىهُمُ النَّارُ ۭ
وَلَبِئْسَ الْمَصِيْرُ ۝ يٰٓاَيُّهَا الَّذِيْنَ اٰمَنُوْا لِيَسْتَاْذِنْكُمُ
الَّذِيْنَ مَلَكَتْ اَيْمَانُكُمْ وَالَّذِيْنَ لَمْ يَبْلُغُوا الْحُلُمَ مِنْكُمْ
ثَلٰثَ مَرّٰتٍ ۭ مِنْ قَبْلِ صَلٰوةِ الْفَجْرِ وَحِيْنَ تَضَعُوْنَ
ثِيَابَكُمْ مِّنَ الظَّهِيْرَةِ وَمِنْۢ بَعْدِ صَلٰوةِ الْعِشَاۗءِ ڟ ثَلٰثُ
عَوْرٰتٍ لَّكُمْ ۭ لَيْسَ عَلَيْكُمْ وَلَا عَلَيْهِمْ جُنَاحٌۢ بَعْدَهُنَّ ۭ
طَوّٰفُوْنَ عَلَيْكُمْ بَعْضُكُمْ عَلٰي بَعْضٍ ۭ كَذٰلِكَ
يُبَيِّنُ اللّٰهُ لَكُمُ الْاٰيٰتِ ۭ وَاللّٰهُ عَلِيْمٌ حَكِيْمٌ ۝
وَاِذَا بَلَغَ الْاَطْفَالُ مِنْكُمُ الْحُلُمَ فَلْيَسْتَاْذِنُوْا
كَمَا اسْتَاْذَنَ الَّذِيْنَ مِنْ قَبْلِهِمْ ۭ كَذٰلِكَ يُبَيِّنُ
اللّٰهُ لَكُمْ اٰيٰتِهٖ ۭ وَاللّٰهُ عَلِيْمٌ حَكِيْمٌ ۝ وَالْقَوَاعِدُ
مِنَ النِّسَاۗءِ الّٰتِيْ لَا يَرْجُوْنَ نِكَاحًا فَلَيْسَ عَلَيْهِنَّ
جُنَاحٌ اَنْ يَّضَعْنَ ثِيَابَهُنَّ غَيْرَ مُتَبَرِّجٰتٍۢ بِزِيْنَةٍ ۭ
وَاَنْ يَّسْتَعْفِفْنَ خَيْرٌ لَّهُنَّ ۭ وَاللّٰهُ سَمِيْعٌ عَلِيْمٌ ۝
لَيْسَ عَلَي الْاَعْمٰى حَرَجٌ وَّلَا عَلَي الْاَعْرَجِ حَرَجٌ
وَّلَا عَلَي الْمَرِيْضِ حَرَجٌ وَّلَا عَلٰٓي اَنْفُسِكُمْ اَنْ
تَاْكُلُوْا مِنْۢ بُيُوْتِكُمْ اَوْ بُيُوْتِ اٰبَاۗىِٕكُمْ اَوْ بُيُوْتِ
اُمَّهٰتِكُمْ اَوْ بُيُوْتِ اِخْوَانِكُمْ اَوْ بُيُوْتِ اَخَوٰتِكُمْ
اَوْ بُيُوْتِ اَعْمَامِكُمْ اَوْ بُيُوْتِ عَمّٰتِكُمْ اَوْ بُيُوْتِ
اَخْوَالِكُمْ اَوْ بُيُوْتِ خٰلٰتِكُمْ اَوْ مَا مَلَكْتُمْ مَّفَاتِحَهٗٓ
اَوْ صَدِيْقِكُمْ ۭ لَيْسَ عَلَيْكُمْ جُنَاحٌ اَنْ تَاْكُلُوْا
جَمِيْعًا اَوْ اَشْتَاتًا ۭ فَاِذَا دَخَلْتُمْ بُيُوْتًا فَسَلِّمُوْا
عَلٰٓي اَنْفُسِكُمْ تَحِيَّةً مِّنْ عِنْدِ اللّٰهِ مُبٰرَكَةً
طَيِّبَةً ۭ كَذٰلِكَ يُبَيِّنُ اللّٰهُ لَكُمُ الْاٰيٰتِ لَعَلَّكُمْ
تَعْقِلُوْنَ ۝ اِنَّمَا الْمُؤْمِنُوْنَ الَّذِيْنَ اٰمَنُوْا بِاللّٰهِ
وَرَسُوْلِهٖ وَاِذَا كَانُوْا مَعَهٗ عَلٰٓي اَمْرٍ جَامِعٍ لَّمْ

వారే పాపాత్ములు. 56. నమాజును స్థాపించండి; జకాత్‌ను చెల్లించండి, దైవప్రవక్తను అనుసరించండి. అప్పుడే మీరు తప్పకుండా కరుణింపబడతారు. 57. అవిశ్వాసులు భూమిపై అధిగమించగలరని భ్రమపడ కూడదు. వారి నివాసం నరకం. అది మహాచెడ్డ నివాసం. 58. విశ్వాసులారా! మీ బానిసలూ, యుక్తవయస్సుకు చేరని పిల్లలు, మూడు సమయాలలో తప్పనిసరిగా అనుమతి తీసుకున్న తరువాతనే మీ వద్దకు రావాలి. ఫజ్ర్ నమాజుకు ముందు, మధ్యాహ్నం మీరు బట్టలు మార్చుకున్నప్పుడు, మరియు ఇషా నమాజు తరువాత. ఈ మూడు మీకు తెరచాటు సమయాలు. ఇవి తప్ప వారు అనుమతి లేకుండా వస్తే మరేం ఫర్వాలేదు. మీలో ఒకరు మరొకరి వద్దకు రావలసి ఉంటుంది. ఈ విధంగా అల్లాహ్ మీకు తన ఆదేశాలను విశదీకరిస్తు న్నాడు. ఆయన అనంతజ్ఞాని, మహా వివేకీను. 59. మీ పిల్లలు యుక్తవయస్సుకు చేరుకున్నప్పుడు వారు కూడా తమ పెద్దలవలే అనుమతి తీసుకొని రావాలి. అల్లాహ్ (త) ఈ విధంగా తన వాక్యాలను విశదపరుస్తున్నాడు. ఆయన సర్వజ్ఞాని, మహావివేకీను. 60. యవ్వనం పోయి వివాహం పట్ల ఆశక్తి లేని స్త్రీలు తమ దుప్పట్లను తీసివేస్తే ఎటువంటి దోషమూలేదు. అయితే వారు తమ అలం కరణను ప్రదర్శించకూడదు. ఒకవేళ వారు సిగ్గునే పాటిస్తే అది వారికి ఎంతో శ్రేయస్కరమైనది. అల్లాహ్ అన్ని వినేవాడూ, అన్ని తెలిసినవాడూను. 61. అంధు డైనా, కుంటివాడైనా, వ్యాధిగ్రస్తుడైనా ఫర్వాలేదు. లేదా మీ ఇంట్లో తిన్నా, మీ తండ్రుల, తాతల ఇళ్ళల్లో తిన్నా, మీ తల్లీ నాయనమ్మల ఇళ్ళల్లో, మీ సోదరుల ఇళ్ళల్లో లేదా మీ చెల్లెల్ల ఇళ్ళల్లో లేదా మీ తండ్రుల సోదరుల ఇళ్ళల్లో లేదా మీ మేనత్తల ఇళ్ళల్లో లేదా మేనమామల ఇళ్ళల్లో లేదా మీ పినమ్మల, పెద్దమ్మల ఇళ్ళల్లో లేదా తాళపు చెవులు మీ అధీనంలో ఉన్న ఇళ్ళల్లో లేదా మీ స్నేహితుల ఇళ్ళల్లో తిన్నా ఎలాంటి అభ్యంతరమూ లేదు. మీరు కలిసి తిన్నా వేర్వేరుగా తిన్నా తప్పుకాదు. అయితే ఇళ్ళల్లోకి ప్రవేశించినప్పుడు మీ వారికి సలాము చేయండి. ఇది అల్లాహ్ తరపున నిర్ణయించబడిన మేలు కొరకు చేయబడే శుభకరమైన, పరిశుద్ధమైన ప్రార్థన.

يَذْهَبُوا حَتّٰى يَسْتَاْذِنُوْهُ ؕ اِنَّ الَّذِيْنَ يَسْتَاْذِنُوْنَكَ
اُولٰٓئِكَ الَّذِيْنَ يُؤْمِنُوْنَ بِاللّٰهِ وَرَسُوْلِهٖ ۚ فَاِذَا
اسْتَاْذَنُوْكَ لِبَعْضِ شَاْنِهِمْ فَاْذَنْ لِّمَنْ شِئْتَ
مِنْهُمْ وَاسْتَغْفِرْ لَهُمُ اللّٰهَ ؕ اِنَّ اللّٰهَ غَفُوْرٌ رَّحِيْمٌ ﴿٦٢﴾
لَا تَجْعَلُوْا دُعَآءَ الرَّسُوْلِ بَيْنَكُمْ كَدُعَآءِ بَعْضِكُمْ
بَعْضًا ؕ قَدْ يَعْلَمُ اللّٰهُ الَّذِيْنَ يَتَسَلَّلُوْنَ مِنْكُمْ
لِوَاذًا ۚ فَلْيَحْذَرِ الَّذِيْنَ يُخَالِفُوْنَ عَنْ اَمْرِهٖٓ اَنْ
تُصِيْبَهُمْ فِتْنَةٌ اَوْ يُصِيْبَهُمْ عَذَابٌ اَلِيْمٌ ﴿٦٣﴾ اَلَآ
اِنَّ لِلّٰهِ مَا فِى السَّمٰوٰتِ وَالْاَرْضِ ؕ قَدْ يَعْلَمُ مَآ
اَنْتُمْ عَلَيْهِ ؕ وَيَوْمَ يُرْجَعُوْنَ اِلَيْهِ فَيُنَبِّئُهُمْ بِمَا
عَمِلُوْا ؕ وَاللّٰهُ بِكُلِّ شَيْءٍ عَلِيْمٌ ﴿٦٤﴾

మీరు గ్రహిస్తారని అల్లాహ్ (త) ఈ విధంగా తన ఆదేశాలను ఉపదేశిస్తున్నాడు. 62. నిర్మలమైన మనస్సుతో అల్లాహ్‌నూ, ఆయన ప్రవక్తనూ విశ్వసించే వారు ఏదైనా సామూహిక కార్యం నిమిత్తం ప్రవక్త (స)తో ఉన్నప్పుడు అతని అనుమతి లేకుండా వెళ్ళనివారే నిజమైన విశ్వాసులు. ఓ ప్రవక్తా! నిన్ను అనుమతి కోరేవారే అల్లాహ్‌ను, ప్రవక్తను విశ్వసించేవారు. కనుక వారు తమ ఏ కార్యానికైనా అనుమతి కోరితే వారికి అనుమతి ఇస్తూ ఉండు. ఇటువంటి వారిని క్షమించమని అల్లాహ్‌ను ప్రార్థించు. నిస్సందేహంగా అల్లాహ్ క్షమించేవాడు, కరుణించేవాడూను. 63. విశ్వాసులారా! దైవప్రవక్త పిలుపును మీలోని ఒకరి పిలుపుగా భావించకండి. మీలో ఒకరిచాటున మరొకరు దాక్కుంటూ మెల్లగా జారిపోయే వారిని అల్లాహ్ బాగా ఎరుగును. దైవప్రవక్త ఆదేశాన్ని ధిక్కరించేవారు, తాము ఏదైనా ఆపదలో చిక్కుకుంటామెమో అని, తమపై వ్యధాభరితమైన శిక్ష ఏదైనా అవతరిస్తుందేమోనని భయపడాలి. 64. గుర్తుంచుకోండి ఆకాశాలలో, భూమిలో ఉన్నవన్నీ అల్లాహ్‌వే. మీరు ఏ వైఖరి కలిగివున్నా అది అల్లాహ్‌కు తెలుస్తుంది. ప్రజలు ఆయన వైపునకు మరలింపబడిన నాడు వారు ఏమి సాధించారో వారికి తెలియజేస్తాడు. అల్లాహ్ ప్రతి విషయం గురించి తెలిసినవాడు.

## వాక్యాల సంబంధం:

వెనుకటి వాక్యాల్లో ఏకదైవారాధనను సాక్ష్యాధారాల ద్వారా నిరూపించడం జరిగింది. ఆ తరువాత అల్లాహ్‌ను విశ్వసించమని ఆహ్వానించడం జరిగింది. అల్లాహ్‌కు ఎవరూసాటి లేరని స్పష్టపరచబడింది. అందరూ అల్లాహ్‌నే ఆరాధించాలి. ఆయన్నే వేడుకోవాలి. ఆయన్నే సహాయం కోరాలి. ఈ వాక్యాల్లో కపటాకారులను కాపట్యాన్ని వదలి విశ్వాసులుగా మారాలని హితబోధ చేయబడింది. ప్రవక్త (స)కు విధేయులై ఉండాలని దానివల్ల సన్మార్గం పొందగలరని, ప్రవక్త (స)ను తిరస్కరిస్తే ఇహపరలోకాల్లో నరకానికి అర్హులుకాగలరని హెచ్చరించబడింది. ఓ కపటాకారులారా! అల్లాహ్ (త) ముస్లిములకు గౌరవం, అధికారం ప్రసాదిస్తాడు. ముస్లిముల పట్ల శత్రుత్వం వహిస్తే మీరు అవమానంపాలు కాగలరు. అందువల్ల కాపట్యాన్ని వదలి విశ్వాసాన్ని స్వీకరించండి.

## 53-64 వ్యాఖ్యానం:

53.- అంటే కపటాకారులు ప్రవక్త (స) మమ్మల్ని యుద్ధానికి ఆదేశిస్తే మేము సిద్ధంగా ఉంటామని ప్రమాణాలు చేసేవారు. మీ ప్రమాణాలు కట్టిపెట్టండి. వాస్తవం అంతా అల్లాహ్‌కు తెలుసు అని వారికి చెప్పమని ప్రవక్త (స)ను ఆదేశించడం జరిగింది. కేవలం మిమ్మల్ని తృప్తిపరచటానికే ఇలా చేస్తున్నారు. మీరు వారి పట్ల సంతోషించినా అల్లాహ్ మాత్రం సంతోషించడని పేర్కొనబడింది. (తౌబ-96) (మునాఫిఖూన్-2) (తఫ్సీర్ఇబ్నెకసీర్)

54.- మీరు ఆయన్నే అనుసరించాలి. ఒకవేళ మీరు తిరస్కరిస్తే ప్రవక్త (స)పై కేవలం సందేశం అందజేసే బాధ్యత మాత్రమే ఉన్నది. ఆయన్ని విశ్వసించడం, గౌరవించడం, ఆయన్ని అనుసరించడం మీ బాధ్యత. ఒకవేళ మీరు అనుసరిస్తే సన్మార్గం పొందుతారు, లాభం పొందుతారు. (షూరా-53, రఅద్-40, గాషియహ్-21,22) (తఫ్సీర్ఇబ్నెకసీర్). అంటే మీ బాధ్యత అల్లాహ్ మరియు ప్రవక్త విధేయత మాత్రమే. (తైసీరుల్ ఖుర్ఆన్)

55.- ఖుర్ఆన్ ఆదేశాలు అందరికీ వర్తిస్తాయి. అయితే విశ్వాసం, సత్కార్యాలు తప్పనిసరి. అల్లాహ్ (త) ముస్లిములకు అధికారాన్ని ప్రసాదించాడు. తన ధర్మమైన ఇస్లాంకు ఆధిక్యాన్ని ప్రసాదించాడు. ముస్లిముల భయాన్ని శాంతిభద్రతలుగా మార్చివేశాడు. ప్రవక్త (స) ఇలా భవిష్యవాణి పలికారు: హీరా నుండి ఒక స్త్రీ ఒంటరిగా వచ్చి బైతుల్లాహ్ ప్రదక్షిణం చేస్తుంది. ఎటువంటి భయానికి లోనుకాదు. కిస్రా ధనాగారాలు మీ పాదాల క్రింద ఉంటాయి.' అలాగే జరిగింది కూడా. (సహీహుబుకారి) (అహ్సనుల్‌బయాన్)

56.- మీరు గనుక విశ్వసిస్తే, నమాజు ఆచరిస్తే, జకాత్ చెల్లిస్తే, ప్రవక్త (స)ను అనుసరిస్తే అల్లాహ్ (త) మిమ్మల్ని కరుణించడం జరుగుతుంది. ఇంకా అవిశ్వాసులు అధికంగా ఉన్నారని, వారి వద్ద యుద్ధసామగ్రి, వనరులు అధికంగా ఉన్నాయని ఎంతమాత్రం ఆలోచించకండి. ఎందుకంటే సాఫల్యం అల్లాహ్ చేతుల్లోనే ఉంది. (తఫ్సీర్ సనాయి) అల్లాహ్ కారుణ్యం, సహాయం, అనుగ్రహం పొందాలంటే ఇదొక్కటే మార్గం. (అహ్సనుల్‌బయాన్)

57.- అవిశ్వాసం, సాటి కల్పించటం అనేవి వినాశనానికి అవమానానికి గురిచేస్తాయి. ఓ ప్రవక్తా! ఈ అవిశ్వాసులు అల్లాహ్ నుండి ఎంతమాత్రం తప్పించుకోజాలరు. ఈ విశ్వం అల్లాహ్‌ది. ఈ భూమి అల్లాహ్‌ది. ఈ విశ్వంలో అల్లాహ్ అధికారం మాత్రమే చెల్లుతుంది. ఆయన్నుండి తప్పించుకొని వీరు ఎక్కడికీ పారిపోలేరు. పరలోకంలో వీరి నివాసం నరకం. చాలా బాధాకరమైన స్థలం. (తైసీరుర్రహ్మాన్)

58.- ముస్లిములు పరస్పరం ఇళ్ళల్లో ప్రవేశించినప్పుడు అనుసరించవలసిన నియమాలు పేర్కొనడం జరిగింది. ప్రత్యేక సమయాల్లో సేవకులు, చిన్నపిల్లలు అనుమతి లేకుండా ఇంట్లో ప్రవేశించరాదని గుచ్చిచెప్పబడింది. భార్యాభర్తలు ఈ ప్రత్యేక సమయాల్లో కలసి ఉండటం జరుగుతుంది. అనుమతి పొందకుండా లోపలికి ప్రవేశిస్తే రహస్య అవయవాలు దృష్టిలో పడతాయి. ఇతరుల రహస్య భాగాలను చూడటం మహాపాపం. (తైసీరుర్రహ్మాన్)

59.- యవ్వనం వివిధ ప్రాంతాల్లో వివిధ రకాలుగా ఉంటుంది. యువకులకు వీర్య స్ఖలనం, యువతులకు రుతుస్రావం ప్రారంభమవటం దీనికి చిహ్నం.

60.- వృద్ధాప్యం వల్ల సంభోగం పట్ల అశ్రద్ధగా ఉండే స్త్రీలు పరదా అవలంభించకపోయినా దోషం లేదు. అయితే తమ అలంకరణలను, అందచందాలను ప్రదర్శించరాదు. ఒక విధంగా పరదా పాటించటమే వారికి శ్రేయస్కరమైనది. ఎందుకంటే 'కంటబడింది ఏదైనా కోరిక ఉద్భవిస్తుంది. ఆమెకు ఆకాంక్ష లేకపోవచ్చు. కాని పరపురుషుడు ఆశించవచ్చు. అతడు ఆమెను బలాత్కరించవచ్చు. అదే విధంగా ఇతరుల వస్తువులను అనుమతి లేకుండా తీసుకోకూడదు. అయితే కొన్ని సందర్భాల్లో అనుమతి తప్పనిసరికాదు. (తఫ్సీర్ సనాయి)

61.- ప్రవక్త (స) అనుచరులు జిహాద్‌కి వెళ్ళేటప్పుడు తమ ఇంటి తాళాలను అంగవైకల్యం గలవారికి ఇచ్చి వెళ్ళేవారు. వారికి తినే, త్రాగే అనుమతి కూడా ఇచ్చి వెళ్ళేవారు. అనుమతి లభించినా వారు తినేవారుకారు. అదే విధంగా అందరితో కలసి తిన్నా, వేర్వేరుగా తిన్నా ఎలాంటి దోషములేదు. (అహ్సనుల్‌బయాన్)

62.- జుమా, ఈద్దైన్‌ల సభలైనా, విదేశీ స్వదేశీ సమస్యలు, సంప్రదింపులైనా, ముస్లిములు పాల్గొనాలి. ఒకవేళ ఏదైనా అనివార్య కారణాలుంటే అనుమతిపొందాలి. (అహ్సనుల్‌బయాన్)

63.- అంటే మీరు పరస్పరం పిలుచుకున్నట్టు ప్రవక్త (స) ను పిలువరాదు. (అల్‌హుజురాత్:3-5) ప్రవక్త (స) ఇలా ప్రవచించారు: "మా సాంప్రదాయానికి వ్యతిరేకంగా ఉన్న ఏ పనైనా రద్దు చేయబడుతుంది. అల్లాహ్ జీవిత విధానానికి వ్యతిరేకంగా పాల్పడిన వారు వ్యథాభరితమైన శిక్షకు భయపడాలి. వారి హృదయాల్లో అవిశ్వాసం, కాపట్యం, కల్పితం చోటు చేసుకోవటం జరుగుతుంది. లేదా ప్రాపంచిక హత్యలు, శిక్షలు, పట్టుబడడం మొదలైనవి సంభవించవచ్చు. (తఫ్సీర్ఇబ్నెకసీర్)

# ★ సూరహ్ అల్‌ఫుర్ఖాన్ పరిచయం ★

సూరతుల్ ఫుర్ఖాన్, సూరతుల్ మూమినూన్ రెండూ ఒకేసారి అవతరించబడ్డాయి. ఇందులో ఖుర్ఆన్ అల్లాహ్ గ్రంథమని, అల్లాహ్ విశ్వఅధికారి అని, విశ్వంలోని ప్రతివస్తువు గురించి తెలిసినవాడని, ముహమ్మద్ (స) అల్లాహ్ ప్రవక్త అని నిరూపించడం జరిగింది. అవిశ్వాసులు, విగ్రహారాధకులు ఖుర్ఆన్ అల్లాహ్ గ్రంథం కాదని, ముహమ్మద్ (స) అల్లాహ్ ప్రవక్త కాదని, ఒకవేళ ముహమ్మద్ (స) అల్లాహ్ ప్రవక్త అయితే అతను ధనవంతుడై ఉండవలసింది. అతని వద్ద ధనాగారాలు ఉండవలసింది. అతని వద్ద తోటలు, అతని వెంట దైవదూతలు ఉండవలసింది అని అనేవారు. ఖుర్ఆన్‌ను, ప్రవక్త (స)ను విశ్వసించి, అనుసరించినవారు మంచి చరిత్ర కలిగి ఉన్నారు. గొప్పసద్గుణాలు కలిగివున్నారు. తిరస్కరించిన వారు ఎంతో హీన చరిత్రకు, సత్కార్యాలకు గురైవున్నారు. అల్లాహ్‌ను విశ్వసించినవారు అల్లాహ్‌కు భయపడతారు. అల్లాహ్‌నే ఆరాధిస్తారు. పరలోక చింతన కలిగి ఉంటారు. వీరు ఎవరినీ అధర్మంగా హత్య చేయరు. వ్యభిచారానికి పాల్పడరు. అసత్యప్రమాణాలకూ పాల్పడరు. ఇంకా వారు ఇలా ప్రార్థిస్తారు: "ఓ అల్లాహ్! మా భార్యాబిడ్డలను మా కంటిచలువగా చేయి. ఇంకా మమ్మల్ని దైవభీతిపరుల నాయకులుగా చేయి." అవిశ్వాసులు వ్యతిరేక గుణాలు, దుర్గుణాలు కలిగి ఉంటారు.

---

## 1-20 అనువాదం:

*అనంత కృపాశీలుడు అపారకరుణామయుడు అయిన అల్లాహ్ పేరుతో*

1. శుభాలు గలవాడు ఈ గీటురాయిని తన దాసునిపై అవతరింపజేశాడు. విశ్వవాసులందరికీ హెచ్చరించేదిగా ఉండేందుకు. 2. ఆయనే భూమ్యాకాశాల సామ్రాజ్యానికి ప్రభువు. ఆయన ఎవరినీ కొడుకుగా చేసుకోలేదు. రాజ్యాధికారంలో ఆయనకు భాగస్వాములెవ్వరూ లేరు. ఆయన ప్రతి వస్తువును సృష్టించి దాని జాతకాన్ని నిర్ణయించాడు. 3. వారు ఆయన్నుకాదని, ఏ వస్తువునూ సృష్టించలేని, స్వయంగా సృష్టించబడిన, తమ విషయంలో ఏ లాభనష్టాల అధికారాన్ని కలిగిలేని, చంపలేని, బ్రతికించలేని మరణించిన వారిని తిరిగి లేపలేని వారిని ఆరాధ్యులుగా చేసుకున్నారు. 4. విశ్వసించని వారు ఇలా అన్నారు: "ఈ గీటురాయి ఒక కల్పన, దానిని ఇతనే కల్పించుకున్నాడు. మరికొందరు ఈ పనిలో ఇతనికి సహాయపడ్డారు. "వీరు మహా దుర్మార్గానికి, నీచ అబద్ధానికీ ఒడిగట్టారు. 5. ఇంకా ఇలా అన్నారు: "ఇవి ప్రాచీన కాలపు గాథలు, ఇతను వాటికి నఖలు చేయిస్తున్నాడు. ఇతనికి అవి ఉదయం సాయంత్రం వినిపించబడతాయి. 6. ఓ ప్రవక్తా! వారితో ఇలా అను, "భూమ్యాకాశాల రహస్యాన్ని ఎరిగినవాడే దానిని అవతరింపజేశాడు. నిస్సందేహంగా ఆయన

بِسۡمِ اللّٰهِ الرَّحۡمٰنِ الرَّحِيۡمِ
تَبٰرَكَ الَّذِىۡ نَزَّلَ الۡفُرۡقَانَ عَلٰى عَبۡدِهٖ لِيَكُوۡنَ
لِلۡعٰلَمِيۡنَ نَذِيۡرَا ۙ۝ الَّذِىۡ لَهٗ مُلۡكُ السَّمٰوٰتِ
وَالۡاَرۡضِ وَلَمۡ يَتَّخِذۡ وَلَدًا وَّلَمۡ يَكُنۡ لَّهٗ شَرِيۡكٌ
فِى الۡمُلۡكِ وَخَلَقَ كُلَّ شَىۡءٍ فَقَدَّرَهٗ تَقۡدِيۡرًا ۝
وَاتَّخَذُوۡا مِنۡ دُوۡنِهٖۤ اٰلِهَةً لَّا يَخۡلُقُوۡنَ شَيۡـئًا
وَّهُمۡ يُخۡلَقُوۡنَ وَلَا يَمۡلِكُوۡنَ لِاَنۡفُسِهِمۡ ضَرًّا
وَّلَا نَفۡعًا وَّلَا يَمۡلِكُوۡنَ مَوۡتًا وَّلَا حَيٰوةً وَّلَا
نُشُوۡرًا ۝ وَقَالَ الَّذِيۡنَ كَفَرُوۡۤا اِنۡ هٰذَاۤ اِلَّاۤ
اِفۡكُ ۨافۡتَرٰٮهُ وَاَعَانَهٗ عَلَيۡهِ قَوۡمٌ اٰخَرُوۡنَ ۛۚ
فَقَدۡ جَآءُوۡ ظُلۡمًا وَّزُوۡرًا ۛۚ وَقَالُوۡۤا اَسَاطِيۡرُ
الۡاَوَّلِيۡنَ اكۡتَتَبَهَا فَهِىَ تُمۡلٰى عَلَيۡهِ بُكۡرَةً
وَّاَصِيۡلًا ۝ قُلۡ اَنۡزَلَهُ الَّذِىۡ يَعۡلَمُ السِّرَّ
فِى السَّمٰوٰتِ وَالۡاَرۡضِ ؕ اِنَّهٗ كَانَ غَفُوۡرًا
رَّحِيۡمًا ۝ وَقَالُوۡا مَالِ هٰذَا الرَّسُوۡلِ يَاۡكُلُ
الطَّعَامَ وَيَمۡشِىۡ فِى الۡاَسۡوَاقِ ؕ لَوۡلَاۤ اُنۡزِلَ

إِلَيْهِ مَلَكٌ فَيَكُونَ مَعَهُ نَذِيرًا ۝ أَوْ يُلْقَىٰ
إِلَيْهِ كَنزٌ أَوْ تَكُونُ لَهُ جَنَّةٌ يَأْكُلُ مِنْهَا ۚ
وَقَالَ الظَّالِمُونَ إِن تَتَّبِعُونَ إِلَّا رَجُلًا مَّسْحُورًا ۝
انظُرْ كَيْفَ ضَرَبُوا لَكَ الْأَمْثَالَ فَضَلُّوا
فَلَا يَسْتَطِيعُونَ سَبِيلًا ۝ تَبَارَكَ الَّذِي
إِن شَاءَ جَعَلَ لَكَ خَيْرًا مِّن ذَٰلِكَ جَنَّاتٍ
تَجْرِي مِن تَحْتِهَا الْأَنْهَارُ وَيَجْعَل لَّكَ
قُصُورًا ۝ بَلْ كَذَّبُوا بِالسَّاعَةِ ۖ وَأَعْتَدْنَا
لِمَن كَذَّبَ بِالسَّاعَةِ سَعِيرًا ۝ إِذَا رَأَتْهُم
مِّن مَّكَانٍ بَعِيدٍ سَمِعُوا لَهَا تَغَيُّظًا وَ
زَفِيرًا ۝ وَإِذَا أُلْقُوا مِنْهَا مَكَانًا ضَيِّقًا مُّقَرَّنِينَ
دَعَوْا هُنَالِكَ ثُبُورًا ۝ لَّا تَدْعُوا الْيَوْمَ ثُبُورًا
وَاحِدًا وَادْعُوا ثُبُورًا كَثِيرًا ۝ قُلْ أَذَٰلِكَ خَيْرٌ
أَمْ جَنَّةُ الْخُلْدِ الَّتِي وُعِدَ الْمُتَّقُونَ ۚ كَانَتْ
لَهُمْ جَزَاءً وَمَصِيرًا ۝ لَّهُمْ فِيهَا مَا يَشَاءُونَ
خَالِدِينَ ۚ كَانَ عَلَىٰ رَبِّكَ وَعْدًا مَّسْئُولًا ۝ وَ
يَوْمَ يَحْشُرُهُمْ وَمَا يَعْبُدُونَ مِن دُونِ اللَّهِ
فَيَقُولُ أَأَنتُمْ أَضْلَلْتُمْ عِبَادِي هَٰؤُلَاءِ أَمْ
هُمْ ضَلُّوا السَّبِيلَ ۝ قَالُوا سُبْحَانَكَ مَا كَانَ
يَنبَغِي لَنَا أَن نَّتَّخِذَ مِن دُونِكَ مِنْ
أَوْلِيَاءَ وَلَٰكِن مَّتَّعْتَهُمْ وَآبَاءَهُمْ حَتَّىٰ نَسُوا
الذِّكْرَ وَكَانُوا قَوْمًا بُورًا ۝ فَقَدْ كَذَّبُوكُم
بِمَا تَقُولُونَ فَمَا تَسْتَطِيعُونَ صَرْفًا وَلَا نَصْرًا ۚ

అధికంగా క్షమించేవాడు, కరుణించేవాడూను." 7. వారు ఇలా అంటారు, "ఇతనెలాంటి ప్రవక్త, అన్నం తింటున్నాడు, బజారుల్లో తిరుగుతూ ఉన్నాడు? ఇతని వద్దకు ఒక్క దైవదూత అయినా పంపబడలేదు ఎందుకు, ఇతని వెంట ఉంటూ హెచ్చరించటానికి? 8. లేదా కనీసం ఒక నిధి అయినా ఎందుకు దించబడలేదు? లేదా ఇతనికి ఒక తోట అయినా ఎందుకు లేదు అతను తినటానికి." అయితే ఈ దుర్మార్గులు మాత్రం "చేతబడికి గురైన ఒక వ్యక్తి అనుసరిస్తున్నారు" అనే అంటున్నారు. 9. చూడు ఎలాంటి చిత్రమైన నిదర్శనలను నీ ముందు పెడుతున్నారో! వారు ఎంతగా మార్గభ్రష్టతకు గురయ్యారంటే, సరైన మాట అనేది వారికసలు తోచటం లేదు. 10. శుభాలమయుడైన ఆయన తానుకోరితే, దానికంటే ఎంతో అధికంగా నీకు ప్రసాదించగలడు. క్రింద కాలువలు ప్రవహించే ఎన్నో తోటలు, పెద్దపెద్ద భవనాలు ఒకటేమిటి. 11. వాస్తవం ఏమిటంటే ప్రళయాన్ని వారు తిరస్కరించారు. ప్రళయ ఘడియను తిరస్కరించేవారి కోసమే మేము జ్వలించే అగ్నిని సిద్ధపరచి ఉంచాము. 12. అవి దూరం నుండి వారిని చూచినప్పుడు, వారు దాని ఆవేశ ధ్వనులను, విజృంభణ ధ్వనులను వింటారు. 13. దానిలోని ఒక ఇరుకైన స్థలంలో వారు కాళ్ళూ, చేతులూ బంధించబడి క్రుక్కబడినప్పుడు చావును పిలుస్తూ ఉంటారు. 14. ఈనాడు ఒక చావును కాదు, అనేక చావులను పిలవండి." 15. ఈ పర్యవసానం మంచిదా లేక శాశ్వతంగా ఉండే దైవభీతిపరులకు వాగ్దానం చేయబడిన స్వర్గం మంచిదా? అది వారి కర్మలకు ప్రతిఫలం, వారి చివరి గమ్యస్థానం" అని వారితో అను. 16. వారి కోసం అందులో కోరేవన్నీ లభిస్తాయి. అందులో వారు శాశ్వతంగా ఉంటారు. అది నీ ప్రభువుపై నెరవేర్చవలసిన తప్పనిసరి వాగ్దానం. 17. ఆ రోజున వీరిని, వీరు పూజిస్తున్న ఆరాధ్యులను ఒకచోట చేరుస్తాడు. తరువాత ఆయన ఆరాధ్యులను, "నా దాసులను మీరు మార్గం తప్పించారా లేక వారే మార్గభ్రష్టతకు గురయ్యారా? అని అడుగుతాడు. 18. అప్పుడు వారు ఇలా విన్నవించుకుంటారు, "నీవు అత్యంత పరిశుద్ధ

డవు. నిన్ను వదలి మరొకరిని మా రక్షకుడుగా చేసుకునే ధైర్యం మాకు లేదు. కాని నీవు వారికి, వారి పూర్వీకులకు జీవిత సామగ్రిని పుష్కలంగా ప్రసాదించావు. చివరకు వారు హితబోధను మరచి దౌర్భాగ్యానికి గురయ్యారు. 19. ఈనాడు వారు మీ హితబోధను తిరస్కరించారు. ఇక మిమ్మల్ని మీరు రక్షించుకోనూలేరు. ఎటువైపు నుండి సహాయాన్ని పొందలేరు. మీలో ఎవరు దుర్మార్గానికి పాల్పడినా, మేము అతనికి వ్యధా భరితమైన శిక్షను రుచి చూపిస్తాము. 20. ప్రవక్తా! మేము నీకు పూర్వం పంపిన ప్రవక్తలందరూ ఆహారం తినేవారే. బజారుల్లో సంచరించేవారే. మేము ఒకర్ని మరొకరి కొరకు పరీక్షా సాధనాలుగా చేశాము. మరి మీరు సహనం పాటిస్తారా, అంతా మీ ప్రభువు చూస్తున్నాడు.

وَمَنْ يَّظْلِمْ مِّنْكُمْ نُذِقْهُ عَذَابًا كَبِيْرًا ⑲
وَمَآ اَرْسَلْنَا قَبْلَكَ مِنَ الْمُرْسَلِيْنَ اِلَّآ
اِنَّهُمْ لَيَاْكُلُوْنَ الطَّعَامَ وَ يَمْشُوْنَ فِي
الْاَسْوَاقِ ۭ وَجَعَلْنَا بَعْضَكُمْ لِبَعْضٍ فِتْنَةً ۭ
اَتَصْبِرُوْنَ ۚ وَكَانَ رَبُّكَ بَصِيْرًا ⑳

---

## వాక్యాల సంబంధం:

అవిశ్వాసులు ముహమ్మద్ (స)ను తిరస్కరించారనీ, ఖుర్ఆన్ దైవగ్రంథం కాదని ధిక్కరించారని పై వాక్యాల్లో పేర్కొనబడింది. ఈ వాక్యాల్లో అవిశ్వాసులు ప్రవక్త (స)ను మీరొక్కరే వచ్చారనీ, మీ వెంట దైవదూతలు ఎందుకు రాలేదని, అల్లాహ్‌ను చూపించమని, చూచిన తరువాత విశ్వసిస్తామని, ఖుర్ఆన్ గ్రంథం అంతా ఒకేసారి ఎందుకు అవతరించబడలేదని, కొంతకొంతగా ఎందుకు అవతరించబడిందని మొదలైన అనవసరమైన ప్రశ్నలు వేసేవారని పేర్కొనబడింది.

## 1-20. వ్యాఖ్యానం:

1.- ఫుర్ఖాన్ అంటే సత్యాసత్యాలను, ఏకదైవారాధన బహుదైవారాధనలను, న్యాయన్యాయాలను వేరుపరిచేది. ఖుర్ఆన్ ప్రతి విషయాన్ని విప్పి స్పష్టంగా విశదపరిచింది. అందువల్లే ఖుర్ఆన్‌ను గీటురాయి అంటారు. అల్‌ఆరాఫ్-158ని చూడండి. ప్రవక్త (స) ఇలా అన్నారు: "నన్ను అందరి వైపు ప్రవక్తగా పంపించడం జరిగింది."
(అహ్సనుల్‌బయాన్)

2.- అంటే అల్లాహ్‌కు సంతానంగాని, సహాయకులుగాని, నిర్దేశకులుగానీ, సమానులుగాని ఎవరూలేరు. ఆయన రాజ్యంలో ఆయనకు భాగస్వాములుగాని, సాటిగాని ఎవరూ లేరు. విశ్వసర్వాధికారి ఆయనొక్కడే. ఆయనే ప్రతి వస్తువును సృష్టించాడు. సరైన జాతకం నిర్ణయించాడు. (తఫ్సీర్ సనాయి)

7.- అంటే అవిశ్వాసులు మానవులు ప్రవక్తలు కాలేరని భావించేవారు. మాలాంటి మానవుడు దైవప్రవక్త ఎలా కాగలడు. కనీసం అతని వెంట దైవదూతలు సహాయకులుగా ఉండాలి. అప్పుడు అతన్ని దైవప్రవక్తగా స్వీకరించ వచ్చు అని అనేవారు. (అహ్సనుల్‌బయాన్)

12-13.- అంటే అవిశ్వాసులు నరకంలో వేయబడినప్పుడు దాని భయంకరమైన కేకలు, అరుపులకు వారు ఏమీ చేయలేని స్థితిలో చావును కోరడం తప్ప మరేదీ చేయలేరు. అంటే చావు ద్వారా ఈ శిక్ష నుండి విముక్తి లభిస్తుందని అనుకుంటారు. కాని అది జరగని పని. (తఫ్సీర్ సనాయి)

17.- అంటే ప్రజలను, వారు పూజించే విగ్రహాలను, ఆరాధ్యులను ఒకచోట చేర్చటం జరుగుతుంది. వీరు మార్గభ్రష్టత్వానికి ఎలా గురయ్యారు అని వారినే ప్రశ్నించడం జరుగుతుంది. (తైసీరుర్రహ్మాన్). ఈసా (అ), ఉజైర్ (అ), దైవదూతలు, ప్రజలను సన్మార్గానికి దూరం చేసిన వారు అందరూ తీర్పు మైదానంలో ఉంటారు. (తఫ్సీర్ఇబ్నెకసీర్)

18.- అంటే మానవులు సుఖవిలాసాల వల్లే అధికంగా మార్గభ్రష్టతకు గురౌతారు. (తైసీరుర్రహ్మాన్)

19.- జుల్మ్ అంటే ఒక వస్తువును దాని స్థానానికి బదులు మరోచోట ఉంచటం. ఇది న్యాయానికి, ధర్మానికి విరుద్ధం. అల్లాహ్‌కు సాటి కల్పించటం అన్నిటికంటే పరమ దుర్మార్గం. ప్రవక్తను తిరస్కరించటం, దైవగ్రంథాన్ని తిరస్కరించటం, పరలోకాన్ని తిరస్కరించటం ఇవన్నీ దుర్మార్గంలోని రకాలు. (తైసీరుల్‌ఖుర్ఆన్)

20.-అల్లాహ్‌కు సాటి కల్పించిన వారి కొరకు స్వర్గం నిషేధించబడింది. వారి నివాసం నరకం. అక్కడ దుర్మార్గులకు సహాయం చేసే వారెవరూ ఉండరు. అల్లాహ్‌కు సాటి కల్పించటం క్షమించరాని నేరం. అంటే సహనాన్ని ఎప్పుడూ విడువరాదు. అల్అన్ఆమ్-124ని చూడండి. ప్రవక్త (స) ఇలా అన్నారు; రాజ్యంగల ప్రవక్త పదవి లేదా దైవదాసుడైన ప్రవక్త పదవి దేన్నయినా కోరుకోమని ఆదేశించబడింది. నేను 'దైవదాసుడైన ప్రవక్త పదవిని' ఎన్నుకున్నాను. (ఇబ్నెకసీర్), (అహ్సనుల్‌బయాన్)

అంటే ఒకరి ద్వారా మరొకరిని పరీక్షించడం అల్లాహ్ సాంప్రదాయం. సహనం పాటించే వారికి తీర్పు దినం నాడు స్వర్గం లభిస్తుంది. (తైసీరుర్రహ్మాన్)